ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీకాకుళం

16


శనివారం 6 జనవరి 2018

శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 24.0 | కనిష్ఠం 13.0



పలాసలో మైదానాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం

నేడు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'
ముగ్గుల పోటీలు




- వేదికలు : శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ పాఠశాల మైదానం
- పలాస: గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్స్
- ఉదయం 10 గంటలకు ప్రారంభం

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి/పలాస, జనవరి 5)

సిక్కోలుకు సంక్రాతి శోభ వచ్చేసింది. రంగవల్లులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధమవుతున్నారు. సంక్రాంతి సందర్భంగా "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాలముగ్గుల పోటీలు.. (టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు సహకారంతో) శనివారం శ్రీకాకుళం నగరం, పలాస - మిగతా 14లో

గుండె పగిలిందో..
మనసు చెదిరిందో!



సీతంనాయుడు (ఫైల్)



సీతంనాయుడు మృతదేహం

- అనుమానాస్పదస్థితిలో రిమాండ్ ఖైదీ మృతి
- మృతుడు... కుమారుడ్ని హత్యచేసిన నిందితుడు

(పాలకొండ టౌన్, జనవరి 5)

ఆస్తి వివాదం నేపథ్యంలో కన్న కొడుకునే కర్కశంగా హత్యచేసి రిమాండ్ ఖైదీగా ఉన్న వ్యక్తి శుక్రవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గుండెపోటుతో మృతిచెందాడని జైలు అధికారులు చెబుతుండగా... ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చన్న అనుమానాన్ని వైద్యవర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. దీంతో - మిగతా 14లో



జి.సిగడాం కేజీబీవీలో అస్వస్థతకు గురైన విద్యార్థినులు

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ..

కస్తూర్బా బోయ్!

- జి.సిగడాం కేజీబీవీలో కలకలం
- కలుషిత ఆహారం తిని విద్యార్థినులకు అస్వస్థత
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన
- గోప్యంగా ఉంచిన ఎస్వో, ఏఎన్ఎం
- కలెక్టర్ దృష్టికి విషయం.. బాధ్యులపై వేటు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

(శ్రీకాకుళం సిటీ/జి.సిగడాం, జనవరి 5)

కస్తూర్బా బాలికా విద్యాలయాల విద్యార్థినుల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయి. చదువు మాట పక్కన పెడితే.. అసలు విద్యార్థినుల ప్రాణాలకే రక్షణ లేకుండా పోతోందని - మిగతా 14లో



ప్రత్యేకాధికారిణి శిరీష



ఏఎన్ఎం కుమారి

వయసోన్నమహో.. మనసే యమహో!



హై జంప్ చేస్తూ...

వయసు విస్తుబోయింది. ఆ ఉత్సాహాన్ని చేష్టలుడిగి చూస్తుండిపోయింది. తెల్లవెంట్రుకలు తెల్లమొహం వేశాయి. నొప్పి పుట్టించాలని చూసిన మోకాళ్ల చిప్పలు.. మొహం మాడ్చుకొని కూర్చుండిపోయాయి. గుండె కొట్టుకోవడం మరచిపోయి.. చప్పట్లు కొట్టడం మొదలుపెట్టింది. కాలానికి కాస్త గుర్తుండబట్టి సరిపోయింది గానీ.. లేదంటే అక్కడి దృశ్యాలు చూసి... క్షణం ముందుకు కదిలేది కాదేమో. విజయం మీసం మెలేసింది. అమాంతంగా ఎదురెళ్లి విజేతను కౌగిలించుకుంది. 'నేను తోడుండగా నువ్వేమీ చేయలేవ'ని వయసుతో మనస్సు మరోసారి ఎకసెక్కాలాడింది. యువత అసూయ పడేలా... పరుగుల వీరులే అచ్చెరువొందేలా... ఆ వృద్ధుల క్రీడోత్సాహం ఉవ్వెత్తున ఎగసిపడింది. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన ఎర్రన్నాయుడు స్మారక మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ - 2018 రాష్ట్రస్థాయి పోటీల్లో వృద్ధులు, వెటరన్ క్రీడాకారులు తమ సత్తాచాటారు.

- శ్రీకాకుళం సిటీ

- మధ్య పేజీల్లో...



అలుపెరుగని పరుగు...

సంక్షిప్తం..



విద్యార్థుల్లో నైపుణ్యం పెంపునకు ప్రభుత్వం కృషి

▸▸ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, జనవరి 5: గ్రామీణ విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యతను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో నాలెడ్జి కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. భాషా నైపుణ్యం, వ్యక్తిగత వికాసం వంటి రంగాల్లో ప్రావీణ్యం పెంపుదించేందుకు డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి ప్రభుత్వం తర్ఫీదు నిస్తుందని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ గోవిందరావు మాట్లడుతూ జిల్లాలో 16 జాబ్‌మేళాలను నిర్వహించి సుమారు 300 మంది వరకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. రాష్ట్రంలో సుదూర ప్రాంతాల్లో పని చేసేందుకు యువత సిద్ధంగా ఉండాలని చెప్పారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎంపీపీ శిమ్మ పార్వతి, జెడ్పీటీసీ చింతు శకుంతల, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు, కళాశాల చైర్మన్ పల్లి సూరి బాబు, డైరెక్టర్ పాగోటి రామచంద్రరావు, సర్పంచ్ గొద్దు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో 14 కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 102 మందిని ఎంపిక చేశారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

▸▸ డిప్యూటీ డీఈవో ఆబోతుల ప్రభాకరరావు

బొరిగివలస, (నరసన్నపేట); జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ డీఈవో ఆబోతుల ప్రభాకరరావు పేర్కొన్నారు. బొరిగివలస ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. అలాగే సైన్సు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింహాచలం, ఉపాధ్యాయుడు అప్పలనాయుడు, మరువాడ జగదీష్, ఉమామహేశ్వరరావు, వీఆర్వోవో జల్ల శ్రీనివాసరావు, ఏఈవో అమరావతి తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులతో చిన్నబొరిగివలసలో వ్యక్తిగత మురుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన సదస్సును చేపట్టారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు



అలరించిన నృత్య ప్రదర్శన



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

సందడిగా ఇంటర్ కాలేజ్ ఫెస్ట్

పాల్గొన్న 15 డిగ్రీ కళాశాలల కామర్స్ విద్యార్థులు

బహుమతులు అందజేసిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు

(శ్రీకాకుళం సిటీ, జనవరి 5: శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్)లో కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఆవిష్కార్ ఇంటర్ కాలేజ్ ఫెస్ట్ -2018' ఉత్సాహంగా జరిగింది. జిల్లాలోని 15 కళాశాలల నుంచి కామర్స్ విద్యార్థులు ఈ వేదికను పంచుకున్నారు. ఈ కార్యక్రమాలో విద్యార్థుల ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. బీకాం సిలబస్‌లోని ఈవెంట్ మేనేజ్‌మెంట్ అనే సబ్జెక్టుపై విద్యార్థులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులు జట్టుగా ఏర్పడి పవర్‌పాయింట్ ప్రజంటేషన్, బిజినెస్ క్విజ్, పాటలు, డ్యాన్స్, నాటికల పోటీలు నిర్వహించారు. దాదాపు 250 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వాసు, కమలప్రియ, శ్రీకాంత్, వినీత వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబూరావు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం ఆవిష్కరించేందుకు, తమకు తాము మెరుగు పర్చుకునేందుకు, వారి సృజనాత్మక శక్తులు వెలికి తీసేందుకు ఆవిష్కార్ వేదికగా నిలిచిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లచ్చన్న మాట్లాడుతూ విద్యార్థులే ఈ వేదికను ఏర్పాటు చేసి నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విద్యతోపాటు ఈవెంట్ మేనేజ్‌మెంట్ పై విద్యార్థులకు పట్టు లభిస్తుందని చెప్పారు. ముఖ్య అతిథి, నెక్స్‌జెన్ కంప్యూటర్స్ ఇనిస్టిట్యూట్ అధినేత సీహెచ్ రఘునాథన్ మాట్లాడుతూ విద్యార్థుల శక్తి సామర్థ్యాలు వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు దోహదపడతా యని తెలిపారు. కామర్స్ విభాగ ఇన్‌చార్జ్ లబ్బ కృష్ణారావు మాట్లాడారు. కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు వై.లక్ష్మి, భాస్కరరావు, ప్రసాదరావు, వై.లక్ష్మీపతి, అరుణ్‌కుమార్, బాలకృష్ణ, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● విద్యార్థులకు బహుముఖ ప్రజ్ఞ అవసరం

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు బహుముఖ ప్రజ్ఞ అవసరమన్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. శ్రీకాకుళంలో ఈ తరహా ఫెస్ట్‌లు తరచూ నిర్వహించాలన్నారు. నిర్వాహకులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉర్రూతలూగించిన జానపద గీతాలు



ఆకట్టుకున్న తప్పెటగుళ్లు.. జానపద నృత్యం



▸▸ బాపూజీ కళామందిర్‌లో కార్యక్రమాలు

▸▸ ఆద్యంతం అలరించిన ప్రదర్శనలు

పాతశ్రీకాకుళం, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జన్మభూమి, సంక్రాంతి సంబరాలు సందర్భంగా స్థానిక బాపూజీ కళామందిర్‌లో నిర్వహించిన జానపద నృత్యరీతులు ఆద్యంతం అలరించాయి. విశాఖపట్టణానికి చెందిన కళాకారులు సీహెచ్ పద్మావతి ఆధ్వర్యంలో ప్రదర్శించిన అందమైన నీఅందమంతా మురిసిపోతానా, దంచవే మేనత్తా కూతురా, స్వాగతం, పౌర్ణమి వెన్నెలలో, కోయిలారే, జోలాజోలాజోలమ్మ జోలా, ఆంధ్రా జాలరీ జానపద నృత్యాలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అలాగే శ్రీకాకుళం ఎస్ఎం పురానికి చెందిన సత్తిరాజు బృందం ప్రదర్శించిన తప్పెటగుళ్లు ఉర్రూతలూగించాయి. ఎస్.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో పచ్చని చెట్టు నేనురా.. పాలుగారిన మనస్సే నాదిరా అంటూ చెట్టుపై గీతాలాపన చేస్తూ నర్తించిన ప్రదర్శన ఆహూతులను ఉల్లాసపర్చింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ గాయకులు బీఏ నారాయణ సారథ్యం వహించారు. నిక్కు హరిసత్యనారాయణ, అప్పన్న, రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు ఎల్.రామలింగ స్వామి, గాయకులు రామ్మోహనరావు, కె.భాస్కరరావు, రాధాకృష్ణ, పర్యాటక శాఖాధికారి నారాయణరావు, డీపీఆర్వో ఎల్.రమేష్, వావిలాపల్లి జగన్నాథనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని వీక్షిస్తున్న పట్టణ ప్రజలు

అధికారంలోకి వస్తే.. ఆదిత్యుని భూములు కాపాడుతాం

▸▸ అక్రమ నిర్మాణ కల్యాణ మండపాన్ని కూలగొడతాం

▸▸ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు

▸▸ భారీ నిరసన ర్యాలీ

డే అండ్ నైట్ జంక్షన్, జనవరి 5: తాము అధికారంలోకి వస్తే అరసవిల్లి సూర్యనారాయణ స్వామివారి భూములు కాపాడుతామని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సూర్యనారాయణ స్వామి ఆస్తుల్లో ఆక్రమంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని కూలగొడతామని చెప్పారు. ఆదిత్యుని ఆస్తులు ఆక్రమణలపై పార్టీ కార్యాలయం నుంచి అరసవిల్లి వరకు శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. భానుని భక్తుల మనోభావాలకు అనుగుణంగా స్వామి వారి భూముల్లో టీటీడీ కల్యాణ మండపాన్ని నిర్మిస్తామన్నారు. అసరవిల్లికి వచ్చే భక్తులకు వసతి సౌకర్యం కల్పించడంతో పాటు ఆడిటోరియం, బడ్జెట్ హోటల్ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యతో మాట్లాడామని చెప్పారు. వీటి నిర్మాణానికి రూ.15 కోట్లు, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.8కోట్లు మంజూరు చేయించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికార దాహంతో ఈ నిర్మాణ పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు. టెండర్లు పూర్తి చేసినా, ఆ పనులు చేయలేని అసమర్దులుగా అధికార పార్టీ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు. స్వామి దేవాలయానికి చెందిన 2.6 ఎకరాల్లో 1.40 ఎకరాలు బడ్జెట్ హోటల్ నిర్మాణానికి కేటాయించారని చెప్పారు. అలాగే 1.20 ఎకరాలు కల్యాణ మండపం కేటాయిస్తే మధ్యలో వేరే కల్యాణ మండపం ఎలా వచ్చిందని ప్రశ్నించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు ధర్మాన, తమ్మినేని

వైపీసీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రామజన్మ భూమిలాగే అరసవిల్లి సూర్యభగవానుని భూమిని కాపాడుకుంటామని చెప్పారు. చేసే పాపపుణ్యాలను తెలుసుకునేందుకు ఆదిత్యుడు ఉన్నాడన్నారు. ప్రత్యేక్ష కర్మసాక్షిగా ఉన్న ఆ భగవానుడు తగిన శిక్ష విధిస్తాడన్నారు. అధికారులు కూడా ఈ విషయంతో తప్పుచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనాయకులు రెడ్డి శాంతి, ఎంపీ పద్మావతి, ఎ.సూరిబాబు, సాధు వైకుంఠరావు, శిమ్మ రాజశేఖర్, కేఎల్ ప్రసాద్, కోరాడ రమేష్, కామేశ్వరి, సుగుణారెడ్డి పాల్గొన్నారు. అలాగే పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు.

సంక్షిప్తం..



మద్యం సీసాల ధ్వంసం

పలాస, జనవరి 5: 2017 సంవత్సరానికి సంబంధించిన మద్యం కేసుల్లో పట్టుబడిన మద్యం సీసాలను ధ్వంసం చేశారు. వీటిలో నాటు సారా, బీరు, మద్యం సీసాలు ఉన్నాయి. స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం వద్ద అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పీఎన్ దాస్, టాస్క్‌ఫోర్స్ సీఐ నాగన్న, ఎస్ఐ ప్రభాకరరావు సమక్షంలో ధ్వంసం చేశారు.



బెల్లపు ఊటలు ధ్వంసం

భామిని, జనవరి 5: భామిని మండలం కొత్తూరుగూడలో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సుమారు 1500 లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. గ్రామ సమీపంలో బెల్లపు ఊటల నిల్వలున్న సమాచారం అందడంతో దాడులు నిర్వహించి డ్రమ్ముల్లో ఉన్న బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కె.సునీల్ కుమార్, ఎస్ఐ హుస్సేన్, రవిప్రసాద్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రామరాయి (హరిపురం)లో..

మందస మండలం కొండలోగాం పంచాయతీ రామరాయి, గోపిటూరు, కొయ్యాడి వీధుల్లో సుమారు 2800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్టు ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ దాసు తెలిపారు. గోపుటూరు తోటల్లో 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఈఎస్‌టీఎఫ్ సీఐ నాగయ్య, సోంపేట ఎక్సైజ్ ఎస్ఐ టి.చంద్రశేఖరరావు, పలాస ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 9కి లక్షింపేట కేసు

లక్షింపేట (వంగర), జనవరి 5 : లక్షింపేట వివాదాస్పద ఘటనలో ఏర్పాటు చేసిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి వి.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం విచారణ చేపట్టారు. ముందుగా నిందితులను పోలీసుల పహరా మధ్య కోర్టులోకి అనుమతించారు. హాజరు పరిశీలించిన న్యాయమూర్తి కోర్టు విచారణను ఫిబ్రవరి తొమ్మిదో తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. నిందితులుగా చార్జిషీటులో పేర్కొన్న హాజరు శాతం 78 మంది హాజరుకావాల్సి ఉన్నప్పటికీ 60 మంది హాజరయ్యారు. మరో 18 మంది హాజరుకాలేమంటూ కోర్టుకు విన్నవించారు. ఇప్పటికే నిందితుల్లో ఇద్దరు మరణించిన విషయం తెలిసిందే. విచారణ ప్రారంభ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నాగమల్లేశ్వరరావు హాజరు కాగా నిందితుల తరపు న్యాయవాది వాన కృష్ణచంద్ హాజరయ్యారు. ఈ విచారణ సమయంలో రాజాం రూరల్ సీఐ వీరాకుమార్, సీఐడీ డీఎస్పీ మోహనరావు, వంగర, రాజాం, సంతకవిటి, రేగిడి ఎస్ఐతోపాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రాణ భయం ఉంది.. రక్షించండి

- ప్రాణాలు కాపాడుకునేందుకు సొంత ఊరు వదలి వెళ్లిన ఏడు కుటుంబాలు
- పోలీసుల తీరుపై అనుమానాలు!
- ఉన్నతాధికారులు రక్షించాలని బాధితుల విజ్ఞప్తి



ఒమ్మి గ్రామంలో తలదాచుకుంటున్న రేగిడి గ్రామస్థులు

రేగిడి, జనవరి 5: మండల కేంద్రం రేగిడి గ్రామానికి చెందిన బోనెల రాజేష్, పెంటా సీతారాం తదితరులకు ప్రాణభయం ఉందని, తమను రక్షించాలని కోరారు. గత ఏడాది డిసెంబరు 24న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా దళిత కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదంలో రాజేష్‌కు, సీతారాంకు గాయాలయ్యాయి. అలాగే బోనెల రమేష్‌కు చెందిన ఆటోలు ధ్వంసం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు స్పం దించక పోవడంతో వారి నుంచి తమకు ప్రాణభయం ఉందని రేగిడి గ్రామానికి చెందిన ఏడు కుటుంబాల వారు రాజాం మండలం ఒమ్మి గ్రామంలో డిసెంబరు 25 నుంచి తలదాచుకుంటున్నారు. పి.గవరయ్య పాలకొండలోను, సీహెచ్ పుష్పరాజు బొబ్బిలిలోను, పి.చిన్నగవరయ్య, రాజు విశాఖలోను తలదాచుకోగా, పి.సీతారాం, బి.సురేష్, బి.రాజేష్, సీహెచ్ సూర్యనారాయణ రాజాం మండలం ఒమ్మిలోనే భయం గుప్పెట జీవనం సాగిస్తున్నారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కె.చిన్నారావు, పి.రాజేష్, దుర్గారావు, అప్పారావు, బి. జ్యోతి, సీహెచ్ సతీష్, కె.దాలెమ్మ, పి.శిమ్మయ్య తదితరులతో మా ఏడు కుటుంబాలకు ప్రాణభయం ఉందంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గొడవల కారణంగా బోనెల రాజేష్‌కు తలపై తీవ్ర గాయాలు కావడం రాజాం సామాజిక ఆసుపత్రికి వైద్యచికిత్సల నిమిత్తం తరలించగా, పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. గాయాలైన రాజేష్ నుంచి శ్రీకాకుళం ఆసుపత్రిలో పోలీసులు రాజేష్ నుంచి వాంగ్మూలం తీసుకొని దాని ఆధారంగా కూడా కేసు నమోదు చేయకపోవడంతో అందరికి ఇదే పరిస్థితి ఏర్పడుతుందన్న ఉద్దేశంతో గ్రామం విడిచి బయట తలదాచుకుంటున్నామని పి.గవరయ్య, బి.రాజేష్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ పాలకొండ డీఎస్పీ, సీఐకి, జిల్లా ఎస్పీకి ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. స్థానిక నాయకుల అండదండలతోనే పోలీసులు కేసు తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతధికారులు స్పందించి చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని, గ్రామంలో శాంతిభద్రతలు లోపించకుండా చూడాలని వారు కోరుతున్నారు.

రక్షణ కల్పించి కాపాడండి



గ్రామంలో ఘర్షణల కారణంగా ప్రాణభయం ఉంది. అధికారులు, పోలీసులు రక్షణ కల్పించి కాపాడాలి. భవిష్యత్తులో ఎటువంటి ఘర్షణలు ఏర్పడతాయోనన్న భయంతోనే ఒమ్మి గ్రామంలో తలదాచుకుంటున్నాం. అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి

సన్యాసమ్మ, రేగిడి

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..



రేగిడి గ్రామంలో జరిగిన ఘర్షణ కారణంగా బాధితుల నుంచి ఫిర్యాదు వచ్చిన వెంటనే పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఏడు కుటుంబాలు వివిధ ప్రాంతాలలో ప్రాణభయంతో తలదాచుకుంటున్న విషయం నా దృష్టికి రాలేదు. పూర్తిస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తాం.

జి. స్వరూపారాణి, డీఎస్పీ, పాలకొండ

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఆమదాలవలస , జనవరి 5 : ఆమదాలవలస పురపాలక సంఘం పరిధి చింతాడ సమీపంలో శుక్రవారం రాత్రి సుమారు ఎనిమిది గంటల సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పాత ఆమదాలవలస గ్రామం 19వ వార్డుకు చెందిన కర్రి సింహాచలం (45) విశాఖ డెయిరీలో విధులు నిర్వహిస్తున్నాడు. చింతాడ గ్రామం నుంచి పాత ఆమదాలవలస నడిచి వెళ్తుండగా మార్గమద్యంలో శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్లే ఆర్టీసీ అద్దెబస్సు వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో అతడి తలకు బలమైన గాయమయ్యింది. అధిక రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు సింహాచలానికి భార్య భారతి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. శ్రీకాకుళం రూరల్ ఎస్ఐ చిన్నంనాయుడు సంఘటన స్థలానికి చేరుకుని శవపంచనామా చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సంఘటన విషయం పాత ఆమదావలసలో ఉన్న మృతుని కుటుంబానికి తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన సింహాచలం

సంక్రాంతి సరుకులతో వెలుగు



దున్నూరు(హరిపురం)జనవరి 5: సంక్రాంతి కానుకలతో కుటుంబాల్లో వెలుగులు నింపాయని ఎంపీటీసీ సభ్యుడు లబ్బ రుద్రయ్య తెలిపారు. శుక్రవారం మందస మండలంలోని దున్నూరు పంచాయతీ పరిధిలో 256 మందికి సంక్రాంతి కానుకల్లో భాగంగా ఆరు సరుకులు అందజేశారు. కార్యక్రమంలో దున్నశ్యాం, తిమ్మల జోగారావు, చిరంజీవి, బోగిరాజు, గణపతి పాల్గొన్నారు.

సంక్షిప్తం



సంధ్యను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సత్తాచాటిన సంధ్య

సిరిపురం, హరిపురం, జనవరి 5: సోంపేట మండలంలోని గొనకపాడు పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో మందస మండలంలోని సిరిపురం హైస్కూల్ విద్యార్థిని సంధ్య సత్తాచాటి ద్వితీయ స్థానం సాధించిందని హెచ్‌ఎం జె. సుందరరావు తెలిపారు. ఈ మేరకు హైస్కూల్ ఆవరణలో సంధ్యనుఅభినందించారు. కార్యక్రమంలో జి.భీమారావు, ఎన్.కరుణాకర్, డీపీ చౌదరి, సురేష్‌చంద్రపండా, ఎస్.సోమనాథ, కె.రామేశ్వరరావు, కె.కుమారి, పి.శశి, ఎస్.శ్రీదేవి, వైఏ నాయుడు, ఏబీ షన్ముఖరావు, జయలలిత, ఇందిర పాల్గొన్నారు.

సేవాభావం అలవరచుకోవాలి

పెంటిభద్ర(పలాస), జనవరి5: విద్యార్థులు సేవాభావం అలవరచుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష కోరారు. శుక్రవారం మున్సిపాల్టీలోని రెండో వార్డు పెంటిభద్రలో సాయిశిరిష డిగ్రీ, శ్రీమేధా జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బమ్మిడి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీఎంఈ జనరల్ మేనేజర్ కొర్ల కన్నారావు, కౌన్సిలర్లు సవర రాంబాబు,బతకల బాలమ్మ, పాఠశాల హెచ్‌ఎం కృష్ణారావు, పీవోలు కె.మేఘారావు, చంద్రశేఖర్‌త్యాడి,ఆర్‌టీ భుజంగరావు పాల్గొన్నారు.

మరుగుదొడ్లతోనే ఆరోగ్యకర సమాజం

హరిపురం, జనవరి 5: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతోనే ఆరోగ్యకర సమాజం ఏర్పాటుసాధ్యమని ఎన్ఎస్ఎస్ పీవో దుదిష్టినాయుడు తెలిపారు. శుక్రవారం మందస మండలంలోని హరిపురంలో శాతవాహన డిగ్రీ, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆధ్వర్యం లోమరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మల విసర్జన నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వలంటీరు ప్రజలను చైతనపరిచి మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.ప్రకాశరావు, డైరెక్టర్ వై.కిషోర్‌కుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.

మందుల పంపిణీ

ఉద్దానరామకృష్ణాపురం(పూండి), జనవరి 5: ఉద్దానరామకృష్ణాపురంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను డాక్టర్ వి.దుర్గారావు శుక్రవారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో బి.సంతోష్, మంగపతి, సర్పంచ్ చింత రజని, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింత నారాయణ, వీఆర్‌వో ప్రసాద్ పాల్గొన్నారు.

పూరి పాకలు.. చెట్ల కిందే చదువులు

- **శిథిలావస్థలో భవనాలు**
- **విద్యార్థులకు తప్పని అవస్థలు**
- **ఇదీ ప్రభుత్వ పాఠశాలల్లో దుస్థితి**



బేతాళపురంలో చెట్టు కింద బోధిస్తున్న ఉపాధ్యాయుడు

హరిపురం, జనవరి 5: విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా వసతులు వెక్కిరిస్తునే ఉన్నాయి. వసతి లేమితో కొన్ని.. మరికొన్ని శిథిల భవనాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో పూరిపాకలు.. చెట్ల కింద తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది.

నియోజకవర్గం పరిధిలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో 296 ప్రాథమిక, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వజ్రపుకొత్తూరులో 102, మందసలో 120, పలాస మండలంలో 92 వివిధ రకాల పాఠశాలలు నిర్వహిస్తున్నారు. వీటిలో పలాస మండలంలో ఎనిమిది, వజ్రపుకొత్తూరు 14, మందస మండలంలో 12 ఉన్నతపాఠశాలలు ఉన్నాయి. వసతి సమస్యతో అన్నిరకాల పాఠశాలలు సతమతమవుతుండగా, ఉపాధ్యాయులు సైతం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో వసతి లోపం కొట్టుమిట్టాడుతుండగా, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వందల సంఖ్యలో విద్యార్థులు ఒకటి రెండు గదుల్లోనే బోధన సాగుతోంది.

వేధిస్తున్న వసతి సమస్య

మందస మండలంలోని జీఆర్‌పురం, హరిపురం, అంబుగాం, సొండిపూడి పలాస మండలంలోని బొడ్డపాడు, రంగోయి, బేతాళపురం, వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి, పూండి, పాతటెక్కలి ఉన్నత పాఠశాలలల్లో వసతి సమస్య తీవ్రంగా వేధిస్తోంది. దీంతో ఆయా పాఠశాలల్లో చెట్ల కింద వరండాల్లో, శిథిల భవనాల మధ్య పాఠాలు బోధిస్తున్నారు. దీంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తుఫాన్ భవనాల్లో...

బేతాళపురం ఉన్నత పాఠశాల, సరియాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలు తుఫాన్ రక్షిత భవనాల్లో పాఠాలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు బీఎస్‌పురం, హరిపురం, అంబుగాం, లోహరిబంద ప్రాథమిక పాఠశాలల్లో శిథిలావస్థకు చేరిన భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

వృథాగా భవనాలు



ప్రాథమిక పాఠశాలల్లో ఒకటి రెండు తరగతులు అధికంగా వరండాల్లో నిర్వహిస్తున్నారు. దీంతో చిన్నారుల్లో మానసిక వికాసానికి ఆటంకం కలుగుతోంది. కొన్ని గ్రామాల్లో కనీసం ఇరవై మంది విద్యార్థులు లేని చోట నూతన భవనాలు వృథాగా మారుతుండగా.. వందకు పైగా ఉన్న పాఠశాలలు ఒకే గదిలో సాగుతున్నాయి.

-సిర్ల కృష్ణారావు, విద్యార్థి తండ్రి, నాతుపురం

చెట్టు కిందే బోధన..



ప్రభుత్వ పాఠశాల్లో విద్యాబోధన సజావుగా సాగుతుండడంతో విద్యార్థులు వందల సంఖ్యలో చేరుతున్నారు. దీంతో కొత్త భవనాలు అవసరమైనా అందుకు తగ్గట్టుగా నిర్మాణానికి నోచుకోవడంలేదు. దీంతో ఆరుబయట చెట్టు కింద తరగతులు నిర్వహించాలివస్తోంది. దీంతో విద్యార్థుల ఏకాగ్రతకు బంగం కలుగుతోంది.

టి.చందనరావు, ఉపాధ్యాయుడు, మఖరజోల

ఆర్‌ఎంఎస్‌ఏతో వసతి ..



కొన్ని పాఠశాలల్లో తగినన్ని భవనాలు లేక పాత భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో అన్ని తరగతులకు ఒకే భవనం ఉండడంతో కష్టంగా ఉంది. దీంతోపాటు హైస్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా వసతి సమస్య తీర్చడంలేదు. దీనికి ఆర్‌ఎంఎస్‌ఏ పథకంద్వారా ప్రభుత్వం కొత్త భవనాలు, మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం.

-టి.హేమారావు, క్లస్టర్ చైర్మన్, జీఆర్‌పురం

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కొర్రాయిగేటు, హరిపురం,జనవరి5: మందస మండలంలోని కొర్రాయిగేటు సమీపంలోగల జార్జ్‌మెమోరియల్ స్కూల్ విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలోతీసుకోవాల్సిన చర్యలపై పలాస అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ నాయుడు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలాస అగ్ని మాపక కేంద్ర సిబ్బంది, హెచ్‌ఎం కళారెడ్డి, డైరెక్టర్ అప్పలరాజు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

పూండి, జనవరి5: క్రీడలపై యువత ఆసక్తి చూపాలని పలాస నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ అప్పలరాజు, ఎంపీపీ వసంతరావు కోరారు. పెదమురహరిపురంలో శుక్రవారం జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలుప్రారంభించారు.కార్యక్రమంలో సర్పంచ్ కలిశెట్టి పార్వతి, దువ్వాడ శ్రీకాంత్, పీఎంపురం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగోపాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ పాలిన శ్రీనివాస్,హరినాథ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సైని ధర్మారావు, నిర్వాహకులు షణ్ముఖరావు, అర్జి నాగేశ్వరరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

సమాచారం

నేడు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి

హరిపురం: మందస మండలంలోని బిన్నల గ్రామంతో పాటు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు మార్పు బాలకృష్ణమ్మ ఐదో వర్ధంతి పురస్కరించుకొని సంస్మరణ సభ శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. తండ్రి పద్మనాభం ప్రభావంతో రైతాంగ పోరాటాలు, కమ్యూనిస్టు రాజకీయలను వంటబట్టించుకొని విద్యార్థి దశనుంచే ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో చేరి అదే ఒరవడితో రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో నాయకత్వం వహించారు. 1969లో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై 1970లో పార్వతీపురంలో ఓ కుట్ర కేసులో ఇరుక్కొని రెండున్నరేళ్ల జైలు శిక్ష అనుభవించి నిర్దోషిగా విడుదలయ్యారు. 1974నుంచి 1985వరకు ఉత్తర సర్కార్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా వ్యవహరించారు.

నేడు లోహరిబందలో జన్మభూమి

హరిపురం: మందస మండలంలోని లోహరిబంద, బేతాళపురం పంచాయతీల్లో ఎంపీడీవో పి.చంద్రకుమారి, దున్నూరు, అంబుగాం పంచాయతీల్లో తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి అధికారులు అన్ని వివరాలతో హాజరవ్వాలని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

రిట్టపాడు వంతెన నిర్మాణం కలేనా..?

- **పాతది శిథిలావస్థకు చేరిన వైనం**
- **కూలితే 20 గ్రామాల ప్రజలకు అవస్థలు**




శిథిలావస్థలో ఉన్న రిట్టపాడు వంతెన, బీటలువారిన రక్షణ స్తంభాలు

వజ్రపుకొత్తూరు, జనవరి5: మండలంలో రిట్టపాడుకు సమీపంలో గల ఆర్‌అండ్‌బీ రోడ్డుపై నీలినీడలు అలముకుంటున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.కోటి వరకు అవసరం కావడం, అధికారుల స్పందన లేకపోవడం వెరసి నిర్మాణం కలగానే మిగులుతుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడి పాత వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. వంతెనగోడలు, శ్లాబ్‌లు పెచ్చులూడడంతో వాహనచోదకులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. 20 గ్రామాల ప్రజలు నిత్యం ఇదేరోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్నారు.బస్సులు, లారీలు,ఆటోల రాకపోకలతో నిత్యం ఈ మార్గం రద్దీగా ఉంటోంది. గతంలో ఈ పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి రూ.25లక్షలు కేటాయించినా నిధులు సరిపోవని ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రావలేదు. ప్రస్తుత ధరల ప్రకారం రూ.కోటి మంజూరు చేస్తేగాని వంతెన నిర్మాణం జరిగే అవకాశాలు లేవని అధికారులు చెబుతున్నారు. వంతెన కూలితే 20 గ్రామాల ప్రజల రాకపోకలకు అవస్థలు తప్పవని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులువంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి..



రిట్టపాడు-తాళభద్ర తారు రోడ్డు దుస్థితితో పాటు శిథిలావస్థలో ఉన్న వంతెన పరిస్థితి పైఎమ్మెల్యే గౌతు శివాజీకి ఫొటోలతో సహా వినతిపత్రం అందించాం. నిధులు కేటాయించి వీటి నిర్మాణాలు చేపట్టాలని కోరాం.

-యు.నీలవేణి, జడ్పీటీసీ, పల్లిసారథి

నిధులు కేటాయించాలి



వంతెనతోపాటు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించా లి. గత ప్రభుత్వ హయాంలో తారు రోడ్డు నిర్మించారు. అప్పటినుంచి రోడ్డుకు మరమ్మతులు జరగలేదు. వంతెన దుస్థితి అధ్వానంగా ఉంది.

- పైల అప్పారావు, రిట్టపాడు

భయంతో నడుపుతున్నాం



వంతెనపై భారీ వాహనాలు వెళ్తున్న సమయంలో వంతెన ఊగుతోంది. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోననే భయం నెలకొంది.

- తామాడ సోమేశ్వరరావు, ఆటోయూనియన్ అధ్యక్షుడు, పల్లిసారథి

కళాశాలలో ఖోఖో పోటీలు

పలాస, జనవరి 5: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఖోఖో, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు, సమన్వయకర్త తమ్మినాన పాపారావు, అధ్యాపకులు హెచ్.రామ్మోహన్‌దొర, ఎ.శ్రీనివాసరావు, పవన్‌కుమార్, ఎ.ఝాన్సీ, ఎన్.జయప్రకాశ్, కె.మధుబాబు పాల్గొన్నారు.



జంట పట్టణాల అభివృద్ధికి చర్యలు

టీడీపీ జిల్లా అధ్యక్షురాలు శిరీష





సీమంతం నిర్వహిస్తున్న గౌతు శిరీష, మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి జయలక్ష్మి

పలాస, జనవరి 5: పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల అభివృద్ధికి రూ.60 కోట్లతో చర్యలు తీసుకుంటున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష తెలిపారు. శుక్రవారం పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా, పలాస-కాశీబుగ్గ 6, 7 ,8 వార్డులకు సంబంధించి శివాలయంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ప్రతీ పేదవాడు అభివృద్ధి చెందాలన్నదే టీడీపీ లక్ష్యమని తెలిపారు.స్వచ్ఛంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు.కాగా బ్రాహ్మణతర్లాలో జరిగిన సామూహిక సీమంతాల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, గాలి కృష్ణారావు, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, టీపీఎస్ హెచ్.సత్యనారాయణ, కౌన్సిలర్లు కోత అరుణకుమారి, ఎస్.మోహనరావు, సవరరాంబాబు, కొవ్వూరు సురేష్‌కుమార్, టీడీపీ నాయకులు చంద్రశేఖర్ త్యాడి, పుట్టా లోకనాథం పాల్గొన్నారు ▸▸ బ్రాహ్మణతర్లా సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, తమ్మినాన గంగారామ్, డల్లి నర్సింగరావు, గరుగుమణి, సింహాచలం, ఆర్.సుదర్శనరావు పాల్గొన్నారు.

విద్యావికాసంతోనే పురోభివృద్ధి

మఖరజోల(హరిపురం) జనవరి 5: విద్యా వికాసంతోనే మారుమూల పల్లెల్లో సైతం పురోభివృద్ధి సాధ్యమని ఎంపీపీ దాసరి జయలక్ష్మీతాతారావు తెలిపారు. శుక్రవారం మందస మండలంలోని సరియాపల్లి, సువర్ణాపురంలో తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, మఖరజోల, మందసలో ఎంపీడీవో పడాల చంద్రకుమారి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు.సర్పంచ్‌లు నోరియా జ్యోతి, కొత్తపల్లి వాసు, వాయిపల్లి పుష్యం, గున్న భాగ్యలక్ష్మి అధ్యక్షతన చంద్రన్న సంక్రాంతి సరుకులు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ జయలక్ష్మితోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష సువర్ణాపురంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారి, బాలిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు బి.కర్రయ్య,ఈవోఆర్డీ బి.రాజేశ్వరరావు, ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, ఏపీఎం లలిత, ఏపీవో శ్రీనివాసరావు, ఆర్ఐలు అమర్‌నాద్, సునంద, ఏవో కిల్లిపోలారావు, ఏఈవో ఉదయ్, ఏఈలు రాజేష్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు యు.లత, అరుణ, శారదాబాయి, వైద్యులు పాపినాయుడు, కిల్లి ఉమాభారతి, బి.రవి, నోరియా హరిబంధు, సాలిన భీమారావు, చిరంజీవి, సార దూర్వాసులు, సాలిన మాధవరావు, లబ్బ రుద్రయ్య, శ్రీరాములు, కోనారి తులసీరావు, భావన దుర్యోధన, చెలియాదశరథ, సవర లఖియా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

వజ్రపుకొత్తూరు: సమస్యలు పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గౌరకల వసంతరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని బైపల్లి, బాతుపరం, గరుడభద్ర రాజాం పంచాయతీల్లో జన్మభూమి సభలు జరిగాయి. ఈ సందర్భంగా గరుడభద్ర సభలో ఎంపీపీ మాట్లాడుతూ గరుడభద్ర పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనల మేరకు నిధులుమంజూరైతే నిర్మిస్తామని తెలిపారు. బైపల్లి సభలో మాజీ సర్పంచ్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు రహస్యంగా తీర్మానించవద్దని, గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరారు.గరుడభద్ర సర్పంచ్ అర్లి సరోజని మాట్లాడుతూ అభయహస్తం పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.400 వసూలు చేశారని, ఆనిధులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్‌చేశారు. దీనిపై వెలుగు కోఆర్డినేటర్ దుర్యోధనరావు మాట్లాడుతూ అభయహస్తం, ఆమ్‌ఆద్మీని చంద్రన్నబీమాలో కలిపామని, వసూలు చేసిన సొమ్మును తిరిగి మహిళలకు చెల్లిస్తామని చెప్పారు. సమావేశాల్లో ఎంపీటీసీ సభ్యులు అర్లి సరస్వతి, బత్తిన మోహనరావు, సర్పంచ్ పి.పద్మావతి పాల్గొన్నారు.



రేషన్‌కిట్ పంపిణీచేస్తున్న ఒడియా బ్రాహ్మణ సంఘ నాయకులు

ఒడియా బ్రాహ్మణులకు రేషన్ కిట్లు పంపిణీ

కాశీబుగ్గ(పలాస),జనవరి5: పేద ఒడియా బ్రాహ్మణులకు ఆదుకునేందుకు ప్రతినెలా రేషన్ కిట్‌ను పంపిణీ చేయనున్నట్లు ఒడియా బ్రాహ్మణ సంఘ సభ్యులు తెలిపారు. శుక్రవారం కాశీబుగ్గ చిన్నబ్రాహ్మణ వీధిలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన 11 మంది పేద ఒడియా బ్రాహ్మణులకు రేషన్‌కిట్లు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు చంద్రశేఖర్‌త్యాడి, బాబూరావుపండా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బ్రాహ్మణ సంఘ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రాఘవపండా, ప్రసాద్‌పాత్రో, ఈశ్వర్‌పాత్రో, నిత్యానంద్‌పండా, సదానంద్ పండా, గౌతమ్ త్యాడి పాల్గొన్నారు.

చంద్రన్న బీమా...

పలాస:మున్సిపాల్టీలోని 20 వార్డులో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబానికి వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, కౌన్సిలర్ బోర చంద్రకళ చంద్రన్న బీమా నగదు రూ. ఐదు వేలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో భీమామిత్ర జ్యోతి, యు.పాండురంగారావు, సింహాచలం, చిన్నారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు....

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఇరోతు హేమంతరాజు, హెచ్ఎం సారథినాయుడు, జన్మభూమి సభ్యుడు కదంబాల హేమసుందరరావు,టీడీపీ నాయకులు నెమలిపురి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం పర్యటనతో ఒరిగిందేమిటి?

వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ అప్పలరాజు



మాట్లాడుతున్న డాక్టర్ అప్పలరాజు

పలాస, జనవరి 5:సీఎం చంద్రబాబు ఇచ్ఛాపురం పర్యటనలో ఒరిగిందేమిలేదని వైసీపీ పలాస కన్వీనర్ డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎద్దేవాచేశారు.శుక్రవారం పలాస వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కిడ్నీవ్యాధి బాధితులకు పూర్తి అండదండలు అందిస్తారని అంతా భావించామని, కాని తూతూమంత్రంగానే పర్యటన సాగిందని విమర్శించారు.ప్రత్యేక హోదాకోసం ఢిల్లీలో కూర్చొని నిరాహారదీక్ష చేస్తే సముచితంగా ఉంటుందని, కాని మరుగుదొడ్ల కోసం దీక్ష చేస్తామనడం సీఎం హోదాకు తగదన్నారు. 418 జీవో పూర్తిస్థాయి అమలు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.జీడి, కొబ్బరి పరిశోధన కేంద్రాల ఊసే లేదని, మత్స్యకారులకు ఉపయోగపడని భావనపాడు పోర్టు నిర్మిస్తామనడం సరికాదన్నారు. హార్బర్ నిర్మిస్తే మత్స్యకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి జీవనప్రమాణం పెరుగుతుందని తెలిపారు. సమావేశంలో దువ్వాడ శ్రీకాంత్, అప్పో, చిరంజీవులు, పైల వెంకట్రావు, సాయికృష్ణ పాల్గొన్నారు.

ఐకమత్యంగా పనిచేయండి

మందస: కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసి పార్టీ పటిష్టతకు కృషిచేయాలని నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ సీదిరి అప్పలరాజు కోరారు. శుక్రవారం మందసలో కార్యకర్తలతో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ వ్యతిరేకవిధానాలపై ప్రజలకు చైతన్యపరచాలన్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా కార్యదర్శి మెట్ట కుమారస్వామి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాడ జగన్నాయకులు, మాజీ సర్పంచ్‌లు దల్లి జానకిరావు, గౌడుగుర, అగ్గున్న సూర్యారావు, వైసీపీ నాయకులు మట్టఆనందరావు, మాజీ ఎంపీపీ సవర కామేశ్, ఎంపీటీసీ గున్న శ్రీను, వై.శ్రీనివాసరావు, టి.హరికృష్ణ పాల్గొన్నారు.

చెత్తపై కదిలిన మున్సిపల్ కమిషనర్

పలాస, జనవరి 5: జంటపట్టణాల్లో చెత్తపై మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు కదిలారు. ఆంధ్రజ్యోతిలో 'అడుగడుగునా చెత్త' శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించారు. శుక్రవారం వేకువజామున ఐదు నుంచి ఏడు గంటల వరకు పారిశుధ్య పనులు పర్యవేక్షించి, చెత్త ఎత్తించారు.ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ప్రజలకు 24గంటల పాటు అందుబాటులో ఉంటానని, పారిశుధ్య సమస్య తన దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు.



కాశీబుగ్గ బస్టాండులో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌నాయుడు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440543464 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

రైతుల అభివృద్ధికి ప్రోత్సాహం

కాశీబుగ్గ(పలాస),జనవరి5: రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రోత్సహిస్తున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కోఆపరేటివ్ బ్యాంకులో రూ.ఐదు లక్షల వ్యవసాయ రుణాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ధ్యేయంగా తమ బ్యాంకు కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఆర్.భాస్కరరావు, సీఈవో టి.శ్రీనివాస్, డి.విజయ్‌కుమార్, చిట్టి, గోపి పాల్గొన్నారు.



సీదిరి లక్ష్మికి రుణం అందజేస్తున్న శ్రీధర్

పలాసలో సినిమాలు

- **హరిశంకర్-ఎంసీఏ**
- **రవిశంకర్-ఒక్క క్షణం**
- **శ్రీవెంకటేశ్వర- హలో**
- **అన్నపూర్ణ- 2 కంట్రీస్**
- **మందస**
- **మహేంద్ర- హలో**

నాయకత్వ లక్షణాలు అలవరచుకోండి

డీఈవో సంజయ్‌సింగ్

ఒడిశా

పర్లాకిమిడి,జనవరి5: ఉపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని డీఈవో సంజయ్‌సింగ్ సూచించారు. శుక్రవారం పర్లాకిమిడిలోని మహేంద్రగిరి ఉన్నత పాఠశాలలో జిల్లాలో పనిచేస్తున్న ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు లీడర్‌షిప్ విధానంపై శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం అమలుచేస్తున్న శిక్షణ,పథకాలపై హెచ్‌ఎంలు అవగాహనచేసుకోవాలని తెలిపారు. సైన్స్ కాంగ్రెస్ సూపర్‌వైజర్ సాత్విక్‌పట్నాయక్ మాట్లాడుతూ హెచ్‌ఎంల్లోనాయకత్వ శిక్షణ కలిగి ఉన్నప్పుడే పాఠశాలను సక్రమంగా నడిపించగలరని చెప్పారు. విద్యార్థులకు పథకాలపై, బోధన విధానంలో మార్పులు వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణమజ్జి, వేణుపట్నాయక్, దాస్, సుబ లక్ష్మీదాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో సంజయ్‌సింగ్

ఫిబ్రవరి 23 నుంచి పదో తరగతి పరీక్షలు

పర్లాకిమిడి, జనవరి 5: రాష్ట్రంలో ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయని మాధ్యమిక విద్యా పరిషత్ అధ్యక్షురాలు జహనఅరా 'ఆంధ్రజ్యోతి'కి శుక్రవారం తెలిపారు. మార్చి ఎనిమిదో తేదీ వరకు జరిగే పరీక్షలు రాష్ట్రంలో 2,800 కేంద్రాల్లో విద్యార్థులు రాయనున్నారని చెప్పారు. కరస్పాండెన్స్ కోర్సు చేస్తున్న విద్యార్థులకు మరో 40 కేంద్రాలను ఎంపిక చేశామని తెలిపారు. పరీక్ష పత్రాలను జాగ్రత్తపరిచేందుకు నోడల్ కేంద్రాలను సిద్ధంచేశామని చెప్పారు.

ఐక్యతతో మెలగాలి

రాయగడ, జనవరి 5: పాత్రికేయులు ఐక్యతంగా మెలగాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రంజన్‌రథో కోరారు. శుక్రవారం రాయగడలోని ఇందిరానగర్‌లోగల అగ్నిమాపక కార్యాలయ రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉండి మన హక్కుల సాధనకు కృషిచేయాలన్నారు.

ఏటీఎల్‌కు సెంచూరియన్ పాఠశాల ఎంపిక

పర్లాకిమిడి,జనవరి 5:గజపతి జిల్లాలోని సెంచూరియన్ పాఠశాల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ప్రయోగశాల(ఏటీఎల్) ఎంపికైందని సెంచూరియన్ విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డీఎన్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందింపచేయడం, వారి ఆలోచనాల విధానాలను మెరుగుపరచడం, సాంకేతిక పోటీతత్వం, నైపుణ్యాభివృద్ధికి సహకరించడంఈ ప్రయోగశాల ఉద్దేశమని పేర్కొన్నారు. ఏటీఎల్‌కు ఎంపికకావడంతో ఆధునిక విజ్ఞాన పరికరాలను విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని, గ్రామీణస్థాయి విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం ప్రదర్శించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు సెంచూరియన్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తమ పాఠశాలకు ఈ గుర్తింపు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు.

శిక్షణ పొందిన వారికి ప్రోత్సాహం

పర్లాకమిడి, జనవరి 5:శిక్షణ పొందిన వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయని వర్మాస్ ఎగ్జిక్యూటివ్(డీఆర్‌డీఏ) రవీంద్రకుమార్‌ప్రదాన్ తెలిపారు. పర్లాకిమిడిలోని ఆంధ్రాబ్యాంకు నిరుద్యోగ శిక్షణ కేంద్రంలో మేకల పెంపకంపై జిల్లాలో గల 25 నిరుద్యోగ రైతులకు శిక్ష ణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గల నిరుద్యోగులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేకల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని పెంచేవిధానం, లాభదాయకమైన పెంపకం విధానంపై వివరించారు. కార్యక్రమంలో డైరక్టర్ చింతామణబుయ్య, కోఆర్డినేటర్ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ప్రారంభిస్తున్న రవీంద్రకుమార్‌ప్రదాన్

తోటవాడలో పూరిల్లు దగ్ధం

తోటవాడ (బూర్జ), జనవరి 5: మండలంలోని తోటవాడలో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో చోడి వెంకటికి చెందిన పూరిల్లు దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం సంభవించడంతో సామగ్రి, తిండిగింజలు, బట్టలు దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. మంటలను గమనించిన స్థానికులు వ్యాపించకుండా అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంలోలక్ష రూపాయల మేర ఆస్తినష్టం సంభవించినట్టు ప్రాథమిక అంచనా.



సామగ్రి దగ్ధంకావడంతో రోదిస్తున్న వెంకటి కుటుంబసభ్యులు

కేజీబీవీల్లో మౌలిక సదుపాయాలకు నిధులు

● రాష్ట్ర ఏఎంవో మురళిధర్

పొందూరు, జనవరి 5:రాష్ట్రంలో కేజీబీవీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర ఏఎంవో మురళిధర్ చెప్పారు. శుక్రవారం మండలంలోని లోలుగు సమీపంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీ వీల్లో విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ కరాటే, త్వైకాండో వంటి క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణంలో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. ఆయనతో పాటు రాష్ట్ర జీసీడీవో గీత, ప్రత్యేకాధికారి సుధ ఉన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న మురళిధర్

తప్పిన పెను ప్రమాదం

కొత్త అంపురం వద్ద పంట పొలంలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

కంచిలి, జనవరి 5: మండలంలోని కొత్త అంపురం వద్ద శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. ఉదయం ఆర్టీసీ బస్సు రహదారి పక్కనే ఉన్న పంటపొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలుకాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఆ సమయంలో బస్సు పాఠశాలలు, కళాలలకు వెళ్లే విద్యార్థులతో కిటకిటలాడుతోంది. ఒక్కసారిగా పొలాల్లోకి దూసుకువెళ్లడంతో ఏమి జరిగిందోనని ప్రయాణికులంతా భయాందోళనకు గురయ్యారు. అయితే బస్సు ఒరిగి ఆగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న కంచిలి ఎస్ఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, బి.కామేష్ రెడ్డి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు.



పొలంలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

జంగిల్ క్లియరెన్స్ లేక....

కొత్త అంపురం రూట్‌లో రహదారి ఇరుగ్గాఉండడం, జంగిల్ క్లియరెన్స్ లేకపోవడం వెరసి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులతోపాటు స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొద్ది రోజుల కిందట సైతం బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన విషయం విదితమే. ఇప్పటికైనా అధికారులు రహదారిని విస్తరించడంతోపాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని విద్యార్థులు, ప్రయాణికులు కోరుతున్నారు.

బస్సులకోసం విద్యార్థుల ఆందోళన

ఆమదాలవలస రూరల్: మండలంలోని అక్కులపేట జంక్షన్ వద్ద స్టూడెంట్ స్పెషల్ బస్సు నిలుపుదల చేయడంలేదని విద్యార్థులు శుక్రవారం ఆందోళనకు దిగారు.గతంలో పాలకొండ రోడ్డు నుంచి శ్రీకాకుళం వెళ్లేందుకు రెండు స్టూడెంట్ స్పెషల్ బస్సులు నడిచేవని తెలిపారు. ఇటీవల ఓ సర్వీసు రద్దుచేశారని చెప్పారు. ప్రస్తుతం నడుస్తున్న ఆ ఒక్క బస్సు సైతం పాలకొండ నుంచే కిక్కిరిసి వస్తోందని విద్యార్థులు వాపోయారు. శివానీ, ఆర్ట్స్, విద్యాధరి కళాశాలల్లో వందలాది మంది ఇక్కడి విద్యార్థులు చదువుతుండడంతో అదనపు బస్సులునడపాలన వారంతా కోరారు.

సంక్షిప్తం

వాటర్‌షెడ్ పనుల్లో నాణ్యతలోపిస్తే చర్యలు



మఖరజోల వద్ద చెక్‌డ్యాము పరిశీలిస్తున్న డీఈఈ వేణుగోపాలరావు

రంగనాథపురం,(హరిపురం) జనవరి 5: రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన వాటర్‌షెడ్ పథకంలో పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని జలవనరుల శాఖ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ బి.వేణుగోపాల్ స్పష్టం చేశారు.శుక్రవారం మందస మండలంలోని బాలిగాం, మఖరజోల పంచాయతీ పరిధిలో రంగనాధపురం, అల్లిమెరక గ్రామాల్లో పలు చెక్‌డ్యాముల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌డ్యాము నిర్మాణాలను నాణ్యతాపరంగా చేపట్టినా రైతులకు ఉపయోగార్థంగా లేవన్నారు. భూగర్భ జలాల పెంపు, బంజరుభూమి సాగుకువీలుగా మార్చే ప్రక్రియకు అనువుగా మార్చడమే వాటర్‌షెడ్ పథకం లక్ష్యమని తెలిపారు.సోంపేట, మందస, పలాస మండలాల్లో రోజుకు 25 చెక్‌డ్యాములు పరిశీలించి నివేదికలు సిద్ధంచేస్తామని చెప్పారు. ఆయనతోపాటు వాటర్‌షెడ్ పీవో వాసుదేవరావు, సిబ్బంది వెంకటరమణ, రమేష్ తదితరులు ఉన్నారు.

24న కలెక్టరేట్ వద్ద ధర్నా



సీతంపేట ఐటీడీఏ కార్యాలయం వద్ద రిలే దీక్ష చేస్తున్న ఐక్యవేదిక నాయకులు

సీతంపేట రూరల్, జనవరి 5: బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. శుక్రవారం సీతంపేటలోని ఐటీడీఏ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్ష మూడోరోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించేవరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామస్వామి, హిమరక ప్రసాద్, ఎన్.కాంతారావు, పెంటయ్య, పత్తిక రామారావు, సాంబయ్య, మన్మధరావు, రాజారావు పాల్గొన్నారు.

విత్తనశుద్ధి కీలకం



విత్తనశుద్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రసాదరావు

పాలకొండ టౌన్, జనవరి 5: ప్రతి పంట వేసే ముందు విత్తనశుద్ధి కీలకమని అభ్యుదయ రైతు కండాపు ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం సెంచూరియన్ అగ్రికల్చరల్ వర్సిటీ బీఎస్సీ విద్యార్థులకు పాలకొండలో నువ్వుల విత్తనాల శుద్ధిపై అవగాహన కల్పించారు. విత్తనాలు శుద్ధి చేయడం వల్ల సక్రమంగా మొలకెత్తి అధిక దిగుబడి లభిస్తుందని తెలిపారు.

'జన్మభూమి'తో గ్రామాభివృద్ధి

▸ చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం

▸ అర్హులందరికీ పింఛన్లు

▸ మంత్రి అచ్చెన్నాయుడు

▸ రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు: ప్రభుత్వ విప్, కలెక్టర్

నరసన్నపేట, జనవరి 5: గ్రామాల అభివృద్ధికి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం దోహదపడుతుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం గొట్టిపల్లిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? తెలుసుకోవడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్ అందజేస్తామన్నారు. డ్వాక్రా మహిళలకు ఇటీవల చెల్లించిన రూ.6 వేలు కాకుండా మరో రూ.4 వేలు వడ్డీతో సహా ఫిబ్రవరిలోగా వారి అకౌంట్‌లలో జమచేస్తామన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, గొట్టిపల్లికి రూ.58 లక్షలతో సీసీ రోడ్డు వేస్తామన్నారు. రక్షిత పథకం ఏర్పాటు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి కృష్ణవేణి, ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, డీఆర్‌డీఏ పీపీ కిషోర్, వ్యవసాయ శాఖ జేడీ అప్పలస్వామి, ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, జడ్పీటీసీ సభ్యరాలు శకుంతల, మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, శిమ్మ పాపినాయుడు, చంద్రశేఖర్, ఎంఈవో శాంతారాం, పశువైద్యాధికారి సంతోష్‌కుమార్, ఇతర శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

మత్స్యకారులు దీక్షలు విరమించాలి

సంతబొమ్మాళి, జనవరి5 : మత్స్యకారులు జిల్లా కేంద్రంలో చేస్తున్న దీక్షలు విరమించాలని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషిచేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.మత్స్యకార గ్రామం ఉమిలాడలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చే క్యాబినెట్ సమావేశంలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేలా తీర్మాణం చేయించి కేంద్రానికి పంపే బాధ్యత తనదన్నారు. త్వరలో మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ● భావనపాడు పోర్టుకు అందరూ సహకరించాలని మంత్రి కోరారు. ఈ పోర్టుతో ఎంతో మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని మంత్రికి వినతిపత్రం అందించారు. మత్స్యకార నాయకుడు ఎం.త్రినాథ్, వైస్ ఎంపీపీ ఎస్. భీమారావు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభల బహిష్కరణ

సీతంపేట రూరల్, జనవరి 5: మండ, కుడ్డపల్లిలో జన్మభూమి గ్రామసభలను గిరిజనులు శుక్రవారం బహిష్కరించారు. బోయవాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై, అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, పెన్షన్‌లు మంజూరు చేయకపోవడంపై గ్రామస్థులు నిరసన వ్యక్తంచేశారు. దీంతో వరుసగా నాలుగు రోజు కూడా మండలంలో జన్మభూమి గ్రామసభల బహిష్కరణ సాగింది. మండలంలో 24 గ్రామ పంచాయతీలుండగా ఇప్పటి వరకు 12 పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలను గిరిజనులు బహిష్కరించారు. పులిపుట్టి, హడ్డుబంగిలో ఎంపీడీవో రాధా కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమిలో సమస్యలపై ప్రజల నుంచి 210 వినతులు సీకరించారు.

రాతపూర్వకంగా హామీ ఇవ్వండి

ఎల్.ఎన్.పేట, జనవరి 5: రేషన్ కార్డులు మంజూరు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చిన తరువాతే గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించాలని చింతలబడవంజ గ్రామస్థులు అధికారులను అడ్డుకున్నారు. రాజకీయ కక్షసాధింపుతో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించడం లేదని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను నిలదీశారు. వెంటనే సరుబుజ్జిలి ఎస్ఐ అశోక్‌బాబు సిబ్బందితో వచ్చి ప్రజలను అదుపు చేశారు. చివరకు అర్హులందరికీ ఈ నెలాఖరుకు రేషన్ కార్డులు అంద జేస్తామని అధికారులు రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. అనంతరం సభ జరిగింది.



ప్రజలను అడ్డుకుంటున్న పోలీసులు

జన్మభూమిలో రాజకీయాలకు తావులేదు

▸ విప్ కూన రవికుమార్, కలెక్టర్ ధనుంజయరెడ్డి

పొందూరు, జనవరి, 5: జన్మభూమి కార్యక్ర మంలో రాజకీయాలకు తావులేదని ప్రభుత్వ విప్ కూన రవికుమార్, కలెక్టర్ ధనంజయరెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాపురంలో సర్పంచ్ గార ఉమాకుమారి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో వారు మాట్లాడారు. అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు విప్ రవికుమార్ తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణంలో జిల్లాలోనే ఆమదాలవలస నియోజక వర్గం ప్రథమస్థానంలో ఉందని కలెక్టర్ చెప్పారు. కృష్ణాపురంను ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ ఉమాకుమారికి సూచించారు. లోలుగు, వీఆర్ గూడేంలో కూడా జన్మభూమి సభలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈవో సాయిరాం, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌వో తిరుపతిరావు, జడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్, తహసీల్దార్ దిలీప్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం పెంచుతాం

జిల్లాలో రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ధనంజయరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లాలోనే వరి దిగుబడి చాలా తక్కువగా ఉందన్నారు. గోదావరి జిల్లాల్లో ఎకరాకు 40 బస్తాలకుపైగా దిగుబడి సాధిస్తుంటే జిల్లాలో 30 బస్తాలలోపు ఉండడం దురదృష్టకర మన్నారు. రబీలో వరికి బదులు ఆరుతడి పంటలు వేసు కుంటే అధిక లాభాలు పొందవచ్చన్నారు. సేంద్రియ సాగుకు రైతులను ప్రోత్స హిస్తున్నట్టు చెప్పారు. కేవలం మన జిల్లాకే రెండెకరాలకు జలసిరి వర్తించేలా ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్న బోర్లు మంజూరు చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.



కృష్ణాపురంలో గర్భిణుల సీమంతాలు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గార్రాజుచీపురపల్లి(రాజాంరూరల్), జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని కలెక్టర్ ధనంజయరెడ్డి అన్నారు. శుక్రవారం గార్రాజుచీపురపల్లిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణమ్మ, ఉపసర్పంచ్ చంటిబాబు, ఎంపీపీ ఉషారాణి, టీడీపీ మండల అధ్యక్షుడు విష్ణుమూర్తి పాల్గొన్నారు.

[redacted] సంక్షిప్తం



శిక్షణా కేంద్రం పరిశీలిస్తున్న గురుకులాల కో-ఆర్డినేటర్ చినభూషణం

స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రాలతో విద్యార్థుల్లో నైపుణ్యత

కె.కొత్తూరు(టెక్కలి), జనవరి5 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలతో పాఠశాల దశ నుంచే విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం వెలికితీస్తున్నట్టు బాలయోగి గురుకులాల జిల్లా కో-ఆర్డినేటర్ డి.చినభూషణం తెలిపారు. శుక్రవారం కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ కంప్యూటర్లపై ఎనిమిది రోజుల పాటు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు పలు సాహస కార్యక్రమాలు, వృత్తి నైపుణ్యాలను పెంచేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఉద్యోగంపైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి వనరులను ప్రతి ఒక్కరూ పెంపొందించుకునేలా చేయడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. బాలికల శిక్షణకు ఆదిత్య కళాశాల, బాలుర శిక్షణకు రాజాం జీఎంఆర్ ఐటీని ఎంపిక చేసినట్లు చెప్పారు. శిక్షణ విద్యార్థులకు రవాణా, భోజన సదుపాయం ఉచితంగా కల్పిస్తున్న ఆదిత్య కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వర రావును అభినందించారు. ఆయనతో పాటు కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాసరావు, నందిగాం బాలయోగి పాఠశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మమ్మ, కార్యాలయ సూపరింటెండెంట్ పి.చంద్రయ్య, స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్‌చార్జి ఎం.మురళీధర్, పలువురు అధ్యాపకులు ఉన్నారు.



మాట్లాడుతున్న జేసీ చక్రధరబాబు

7.15 లక్షల మందికి చంద్రన్న సరుకులు

జలుమూరు, జనవరి 5: జిల్లాలో 7 లక్షల 15 వేల మంది లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు ఉచితంగా అందజేస్తున్నట్టు జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు తెలిపారు. సైరిగాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. 5,200 మందికి కొత్తగా తెలుపు రేషను కార్డులు అందించి వచ్చేనెల నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. జిల్లాలో 20 వేల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశామన్నారు. బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు. మార్చి నెలాఖరుకు జిల్లాలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

2019లో విజయమే లక్ష్యం

▸ బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలి

▸ బీజేపీ నాయకురాలు దగ్గుపాటి పురంధేశ్వరి

పలాస,జనవరి5: 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో విజయమే ధ్యేయంగా బూత్ కమిటీ సభ్యులు పని చేయాలని బీజేపీ కేంద్ర నాయకురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కోరారు. మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం అధ్యక్షతన రోటరీనగర్ గాలిమేడ మైదానంలో బీజేపీ పలాస నియోజక వర్గ బూత్ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పురంధేశ్వరి పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణకు మారుపేరైన బీజేపీ రాష్ట్రంలో అనూహ్యరీతిలో పుంజుకుందన్నారు. వచ్చే ఎన్ని అన్నిస్థానాల్లో గెలుపొందే శక్తిగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో గతంలో లక్షా90వేలు సభ్యత్వాలు ఉంటే ప్రస్తుతం 40లక్షల సభ్యత్వాలు నమోదు చేసి బలీయమైన శక్తిగా మారామన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం ప్రధానమంత్రి మోదీ 107 పథకాలు అమలు చేస్తున్నారని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.



మాట్లాడుతున్న బీజేపీ కేంద్ర నాయకురాలు పురంధేశ్వరి

సాయం అందడం లేదన్నది అబద్ధం

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సాయం అందించడం లేదనే ప్రచారంలో నిజం లేదని పురంధేశ్వరి స్పష్టం చేశారు. రూ.1.72లక్షల కోట్లు రాష్ట్రానికి మంజూరు చేసిందన్నారు. రూ.75వేల కోట్లు కేవలం రోడ్ల కోసమే కేంద్రమంత్రి నితిన్‌గడ్కారీ మంజూరు చేశారని గుర్తు చేశారు. పోలవరం పూర్తి చేసేందుకు కేంద్రం చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే రూ.వేల కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి కోసం రూ.3,364 కోట్లను ప్రపంచ బ్యాంకు నిధుల నుంచి కేంద్రం అందించిందన్నారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ కణితి శారద, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రరాజు, ఎమ్మెల్సీ పీవీఎన్.మాధవ్, రాష్ట్ర నాయకుడు పైడి వేణుగోపాల్ ప్రసంగించగా పాలవలస వైకుంఠరావు, కొర్రాయి బాలకృష్ణయాదవ్, ఆత్రేయప్రసాద్, పూడి తిరుపతిరావు, నారాయణరావు, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.


అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు


వేదికపై మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

క్రీడా జ్యోతితో మంత్రి అచ్చెన్నాయుడు



క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం

- నియోజకవర్గానికో క్రీడా ప్రాంగణం ఏర్పాటు
- డిసెంబరుకి కోడిరామ్మూర్తి స్టేడియం పనులు పూర్తి
- ఎర్రన్నాయుడు ఒకప్పటి బాడీబిల్డింగ్ చాంపియన్
- రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- శ్రీకాకుళంలో ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్





(శ్రీకాకుళం సిటీ, జనవరి 5)

రాష్ట్రంలో క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఒక క్రీడాప్రాంగణం ఏర్పాటుచేసే యోచనలో ఉన్నట్టు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల కళాశాల క్రీడామైదానంలో దివంగత కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు స్మారక 37వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ - 2018 పోటీలు శుక్రవారం ఘనంగా ఆరంభమయ్యాయి. ముందుగా మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు క్రీడాజ్యోతి వెలిగించగా అంతర్జాతీయ క్రీడాకారుడు ఖాసింఖాన్ జ్యోతిని మైదానమంతా ప్రదర్శించారు. గజల్ వాసుదేవాచారి క్రీడా గీతాన్ని ఆలపించారు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తరువాత మాస్టర్స్ అథ్లెటిక్స్ నిర్వహించడానికి ప్రభుత్వం జిల్లాను ఎంపికచేయడం గర్వకారణమన్నారు. జిల్లా పేరును ప్రపంచస్థాయికి తీసుకువెళ్లిన ఎర్రన్నాయుడు పేరిట పోటీలు నిర్వహించడం అభినందనీయమని, తాను క్రీడలశాఖ మంత్రిగా పనిచేసినపుడు కలిగిన ఆనందం కంటే ఈ టోర్నీ నిర్వహణ ఎన్నో రెట్లు అధికమన్నారు. ఎర్రన్నాయుడు కూడా బాడీబిల్డింగ్ విభాగంలో చాంపియన్‌గా నిలిచారని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నో క్రీడాపోటీలు నిర్వహించినా, అత్యధికంగా క్రీడాకారులు పాల్గొన్న టోర్నీ ఇదేనన్నారు. క్రీడాకారులకు జీవితాంతం మరిచిపోని ఆతిథ్యాన్ని అందిస్తామన్నారు. క్రీడలు అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు అవసరమన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక క్రీడామైదానం ఏర్పాటు చేయనున్నామన్నారు.పోటీల్లో13 జిల్లాలనుంచి వచ్చిన వృద్ధులు, వెటరన్ క్రీడాకారులు తమ సత్తా చాటారు. ప్రధానంగా 90 ప్లస్ విభాగంలో గుంటూరుకు చెందిన టి.ఆనందరావు షాట్‌పుట్‌లో ప్రథమస్థానం సాధించి ఔరా అనిపించారు. ఈ పోటీల్లో శ్రీకాకుళం, విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా జిల్లాకు చెందిన క్రీడాకారులు తొలిరోజు వివిధ పోటీల్లో ముందంజలో నిలిచారు. పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ప్రేక్షకులు కరతాళధ్వనులతో ఉత్సాహ పరుస్తున్నారు. ముఖ్యంగా 90 ఏళ్ల వయసులోనూ కొందరు చూపుతున్న ప్రతిభ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

క్రీడాస్ఫూర్తితో ముందుకుసాగాలి..

మాస్టర్ అథ్లెట్లంతా వర్తమాన, వర్ధమాన క్రీడాకారులకు క్రీడాస్ఫూర్తి అందివ్వాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. క్రీడాప్రాధికార సంస్థ, వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన తండ్రి పేరిట ఈ చాంపియన్‌షిప్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎస్పీ త్రివిక్రమవర్మ ప్రసంగించారు. ఈ వేదికపై సీనియర్ క్రీడాకారుడు ఖాసింఖాన్‌తోపాటు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్‌ను ఘనంగా సత్కరించారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో చాంపియన్లుగా నిలిచిన క్రీడాకారులను సన్మానించారు. చాంపియన్‌షిప్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గిరిజన యువతులు చేసిన సంప్రదాయ, థింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 13 జిల్లాలనుంచి తరలివచ్చిన దాదాపు 900 మంది మాస్టర్ అథ్లెట్లు క్రీడాపతాకాలను ప్రదర్శించారు. సెల్ఫీలు, ఫొటోలతో సందడి చేశారు. ప్రారంభోత్సవ వేడుకల్లో ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తం నాయుడు, మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, రాంప్రసాద్, బొడ్డేపల్లి నారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.బాబూరావు పాల్గొన్నారు.



షార్ట్‌పుట్‌లో మహిళ


పరుగు పోటీల్లో క్రీడాకారిణులు


చాంపియన్ ట్రోఫీని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ


క్రీడా పతాకంతో శ్రీకాకుళం క్రీడాకారులు


ఉరిమే ఉత్సాహం


నల్లముక్క పురుగు


చీడపీడలతో నేలకొరిగిన కొబ్బరి

కొబ్బరి రైతుకు కొత్త శత్రువు

- విజృంభిస్తున్న నల్లముక్క పురుగు

(కవిటి)

ఉద్దానం కొబ్బరి సంక్షోభంలో పడింది. ధరలు నిలకడలేకపోవడం, ప్రకృతి, ప్రకోపం, దళారుల దోపిడీ వంటి వారితో తరచూ పరీక్షలు ఎదుర్కొనే రైతుకు తాజాగా పెను సమస్య సవాలు విసురుతోంది. రోజు రోజుకీ మొక్కలు నాశనమవుతుండటంతో పంట ఉనికికే ప్రమాదం వాటిల్లుతోంది. దీంతో ఏం చేయాలో తెలియక, ఎలా నివారించాలో అవగాహన లేక కళ్ల ముందే కొబ్బరి పంట కుదేలవుతున్నా రైతు దిక్కులు చూడాల్సి వస్తోంది.

జిల్లాలో కొబ్బరి 50వేల ఎకరాల్లో సాగు చేస్తుండగా, ఈ పంటపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడినవారు 1.75 లక్షల మంది ఉన్నారు. తరచూ సంభవించే విపత్తులు, తెగుళ్ల దాడితో నానాటికీ కొబ్బరి సాగుపై రైతులకు నమ్మకం పోయింది. రోజుకో సమస్య వచ్చి పడి రూ. వేలకు వేలు అప్పులు తెచ్చి పెట్టడమే మినహా.. పైసా ఆదాయం లేకుండా పోతోందని వాపోతున్నారు.

గత రెండు నెలల్లో మూడు తుపాన్ల నుంచి తప్పించుకున్న రైతులకు ఇప్పుడీ కొత్త సమస్య వచ్చిపడింది. కొబ్బరి మొక్క మొవ్వులో నల్ల ముక్కపురుగు ఏర్పడి పంట నాశనమవుతోంది. ఇది మొవ్వును తొలచి మొక్కలను బతకనీయకుండా చేస్తోంది. ఇప్పటికే ఉద్దానంలో జగతి, కవిటి, బెజ్జిపుట్టుగ, బొరివంక, ప్రగడపుట్టుగ తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పురుగు తీవ్రరూపం దాల్చింది. రైతులకు తోచిన విధంగా చికిత్స చేస్తున్నప్పటికీ మొక్కలను బతకనీయడం లేదు. రూ.వేలు వ్యయం చేసి చెట్టును పెంచి, కాయలు కాసే సమాయానికి నల్లముక్కు, ఎర్రముక్కు పురుగులు వ్యాపించి తినేస్తున్నాయి. ఒకమొక్క కాపు కాయాలంటే కనీసం ఎనిమిది నుంచి పదేళ్లు పడుతుంది. కానీ 5 నుంచి ఏడేళ్ల మొక్కలను తీవ్రంగా వ్యాపించి తీవ్ర నష్టాన్ని కల్పిస్తున్నాయి. పురుగులు మొక్క నుంచి మొక్కకు అనతికాలంలోనే వ్యాపించి కొబ్బరి తోటలను ధ్వంసం చేస్తున్నాయి. గతంలో ఎర్రనల్లి ఎంత తీవ్రంగా వ్యాపించిందో అదే స్థాయిలో ఈ పురుగు వ్యాప్తి చెందుతోంది. ఇది ఏకంగా మొక్కనే నాశనం చేస్తోంది.

ఇప్పుడిప్పుడే కొబ్బరి ధరలు ఆశాజనకంగా ఉండటంతో దిగుబడిపై ఆశతో రైతులు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితి రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రైతులందరికీ రుణమాఫీ వర్తించకపోవడం, రుణాలు రీషెడ్యూల్ కాకపోవడం వంటి అంశాల మధ్య కొబ్బరి పంటపై చాలా ఆశలు పెట్టుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కొబ్బరి మొక్కలను పురుగులు నాశనం చేస్తుంటే ఏంచేయాలో తెలియక అయోమయంలో పడిపోయారు.


సస్యరక్షణ చర్యలు చేపట్టండి



రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలి. ఉద్దానంలో నల్లముక్క పురుగు అధికంగా ఉన్న మాట వాస్తవమే. లేత తోటలు, కాపులో ఉన్న చెట్లు నాశనమయ్యాయి. సామూహిక లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. ఈ విషయంపై కవిటిలో రైతులకు శిక్షణ ఏర్పాటు చేస్తాం. సస్యరక్షణ చర్యలకు వివిధ రకాల పథకాలు అదించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

-శంకర్ దాస్, ఉద్యాన వనశాఖాధికారి, కవిటి.

చీడ పీడల తీవ్రత అధికం



కొబ్బరి పంటకు చీడపీడల తీవ్రత అధికంగా ఉంది. మంచి వయసు గల చెట్లను నల్లముక్క పురుగు పట్టి చెట్టు నాశనం చేస్తోంది. వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతుంటే పురుగు నాశనం చేస్తోంది. తోచిన విధంగా పురుగు నివారణకు చర్యలు చేపడుతున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. ఉద్యానశాఖాధికారులు సరైన రీతిలో స్పందించి సకాలంలో రైతులకు చూచనలు సలహాలు ఇవ్వాలిలి.

-పూడి హరినారాయణ, కొబ్బరి రైతు, జగతి.


రూపుదిద్దుకుంటున్న విగ్రహాలు

ఉట్టిపడే జీవకళ

- జోగారావు అద్భుత ప్రతిభ
- విగ్రహాల తయారీలో దిట్ట
- మహాయజ్ఞానికి అపురూప విగ్రహాల రూపకల్పన



(ఎచ్చెర్ల)

"శిలలపై శిల్పాలు చెక్కినారు... మన వారు సృష్టికే అందాలు తెచ్చినారు" అని అమరశిల్పి జక్కన్న చెక్కిన శిల్పాలను చూసి ఓ సినీ రచయిత గీతాన్ని రాశారు. అంతటి అందం ఉట్టిపడేలా మన్ను, రాయి, ఫైబర్, ప్లాస్టరాఫ్‌పారిస్, చెక్క, సిమెంట్... ముడిసరుకు ఏదైనా విగ్రహాలను జీవం ఉట్టిపడేలా తీర్చిదిద్ది తన నైపుణ్యాన్ని చాటుకుంటున్నాడు ఒడిశా కొరాపుట్‌కి చెందిన చిత్రాడ జోగారావు. ఇతడి పూర్వీకులు జిల్లాకు చెందిన వారైనప్పటికీ... నాలుగు దశాబ్దాలుగా ఇతడు ఒడిశాలోనే స్థిరపడ్డారు. వంశపారంపర్యంగా సంక్రమించిన వృత్తిని తన 12వ ఏటనే అందిపుచ్చుకుని విగ్రహాలకు జీవం ఉట్టిపడేలా తీర్చిదిద్దడంలో కఠోర సాధన చేసి విజయం సాధించారు.

ఎచ్చెర్ల మండలం దోమాం పంచాయతీ కుంచాలకురమయ్యపేట శ్రీ చక్రపురంలో ఫిబ్రవరి 5 నుంచి 17 వరకు మహాయజ్ఞం నిర్వహించనున్నారు. అత్యంత వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో లోకకల్యాణం కోసం చేపట్టే ఈ మహాయజ్ఞం కోసం ప్రత్యేకించి దేవతామూర్తుల విగ్రహాలను మట్టితో తయారు చేస్తున్నారు. ప్రత్యేక ఆకర్శణగా నిలిచే విగ్రహాలను జోగారావు బృందం తయారుచేస్తోంది. నెల రోజులుగా ఇదే పనిలో, ఇక్కడే ఉండి విగ్రహాల తయారీలో నిమగ్నమై ఉన్నారు.


రూపొందుతున్న మట్టి విగ్రహాలు

జోగారావు విశిష్టత

బియ్యం గింజ నుంచి... 72 అడుగుల ఎత్తైన విగ్రహాల తయారీ వరకు జోగారావు తనదైన శైలిలో రూపొందించి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. మహాయజ్ఞానికి 18 అడుగుల శివుడి మట్టి విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. ఉండిలో 72 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని, విజయనగరంలో షోడశ గణపతులు, కోరాపుట్‌లో జగన్నాథ మందిరం తయారీతో పాటు ఇత్తడి తలుపులు, మకరతోరణాలు, ఆభరణాలు తదితరాలు తయారు చేయడంలో జోగారావు నేర్పరి. శ్రీకాకుళం పీఎన్ కాలనీలో షోడశగణపతుల ఆలయంలో జోగారావు తనదైన నైపుణ్యాన్ని ప్రదర్శించి విగ్రహాలకు ఊపిరిపోశారు. తాత నర్శింహులు, తండ్రి కామలింగం నుంచి తెలుసుకున్న విద్యకు మరింత నైపుణ్యాన్ని జోడించి జోగారావు విగ్రహాల తయారీలో ఔరా అన్పించుకుంటున్నారు. ఇతడి కుమారుడు కార్తీక్ కూడా తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటూ సాగుతున్నాడు. బీడీఎస్ చదివిన కార్తీక్ విగ్రహాల తయారీపై దృష్టిసారించడం విశేషం.


హాబీగా సాగుతున్నా



దేవతామూర్తుల విగ్రహాలను తయారు చేయడం ఆనందంగా ఉంది. మొదట హాబీగా నేర్చుకున్నాను. కోటిశివలింగార్చనకు వివిధ మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నాను. ఈ వృత్తిలో ఆనందం ఉంది.

- చిత్రాడ జోగారావు, శిల్పి

కళపై అభిమానంతోనే



బీడీఎస్ చదువుకున్నాను. విగ్రహాల తయారీలో ఎంతో సంతోషం ఉంది. తండ్రికి చేదోడువాదోడుగా ఉండటంతో పాటు దేవతామూర్తుల విగ్రహాలను తయారుచేయడం ఎంతో సంతృప్తినిస్తోంది. **- చిత్రాడ కార్తీక్**


హరిదాసు


జంగమదేవర

సంకురాత్రి సందడి

టెక్కలి, జనవరి 5

పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలయింది. నెలగంటు పెడితే చాలు హరిదాసులు, జంగమదేవర్లు, నక్కజంగాళ్లు, డూడూ బసవన్నలు గ్రామాల్లో కనిపిస్తుంటారు. హరిలో రంగ హరి అంటూ గంధర్వగానంతో హరిదాసులు, డూడూ బసవన్నలతో గంగిరెడ్ల వారు, హరోం హర అంటూ జంగమదేవర్లు, నక్కజంగాళ్లు కూటి కోసం పాట్లు పడుతుంటారు. వేకువజామున వణికించే చలిలో నక్కజంగాళ్లు గ్రామాల్లో తిరుగుతూ పెద్దలను స్తుతిస్తూ కానుకలు, బియ్యాన్ని స్వీకరి స్తుంటారు. ఇక జంగమదేవర్లు ఇంటింటికీ వెళ్లి పొగడ్తలతోనే కుటుంబాలను సంతృప్తి చేస్తూ ప్రతిఫలాన్ని ఆశిస్తారు.ఇలా ఆయా రకాల కులవృత్తుల వారు పండగ రోజు వరకు గ్రామాల్లో సందడి చేస్తుంటారు. పల్లెల్లో తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాలకు విలువుంది. వాటిపై ఆధారపడేవారికి భృతి దొరుకుతుంది.


డూడూ బసవన్న

What is myopia?

N. Sunilkumar
Senior Faculty



Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. **Define focal length and radius of curvature of a concave lens.**

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. **What are the laws of reflection through curved mirrors?**

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. **Define 'power' of a convex lens. What is its unit?**

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. **What is dispersion? Which composite colour gets relatively more dispersed?**

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. **What is myopia? How can it be corrected?**

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. **What is hypermetropia? How can it be corrected?**


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. **Define critical angle. Explain total internal reflection using a neat diagram.**

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:
When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. **With a neat labelled diagram explain the formation of image in a simple microscope.**

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. **(a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.**
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$\frac{\sin i}{\sin r} =$ constant or $\frac{\sin i}{\sin r} = \mu_{21}$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR
$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)
From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)
from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)
As total deviation δ is external angle in triangle QMR
$\delta = (i - r_1) + (e - r_2)$
$\delta = i + e - A$ ...(iv)
From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e
At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.
When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$
$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$
from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$
The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. **(a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.**
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP}$ or $\frac{B'A'}{BA} = \frac{B'F}{FP}$ ($\because PM = AB$) ...(i)

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP}$ ....(ii)

From Eq.(i) and (ii)

$\frac{B'F}{FP} = \frac{B'P}{BP}$ ....(iii)

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes, $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention
$B'P = -v, FP = -f$ and $BP = -u$

$\frac{-v - (-f)}{-f} = \frac{-v}{-u}$ or $\frac{v}{f} - 1 = \frac{v}{u}$

$\frac{v}{f} = 1 + \frac{v}{u}$ $\therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$

This relation is mirror equation.
Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$m = \frac{h'}{h} = -\frac{v}{u}$ (b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$
from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$

$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15}$ $\therefore v = -7.5cm$
Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.
1. కల్ప ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష బి. సూత్రాలు
3. నిరుక్త సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం ఇ. భవిష్యత్ తరం
ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుజ్ఞుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురుచరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు


42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివజ్రం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఎ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

సోంపేట

బెల్లం ఊట ధ్వంసం

సోంపేట, జనవరి5: సోంపేట ఎక్సైజ్ పరిధి, మందస మండలం సమీపంలోని గోపటూరు, రామారాయి, కొయ్యాడవీధిలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది దాడి చేసి సారా తయారీకి ఉపయోగించే సుమారు 2,800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.



సంక్షిప్తం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

ఇంటర్‌లో రాణిస్తే భవిష్యత్

ఇచ్ఛాపురం, జనవరి5: ఇచ్ఛాపురం బాలుర జూనియర్ కళాశాల 49వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్‌వీ రమణమూర్తి మాట్లాడుతూ, ఇంటర్‌లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కంచిలి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సింహాద్రి, రాజపురం, ఈదుపురం, కవిటి, కొళిగాం, ధర్మపురం, లొద్దపుట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ విశ్వనాథం, ఖగురాజురెడ్డి,అమిత్ బెహరా, శేషగిరిరావు, ధనుంజయరావు, ఎ.రమణరాజు, సుజాత, జనసేన సేవాదళ్ ప్రతినిధి దాసరి రాజు, కాళ్ల శ్రీనివాసరావు, అధ్యాపకుడు సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

క్రమశిక్షణ అవసరం

సోంపేట, జనవరి5: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని, తద్వారా మంచి భవిష్యత్ పొందుతారని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రజనికుమారి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శం

సోంపేట, జనవరి5: సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు ఆదర్శనీయమని యూటీఎఫ్ నాయకులు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో గొనకపాడు పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. సావిత్రిబాయిపూలే సంఘసంస్కర్తగానే కాకుండా మూఢ నమ్మకాలను ఎదురించి స్త్రీ విద్య కోసం ఎంతో పాటుపడ్డారన్నారు. నేటి సమాజంలో మహిళలంతా చదువుకుంటున్నారంటే ఆమె కృషి ఫలితమే అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆర్.సుశీల, ఎల్.బాబూరావు, ఎం.సంతోష్‌కుమార్, జి.శ్రీనివాసరావు, టి.యశోద, ఎస్.జానకిరామయ్య, డి.శంకరరావు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై కదిలిన విద్యార్థి లోకం

» గ్రామాల్లో భారీ ర్యాలీ » వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన » జింకిభద్రలో చెంబుకి శవయాత్ర

కవిటి, జనవరి5: మరుగుదొడ్ల నిర్మాణంతోనే సంపూర్ణ ఆరోగ్యం, స్వచ్ఛాంధ్ర సాధ్యమవుతుందని సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరుబయట మలవిసర్జనతో కలిగే అనార్థలను వివరించారు. చెంబుకు శవయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. స్త్రీల ఆత్మగౌరవం కాపాడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే సేవ అవగాహన ర్యాలీ

ఇచ్ఛాపురం రూరల్, జనవరి5: స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం తిప్పనపుట్టుగలో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర పట్నాయక్ మాట్లాడుతూ, స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జింకిభద్రలో ...

సోంపేట, జనవరి5: జింకిభద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం చెంబుకి శవయాత్ర చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హెచ్‌ఎం బెహరా వేణుగోపాలరావు పర్యవేక్షణలో విద్యార్థులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వ సాయాన్ని వినియోగించుకొని మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. చెంబుకి శవయాత్ర చేసి అనంతరం దహనసంస్కారం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.మాధవరావు, గోవిందరావు, కాంతారావు, సుశీల, ఎంపీటీసీ ప్రతినిధి జె.పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.





కవిటిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ర్యాలీ చేస్తున్న ఈదుపురం విద్యార్థులు

మరుగుదొడ్లు నిర్మించుకోండి

ఇచ్ఛాపురం, జనవరి5: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హరిపురం,బిర్లంగి, కొండపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదనరావు, లెక్చరర్స్ నిత్యానంద పట్నాయిక్, రామకృష్ణ, గణపతిరావు, అచ్చుతరావు, వెంకటరమణ, శంకరరావు, ఈశ్వరరావు, రమణమూర్తి, కృష్ణారావు, స్నేహలత,పూజా భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు. ● స్వర్ణభారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు రథంవీధి, మార్కెట్ జంక్షన్, దాసన్నపేట మీదుగా బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. పురుషోత్తపురం విద్యార్థులు సైతం ర్యాలీచేశారు.







జింకిభద్రలో చెంబుకి దహనసంస్కారం చేస్తున్న విద్యార్థులు, ర్యాలీ చేస్తున్న పురుషోత్తపురం విద్యార్థులు, మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు

ముఖ్యమంత్రి వరాలపై హర్షం

ఇచ్ఛాపురం,జనవరి5: ఇచ్ఛాపురం జన్మభూమి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురం మున్సిపాలిటీపై వరాల జల్లు కురిపించడంపై టీడీపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి రూ.40కోట్లు మంజూరు చేస్తామనడం హర్షనీయమన్నారు. హర్షంవ్యక్తం చేసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కాళ్ల ధర్మారావు, నందికి జాని, యువజన అధ్యక్ష, కార్యదర్శులు చాట్ల లోహిదాస్, జిలానీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి, సూపర్ బజార్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి బుద్దాల నిర్మలారెడ్డి, నర్తు నరేంద్ర, ఇందిర, లీలారాణి, ఎస్.డిల్లీ, పి.తవిటయ్య, కౌన్సిలర్ నాగరాజుపాత్రో, నందిగాం కోటి, కర్రి నాగరాజు, డి.విశ్వనాథంరెడ్డి, సుబాష్, జగన్, గాలి పాపారావు, ఆశి బాలయ్యరెడ్డి, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం

ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ద్విగ్విజయంగా నిర్వహించడంపై టీడీపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు కమిషనర్ పూడి రవిబాబును ఘనంగా సత్కరించారు. శుక్రవారం 9వ వార్డులో కౌన్సిలర్ టి.శ్రీనివాససాహు అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కమిషనర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ధర్మారావు, కార్యదర్శి నందికి జాని, 16వ వార్డు కౌన్సిలర్ నాగరాజు పాత్రో, చాట్ల లోహిదాస్ పాల్గొన్నారు.



కమిషనర్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

చంద్రన్న బీమా పంపిణీ

కంచిలి, జనవరి5: మండలంలోని జాడుపుడి, ఎక్కల, రేఖాదేవిపురంలో లబ్ధిదారులకు శుక్రవారం చంద్రన్న బీమా అందజేశారు. ఆయా గ్రామాలకు చెందిన బి.దమయంతి, గురుమూర్తి, దుర్యోధన మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా ద్వారా తక్షణ సాయం రూ.5వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో బీమా మిత్ర శ్రీదేవి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్, జనవరి5: చంద్రన్న బీమా పేదలపాలిట వరంలాంటిదని ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవురెడ్డి అన్నారు. లొద్దపుట్టిలో ఈనెల 1న నూర్పు యంత్రం బోల్తాపడి ఘటనలో మృతిచెందిన కె.తులసమ్మ కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా ద్వారా తక్షణ సాయం రూ.5వేలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో డి.కామేశ్వరరావు, దేవరాజు, పి.మోహననరావు, తులసయ్య, పి.దాలయ్య, పరశురాం భీమామిత్ర పద్మ, సీఎఫ్ సుధ పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యుడు లింగరాజు వితరణ



లొద్దపుట్టిలో నూర్పు యంత్రం బోల్తాపడి ముగ్గురు మహిళలు మృతి చెందిన విషయం తెలిసిందే. వీరిలో తిప్పన కూర్మమ్మ, దక్కత జానకమ్మకు చంద్రన్న బీమా వర్తించకపోవడంతో జడ్పీటీసీ సభ్యుడు లింగరాజు వీరి కుటుంబాలకు రూ.5వేల చొప్పున అందజేశారు

ఎన్‌ఎస్‌ఎస్ సేవలు విస్తరిస్తాం

సోంపేట, జనవరి5: కళాశాల విద్యార్థులతో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బారువ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం బారువ కుమ్మరిపేటలో ఎన్‌ఎస్‌ఎస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యే బెందాళం అశోక్





సోంపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్, శిలగాంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, సహలాలపుట్టుగలో జన్మభూమి నిర్వహిస్తున్న అధికారులు

సోంపేట, జనవరి5: ప్రజల సమస్యలు పరిష్కరించి వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని తాళ్లభద్ర, సిరిమామిడి పంచాయతీల్లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి సరుకులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్, ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, తహసీల్దార్ గోపాలరత్నం పాల్గొన్నారు. అలాగే ఎంజీపురం, సుంకిడి పంచాయతీల్లో ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. తాళ్లభద్రలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి సర్పంచ్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

నేరుగా సమస్యల పరిష్కారం

కవిటి రూరల్, జనవరి5: ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని జడ్పీటీసీ సభ్యుడు బెందాళం రమేష్ అన్నారు. శుక్రవారం శిలగాం, సహలాలపుట్టుగలో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ఎంపీడీవో రామకృష్ణారావు, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుందని వారు తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నర్సింగరావు, ఆర్ఐ జీవన్‌కుమార్, వెంకటేశ్వరరావు, నాయకులు బెందాళం ప్రకాష్, సదానంద్ రౌళో, పొందల కృష్ణారావు, ఎస్.వి.రమణ చిన్నాబాబు, భీమారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బెలగాం, లండారిపుట్టుగలో..

కవిటి, జనవరి5: జన్మభూమి గ్రామ సభలను బెలగాం, లండారిపుట్టుగలో శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.రామకృష్ణారావు తెలిపారు. అధికారులు తప్పనిసరిగా పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

ఇచ్ఛాపురం రూరల్, జనవరి5: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ దక్కత ఢిల్లీరావు అన్నారు. శుక్రవారం కొలిగాం, బొడ్డబడ, అరకపద్ర, టి.బరంపరంలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాల్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. అనంతరం సమస్యలపై ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవురెడ్డి, ఎంపీడీవో హెచ్.సత్యం, ఎంఈవో కె.అప్పారావు, ఏవో బి.నరసింహామూర్తి, ఉపతహసీల్దార్ మురళీకృష్ణ, డీటీ ఎం.గణపతి, ఏపీఎం టి.సూర్యనారాయణ, ఏపీవో ఎస్.ప్రమీల, ఏఈ రవిశంకర్, అంగన్‌వాడీ పీవో నాగలక్ష్మి, రాష్ట్రపరిశీలకులు కూన సూర్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

ఇచ్ఛాపురం, జనవరి5: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి- మా ఊరు కార్య క్రమం చక్కని వేదిక అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు అన్నారు. శుక్రవారం 8,9 వార్డుల్లో కౌన్సిలర్లు పల్లంటి తారకేశ్వరి టి. శ్రీనివాస సాహు అధ్యక్షతన జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. 8వ వార్డు ఇన్‌చార్జి పి.మధుమూర్తి మాట్లాడుతూ, కాళీకాగుడి పక్కన రోడ్డు నిర్మించాలని గత రెండేళ్లుగా జన్మభూమి కార్యక్రమాల్లో వినతిపత్రాలు అందిస్తున్నా ఎందుకు పనులు చేపట్టడం లేదని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించామని, త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని ఏఈ ఇమ్మాన్యుయల్ తెలిపారు. అలాగే, కొండివీధి, మంగళవారంపేట రహదారుల పనులు వెంటనే ప్రారంభించాలని మధుమూర్తి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, టీడీపీ నాయకులు నందికి జాని, బుద్దాల నిర్మలారెడ్డి, ఇందిర, పీవీ ప్రసాద్, నాగరాజుపాత్రో, ఎన్.కోటి, పి.కోటి, బి.కృష్ణయ్య, శ్రీను, ధర్మా, సుభాష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా గ్రామసభలు

ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని జన్మభూమి కార్యక్రమ ప్రత్యేక అధికారి డాక్టర్ కూన సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు అర్హులకు అందిస్తున్నట్టు చెప్పారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

కంచిలి, జనవరి5: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని నోడల్ అధికారి కె.సూర్యనారాయణ అన్నారు. ముండల, పోలేరు, డిజిపురం, భైరిపురం పంచాయతీల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కె.సత్యారావు, ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి, జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.రామారావు, బి.కామేష్ రెడ్డి, ఎం.ఎం.పట్నాయిక్, ఇప్పిలి కృష్ణారావు, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.





బొడ్డబడలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, 8వ వార్డు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ధర్మారావు, కంచిలి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాస్వామ్య విలువలకు తూట్లు

కవిటి, జనవరి5: టీడీపీ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్నారని వైసీపీ నియోజక వర్గ సమన్వయకర్త నర్తు రామారావు విమర్శించారు. కవిటిలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇచ్ఛాపురం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి స్థానిక నాయకులు బెంతుఒరియా సమస్య తీసుకెళ్లకపోవడం శోచనీయమన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కుటుంబ సభ్యులతో ఉన్న బెంతుఒరియా నేతలు శ్యాంపురియా, రజనీకుమార్ దొళాయిలను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఎమ్మెల్యే అశోక్ కనీసం సమస్యలను ప్రస్తావించక పోవడం బెంతుఒరియాలను విస్మరించడమేనని చెప్పారు. వైసీపీ నాయకులు పి.నేతాజీ, బి.జయప్రకాష్, శ్యామ్‌పురియా, రజనీకుమార్, దేవరాజ్ సాహు, కె.ప్రకాష్, బి.భాస్కర్ వై.బాస్కర్, వై.నీలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోంపేట, జనవరి5: మత్స్యకారులకు ఎస్టీల్లో చేర్చుతామని, ఎమ్మెల్సీ ఇప్పిస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ హామీలను మరిచారని జడ్పీటీసీ మాజీ సభ్యుడు డాక్టర్ ఎన్.దాసు ఆరోపించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.



మాట్లాడుతున్న నర్తు రామారావు

సంక్షిప్తం



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం, జనవరి 5: ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'వివేకానంద విజయ రహస్యాలు' అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో నాలుగు మండలాల నుంచి 30మంది విధ్యార్థులు పాల్గొన్నారు. వివేకానందుడి జయంతినాడు బహుమతులు అందిస్తామని హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాలబ్రహ్మానంద సరస్వతి తెలిపారు. కార్యక్రమంలో సభ్యుడు మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుకు బెల్టులు అందిస్తున్న దృశ్యం

బెల్టులు, టైలు పంపిణీ

ఇచ్ఛాపురం, జనవరి5: బెల్లుపడ కాలనీ ప్రాథమిక పాఠశాలకు చెందిన 82 మంది విద్యార్థుకు ఐడెంటీ కార్డులు, బెల్టులు, టైలు శుక్రవారం అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్, కుమారుడు సాయి వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిలక సంతు, 23వ వార్డు కౌన్సిలర్ పార్వతీశం, పాఠశాలల కోఆర్డినేటర్ రాజగోపాలం, ఉపాధ్యాయులు శంకరావు, సత్యవతి పాల్గొన్నారు.

తల్లిదండ్రులు సహకరిస్తే ఉత్తమ విద్య అందిస్తాం

ఇచ్ఛాపురం, జనవరి5: విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు అన్నివిధాల తమకు సహకరించాలని బెల్లుపడ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధనుంజయరావు పిల్లల తల్లిదండ్రులను కోరారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ, పిల్లలను ప్రతి రోజూ పాఠశాలకు పంపించాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు వారికి అర్థం అవుతున్నాయో? లేదో అడిగి తెలుసుకోవాలన్నారు. పాఠశాలలో చెప్పిన పాఠాలను ఇంటి వద్ద పిల్లలతో చదివించాలన్నారు. తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రగతి , మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల నిధులు వంటి అంశాలపై చర్చించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కస్తూ'ర్బాబోయ్'!

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీంతో కొందరు తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లిపోతున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ జి.సిగడాం కస్తూర్బా బాలికా విద్యాలయమే. ఇక్కడి ప్రత్యేక అధికారిణి, ఏఎన్ ఎం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడారు. నాలుగు రోజుల కిందట కలు షిత ఆహారం తిని విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయాన్ని గోప్యంగా ఉంచారు. కొందరు తల్లిదండ్రులు ఈ విషయాన్ని తెలుసుకుని తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లిపోవడంతో ఈ సమాచారం ఉన్నతాధికారులకు చేరింది. ఎట్టకేలకు అస్వస్థ తకు గురైన విద్యార్థులను శుక్రవారం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచినందుకు గాను ఎస్‌వో, ఏఎన్‌ఎంపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. వివరాల్లోకి వెళితే...

జి.సిగడాం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నాలుగు రోజుల కిందట కలుషిత ఆహారం తిని... 31 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన కొద్ది సేపటికే విద్యార్థినులు ఎల్.ఉషారాణి, లావణ్య, ఢిల్లేశ్వరి, మౌనిక, భార్గవి, శ్రీదేవి, అక్షిత, కె.లక్ష్మి, ఎన్.భార్గవి, పి.పావని, ఆర్‌కే శాంతి తదితరులు కడుపు నొప్పితో బాధపడ్డారు. ఈ విషయాన్ని తోటి విద్యార్థినులతో పాటు ప్రత్యేకాధికారిణి (ఎస్.వో) శిరీష, ఏఎన్‌ఎం కుమారి అత్యంత గోప్యంగా ఉంచారు. విషయాన్ని పై అధికారులతో చెప్పకుండా దాచిపెట్టారు. తక్షణమే వారిని ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన ప్రత్యేకాధికారిణి ఏమాత్రం ఖాతరు చేయలేదు. విషయాన్ని ప్రాజెక్ట్ అధికారికి కూడా చెప్పలేదు. తెలిస్తే తన ఉద్యోగానికి ముప్పు వాటిల్లుతుందన్న భయంతో ఏఎన్‌ఎంతో కలిసి గోప్యంగా ఉంచారు. తాత్కాలిక ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేశారు. అయినా పిల్లలకు ఏమాత్రం తగ్గలేదు సరికదా ఆరోగ్యం మరింత క్షీణించింది. మరోపక్క ఇటీవల రాష్ట్రాధికారుల తనిఖీ బృందం కేజీబీవీలకు వచ్చింది. కనీసం వారికి కూడా ఈ విషయం తెలియకుండా గోప్యంగా ఉంచారు.

మారని ఎస్‌వో తీరు

జి.సిగడాం కేజీబీవోలోని ఎస్‌వో పనితీరు బాగోపోవడంతో గతంలో అనేకసార్లు మెమోలు అందుకున్నారు. అయినాసరే పనితీరులో ఏమాత్రం మార్పురాలేదు. విద్యార్థులకు వడ్డించాల్సిన ఆహారంలోనూ ప్రమాణాలు, పరిశుభ్రత పాటించడంలేదు. పిల్లలకు ఇవ్వాల్సిన మోనూలో కోత వేస్తున్నారు. నాలుగు రోజుల కిందట కలుషిత ఆహారం తిని విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటననూ గోప్యంగా ఉంచారు. రెండు రోజుల కిందట ప్రాజెక్ట్ అధికారి ఈ విషయాన్ని గుర్తించారు. కొంత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకుపోవడంతో విషయంపై ఆరా తీశారు. దీంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలుసుకొని ఎస్‌వోను నిలదీశారు. సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహించారు. ఈ విషయాన్ని పీవో సర్వశిక్ష అభియాన్ ఎస్‌పీడీకి వివరించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తక్షణం ప్రత్యేకాధికారిణిని, ఏఎన్‌ఎంను సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కేజీబీవీని తక్షణం సంస్కరించాలని దిగువస్థాయి అధికారులను పీవో ఆదేశించారు.





విద్యార్థినులను పరిశీలిస్తున్న దృశ్యం

పరిసరాలు ఇలా ఉంటే రోగాలు రావా..?

స్థానిక కస్తూర్బా గాంధీబాలికల విద్యాలయంలో పరిసరాల పరిశుభ్రతపై రాష్ట్ర గర్ల్స్ చైల్డ్‌డెవలప్‌మెంట్ అధికారిణి గీత అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కేజీబీవీలో ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రత్యేకాధికారిణి పి.శిరీష విద్యార్థినుల ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తున్నారని మండిపడ్డారు. విద్యాలయంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే.. రోగాలు ఎందు కు రావని దుయ్యబట్టారు. ప్రతి నెలా విద్యార్థినుల ఆరోగ్యంపై దృష్టిసారించాల్సి ఉండగా... ఏం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఆర్‌ఎంఎస్‌ఏ డిప్యూ టీ ఈవో ఆర్.విజయకుమారి, అసిస్టెంట్ జీసీడీవో జి.సత్యవతి తదితరులు ఉన్నారు.

నిరంతరం పర్యవేక్షిస్తాం

పాఠశాలలో కలుషిత వాతావరణం దృష్ట్యా సిబ్బందిని అప్రమత్తం చేశాం. విధుల్లో ఇద్దరిని ఉంచాం. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు ఆ సిబ్బందిని పాఠశాలలో ఉంచుతాం.

-ఎస్.తిరుపతిరావు, డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం

చికిత్స పొందుతున్న విద్యార్థినులు

శుక్రవారం రాత్రి సర్వశిక్ష అభియాన్ పీవో ఎస్.త్రినాథరావు కేజీబీవీని సందర్శించారు. మరోపక్క జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి సనపల తిరుపతిరావు తన బృందాలను కేజీబీవీకి పంపించారు. వైద్యాధికారిణి గౌతమీ ప్రియాంక సిబ్బందితో విద్యాలయానికి చేరుకున్నారు. విద్యార్థినులకు ప్రాథమిక పరీక్ష నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం కొందరు విద్యార్థినులను స్వయంగా తన వాహనంలో స్థానిక పీహెచ్‌సీకి పీవో తరలించారు. శుక్ర వారం రాత్రి 31 మంది వరకూ విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్టు తెలిసింది. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశముందని విద్యార్థినుల తల్లిదండ్రులు పేర్కొంటు న్నారు. బాధితుల ఆరోగ్యం కొంత కుదుటపడటంతో కాస్త ఊపిరిపీల్చు కుంటున్నారు.

నేడు 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాల్లో ప్రారంభంకానున్నాయి. శ్రీకాకుళంలో ఎన్‌టీఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, పలాసలో గాయత్రీ మాన్సన్స్ ఎస్టేట్స్ వద్ద ఈ పోటీలను శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇప్పటికే మైదానాలు సిద్ధం చేశారు. పలాసలో శుక్రవారం గాయత్రి మాన్సన్స్ ఎస్టేట్స్ జీఎం కొర్ల కన్నారావు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కొన్నేళ్లుగా 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఏటా సంక్రాంతికి ముందు రాష్ట్ర స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లాలోని రెండు కేంద్రాల్లో నిర్వహిస్తోన్న ఈ పోటీల్లో ప్రతి కేంద్రంలోనూ ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఈసారి ప్రథమ బహుమతిగా రూ.5వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2వేలు అందజేస్తారు. జిల్లాల వారీగా ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయిలో జరగనున్న ఫైనల్ ముగ్గుల పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.10వేలు, 3వ బహుమతి రూ.5వేలు అందించనున్నారు. శ్రీకాకుళంలో జరిగే ముగ్గుల పోటీలకుగానూ ఎస్ఆర్ షాపింగ్ మాల్, పలాసలో జరిగే పోటీలకు గాయత్రీ మాన్సన్స్ ఎస్టేట్స్ నిర్వాహకులు స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ పోటీలలో మహిళలు మాత్రమే పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి ఉంటుంది. ముగ్గు వేయడానికి అవసరమైన ముగ్గు, రంగులు, పువ్వులు, సామగ్రిని పాల్గొనే వారే తెచ్చుకోవాలి. చుక్కల ముగ్గులే వేయాలి. ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలో చెప్పగలగాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు.

గుండె పగిలిందో.. మనసు చెదిరిందో..!

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. గత నెల 29న రాజాం పట్టణంలోని దివ్యనగర్‌లో కలిపింది శ్రీకాంత్‌నాయుడు అనే యువకుడు తండ్రి సీతంనాయుడు(65) చేతిలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. విజయనగరం జిల్లా తెర్లాం మండలం కునాయవలసకు చెందిన సీతంనాయుడు ఉపాధ్యాయుడిగా పదవీవిరమణ పొందాడు. రాజాం పట్టణంలో కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. స్వగ్రామంలో ఆస్తి విక్రయాల్లో కొడుకు, భార్యతో సీతంనాయుడుకు వివాదం నడిచింది. దీంతో తీవ్ర ఆగ్రహంతో కొడుకు శ్రీకాంత్‌నాయుడుపై దాడిచేసి హతమార్చాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు జనవరి 1న నిందితుడు సీతంనాయుడును అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో పాలకొండ సబ్‌జైలుకు తరలించారు. అప్పటి నుంచి సీతంనాయుడు ముభావంతో ఉండేవాడని...గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందాడని జైలు సూపరింటిండెంట్ వి.వెంకటరమణ తెలిపారు. తీవ్ర అపస్మారకస్థితిలో ఉండగా ఆస్పత్రికి తరలించేలోగా కన్నుమూసినట్టు ఆయన చెబుతున్నారు. సమాచారమందుకున్న జైలుశాఖ డీఎస్పీ వీరన్న శుక్రవారం సబ్ జైలును సందర్శించి సీతంనాయుడు మృతిపై ఆరా తీశారు. శుక్రవారం మధ్యాహ్నం మృతుడు భార్య సరోజిని, బావమరిది సింహాచలంలు మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు.



ఆసుపత్రి వద్ద విచారణ నిమిత్తం హాజరైన అధికారులు

జూడీషియల్ విచారణ ...

రిమాండ్ ఖైదీ కలిపింది సీతంనాయుడు మృతిపై శుక్రవారం జూడీషియల్ విచారణ చేపట్టారు. పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, డీఎస్పీ స్వరూపరాణి, ఆర్డీవో ఆర్.గున్నయ్యలు అన్ని విషయాలపై ఆరాతీశారు. జైలుకు వచ్చిన నాటి నుంచి మృతుడి ప్రవర్తన, ఆరోగ్యపరమైన సమస్యలు తదితర వాటిపై జైలు సూపరింటిండెంట్ వెంకటరమణను అడిగితెలుసుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టమ్ నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడు ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చన్న అనుమానాలు వైద్యులు వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదికలో నిజాలు నిగ్గుతేలనున్నాయి.



నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- లైట్అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.


- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెఱ్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.


జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________

దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

నీడలు గుర్తించండి



భావితరాలకు ఆధ్యాత్మికతను అందివ్వండి!

▸▸ కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి



మహాయజ్ఞం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి

దోమాం(ఎచ్చెర్ల), జనవరి 5: భావితరాలకు ఆధ్యాత్మిక చింతన అందించాల్సిన అవసరం నేటితరంపై ఉందని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. దోమాం పంచాయతీ కుంచాల కురమయ్యపేట శ్రీచక్రపురంలో వచ్చేనెలలో నిర్వహించనున్న మహాయజ్ఞం ఏర్పాట్లను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇక్కడ మహాయజ్ఞం నిర్వహించాలనే తలంపు.. మహా సంకల్పమని అన్నారు. కోటి శివలింగ మందిర నిర్మాణంతో ఈ ప్రాంతం మరింత ప్రసిద్ధి చెందుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహాయజ్ఞం ఏర్పాట్లను పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ ఆమెకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు రవీంద్రరాజు, పైడి వేణుగోపాలం, కోటగిరి నారాయణరావు, పూడి తిరుపతిరావు, శవ్వాన ఉమామహేశ్వరి, సంపతిరావు నాగేశ్వరరావు, సువ్వారి వెంకట సన్యాసిరావు, పాతిన గడ్డెయ్య, రెడ్డి నారాయణరావు, పవన్ సాయి, భాగ్యలక్ష్మి, మారుపల్లి రాజు, వావిలపల్లి చంద్రరావు, ఆకెళ్ల సూరిబాబు, సంపతిరావు రమణమూర్తి, మహాయజ్ఞం దేశవ్యాప్త ప్రచార కన్వీనర్ గురుగుబెల్లి లోకనాథం, ట్రస్ట్ సభ్యులు పప్పల రాధాకృష్ణ, పప్పల రమేష్, పైడి చందు, సనపల జగన్నాధం, తమ్మినేని గోవింద్ పాల్గొన్నారు. అంతకుమునుపు ఆమె శ్రీరాజరాజేశ్వరి దేవి, శ్రీచక్రాలు, మహామేరువును దర్శించుకున్నారు.

'బిల్లు ఇవ్వని వర్తకులకు జరిమానా విధిస్తాం..'



మాట్లాడుతున్న రాణీమోహన్

శ్రీకాకుళం సిటీ, జనవరి 5: కొనుగోలుదారులకు బిల్లు ఇవ్వని వర్తకులకు జరిమానా తప్పదని శ్రీకాకుళం సర్కిల్ వాణిజ్య పన్నులశాఖ సహాయ కమిషనర్ జి.రాణీమోహన్ హెచ్చరించారు. శ్రీకాకుళం స్టేట్ ట్యాక్స్ కార్యాలయంలో శుక్రవారం కిరాణా వర్తకులు, రవాణా కంపెనీ యజమానులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిరోజు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి బిల్లులు ఇవ్వని వర్తకుల నుంచి రూ. 20వేల వరకూ జరిమానా విధిస్తామన్నారు. జాయింట్ కమిషనర్ ఎన్.శ్రీనివాసరావు వెబ్ ద్వారా మాట్లాడుతూ.. ప్రతి రవాణా వ్యాపారి తప్పనిసరిగా సరుకుల రవాణాపై వివరాలు పొందుపరుస్తూ ప్రొఫార్మా జతచేయలన్నారు. సమావేశంలో శ్రీకాకుళం వర్తకసంఘం అధ్యక్షుడు కె.హరిగోపాల్, రవాణా వర్తకుల సంఘ ప్రతినిధులు రాము, శ్రీనివాస్, జీఎస్టీ అధికారులు ఈవీ సత్యనారాయణ, కె.ఫల్గుణరావు, డి.నానాజీ, వర్తక సంఘ ప్రతినిధులు, రవాణా ప్రతినిధులున్నారు.

'యూనిట్ల పంపిణీకి తక్షణమే చర్యలు తీసుకోండి'

శ్రీకాకుళం సిటీ, జనవరి 5: వివిధ కార్పొరేషన్ల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్ ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు, బ్యాంకర్లకు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 11వ తేదీనాటికి ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లను సిద్ధం చేయాలన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కేవీ ఆదిత్యలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ జి.రాజారావు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణతో పాటు వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ

29న లక్ష్మీనారాయణల దివ్య కల్యాణ మహోత్సవం

పాతశ్రీకాకుళం, జనవరి 5: శ్రీ రామానుజ సహస్రాబ్ది సందర్భంగా నగరంలోని వైఎస్సార్ మున్సిపల్ కల్యాణ మండపం మైదానంలో ఈ నెల 29న శ్రీరంగరామానుజ జీయర్‌స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ దివ్యకల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు శ్రీరామానుజ పీఠం సభ్యులు కేవీ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భగవద్రామానజుల వారికి పంచామృతాభిషేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. స్వామివారి సంకల్పం చెప్పించుకున్నవారు సంప్రదాయ దుస్తుల్లో హాజరుకావాలన్నారు. ప్రాంగణానికి వచ్చేవారు నుదుటున బొట్టు లేదా తిలకం ధరించాలన్నారు.

సంక్షిప్తం


స్వాగతం పలుకుతన్న నేతలు

పురందరేశ్వరికి ఘన స్వాగతం

డేఅండ్‌నైట్ జంక్షన్, జనవరి 5: బీజేపీ మహిళా మోర్చ జాతీయ ఇన్‌ఛార్జ్, కేంద్ర మాజీ మంత్రి దగ్గుపాటి పురందేశ్వరికి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. పలాస నియోజకవర్గ పోలింగ్ బూత్ సమ్మేళనానికి విశాఖ నుంచి వాహనంలో వచ్చిన ఆమెకు నగర ముఖ ద్వారం వద్ద నాయకులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి జిల్లా బీజేపీ శ్రేణులతో కలసి పలాస బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలికినవారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, కిషాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు పూడి తిరుపతిరావు, జిల్లాఅధ్యక్షుడు కోటగిరి నారాయణరావు, నగర అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు, దుప్పల రవీంద్రబాబు, సంపతిరావు నాగేశ్వరరావు, ఎస్.వి. రమణమూర్తి, ఎ. మల్లేశ్వరరావు, పాతిన గడ్డెయ్య, భానోజీ తదితరులు ఉన్నారు.


నోటికి గుడ్డకట్టి మత్స్యకారుల నిరసన..

మత్స్యకారుల వినూత్న నిరసన

▸ 27వ రోజుకు రిలే దీక్షలు

కలెక్టరేట్, జనవరి 5: మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఉధృతం చేస్తామని మత్స్యకార సంఘ నాయకులు చింతపల్లి సూర్యానారాయణ, మైలపల్లి ఎర్రన్న అన్నారు. కలెక్టరేట్ వద్ద చేపట్టి రిలే నిరాహారదక్షలు శుక్రవారం నాటికి 26వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉదయం నగరంలో పాతబస్టాండ్ నుంచి దీక్షా శిబిరం వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. మత్స్యకారులు నోటికి నల్లగుడ్డలు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్టీల్లో చేర్చాని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాటి దీక్షలో పొలాకి మండలం గుల్లవానిపేటకు చెందిన మత్స్యకారులు కూర్చొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం. పల్గుణరావు, కె. నర్సింగరావు, ఎం. గురుమూర్తి, ఎం. పోలీసు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల పలకలు..!

▸ ప్రధాన రహదారుల్లో దారుణ పరిస్థితులు


పుణ్యపు వీధిలో దారుణంగా పలకలు


ఏమరపాటుగా ప్రయాణిస్తే ప్రమాదమే..

(పాతశ్రీకాకుళం)
నగరంలో రహదారులను కలుపుతూ ఉన్న కల్వర్టుల మీద ఉన్న పలకలు దారుణంగా తయారయ్యాయి. కొన్నిచోట్ల ధ్వంసమవ్వగా...మరికొన్నిచోట్ల వివిధ పనులకుగాను పలకలు తీసి పూర్తయిన తరువాత వేయడం లేదు. ఫలితంగా వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా పుణ్యపువీధి , మహాలక్ష్మీనగర్ కాలనీ, బలగ, నానుబాలువీధి విజయ దుర్గాలయం సమీపంలో, చిత్రంజన్ వీధి, చేపలవీధి, రెడ్డికవీధి, న్యూకాలనీ, సూర్యమమాల్ జంక్షన్ వద్ద పలుచోట్ల సిమెంట్ పలకలు వేయకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రిపూట సైకిల్ మీద వెళ్లిన వారు, వృద్ధులు, చిన్నపిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్నిచోట్ల పలకలు ఎత్తుగా ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్నిచోట్ల నగరపాలక సిబ్బంది ఎర్రజెండాలు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పలకలు వేయించే ఏర్పాటుచేయాలని నగరవాసులు కోరుతున్నారు.


ఇక్కడ ప్రమాదమని తెలిసేలా ఎర్రజెండా..


పలకలు ధ్వంసమై...చెత్త పేరుకుపోయి

విద్యతోనే సామాజికాభివృద్ధి

పాతశ్రీకాకుళం, జనవరి 5: ప్రతిఒక్కరూ చదువుకోవాలని... చదువుతోనే సమాజిక మార్పు సాధ్యమని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబూరావు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యాముఖ చిత్రం అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రిన్సిపాల్ బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని... వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాసంబంధిత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలు లభిస్తున్నాయన్నారు. దీనికోసం ప్రభుత్వం కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బాబూరావు

ఆర్థిక చేయూతనందిస్తోందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లచ్చన్న, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ఎస్ఎన్ స్వామి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ప్రదీప్, భాస్కరరావు, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ వై.పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోండి

▸ కలెక్టర్ ధనంజయరెడ్డి

శ్రీకాకుళం సిటీ, జనవరి 5: ప్రతిఒక్కరూ స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద 155వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో జాతీయ యువజన వారోత్సవాల నిర్వహణ కమిటీ సారథ్యంలో శుక్రవారం వివేక భేరీ వార్షిక క్యాలెండర్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురంగి మోహనరావు, నటుకుల మోహన్, జామి భీమశంకరరావు, మందపల్లి రామకృష్ణారావు, గురువు మురళీమోహనరావు తదితరులు పాల్గొన్నారు.


కేలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

సమ్మెకు కార్మికులు సిద్ధంకండి

ఈయూ కార్యదర్శి కృష్ణమూర్తి

శ్రీకాకుళం సిటీ, జనవరి 5 : ఈ నెల 12 నుంచి ఆర్టీసీ ఎన్ఈసీ రీజియన్‌లో 9 డిపోల్లో సమ్మె చేపట్టనున్నట్టు ఎంప్లాయిస్ యూనియన్ నెక్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి బాసూరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 29 న జరిగిన చలో ఆర్ఎం కార్యాలయంలో భాగంగా ఎన్ఈసీ రీజియన్ పరిధిలో 32 డిమాండ్లుతో సమ్మె నోటీసు ఇచ్చామని గుర్తుచేశారు. అయినా ఎన్ఈసీ రీజనల్ మేనేజర్ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపని కారణంగా ఈ నెల 12న నుంచి ఎన్ఈసీ రీజయన్ గల కార్మికులు అంతా సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్ఈసీ రజీయన్ ముఖ్య సలహాదారు కొర్లాం గనేశ్వరరావు, గౌరవాధ్యక్షులు పాద సీతారామశర్మ , శ్రీకాకుళం డివిజన్ కార్యదర్శి కె. శంకరరావు(సుమన్) మాట్లాడుతూ డబుల్ డ్యూటీ చేసిన కార్మికులకు డబుల్ వేజేస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నాన్‌స్టాప్, ఓఎంఎస్ సర్వీసులకి బ్యాకింగ్ నిమిత్తం కండక్టరు ఇవ్వాలని... డీసీఐటీ-3 ప్రమోషన్లు సెక్షన్ ప్రకారం నియమించాలని కోరారు. కాలం చెల్లిన 280 బస్సు సర్వీసులకు టైమింగ్ మార్చాలని, మహిళా ఉద్యోగులకు ప్రతీనెల 3 దినాలు సెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీఆర్ గోపాల్, ఎంఎస్ రావు, పీపీ రాజు, ఎస్. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

సంక్రాంతి శోభ వెల్లివిరియాలి

పాతశ్రీకాకుళం, జనవరి 5: సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకోవాలని టీటీడీ ధర్మప్రచారక్ , సమరత సేవా ఫౌండేషన్ శ్రీకాకుళం , విజయనగరం కన్వీనర్ ఎల్ఎస్ఎన్ మూర్తి సూచించారు. టీటీడీ ధర్మప్రచారక్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, గోపూజలు, ముగ్గుల పోటీలు ,సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు చెప్పారు. నగరంలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో సమరతాసేవా ఫౌండేషన్ జాగృత మహిళామణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మప్రచారక్ ప్రతినిధి


సమావేశానికి హాజరైన ప్రతినిధులు

బరాటం కామేశ్వరరావు మాట్లాడుతూ మన సాంప్రదాయాలను మరిచిపోకుండా ప్రతి ఒక్కరూ పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పీటీవీ జగన్నాథరావు, ఎన్.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9160373883కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఆలోచింపజేసిన నాటిక

గడిముడిదాం(రాజాంఅర్బన్), జనవరి 5: గడిముడిదాం ప్రా థమికోన్నత పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు ప్రద ర్శించిన 'అక్షర మాంత్రికుడు- జైతున్సు' నాటిక ఆలోచింప జేసింది. విద్యా ఆవశ్యకతను వివరించే ఈ నాటికలో విద్యార్థులు హావభావాలు ముచ్చటగొలిపాయి. అనంతరం మరుగుదొడ్ల ఆవశ్యకతపై హెచ్‌ఎం ఎం.సత్యనారాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు.



నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు →

సంక్షిప్తం

ఆకట్టుకున్న ప్రదర్శనలు

రేగిడి, జనవరి 5: రేగిడి రమా స త్యనారాయణ స్వామి ప్రాంగణంలో ప్రత్యేక అవసరాల పిల్లలు తయారుచే సిన పలు రకాల వస్తువులను శుక్రవారం జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకుడు, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం పరిశీలించారు. అంధ, బధిర, శారీరక అవయవాల లోపాలున్న పిల్లలు, మతిస్థి మితం లేని చిన్నారులు తయారుచేసిన వస్తువులు, వేసిన చిత్రాలు ఆకట్టుకు న్నాయి. ఐఈఆర్టీ ఉపాధ్యాయురాలు యు.మహేశ్వరి విధి వంచిత చిన్నారు లకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందించారు. ఇటీవల సావిత్రీబాయి పూలే అవార్డు స్వీకరించిన మహేశ్వరిని ఆయన అభినందించారు.

9న క్విజ్ పోటీలు

కీసర (భామిని), జనవరి 5: కీసర మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈనెల 9న క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు హెచ్‌ఎం ఈశ్వరరావు తెలిపారు. సమరసత ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ క్విజ్ పోటీ నిర్వ హిస్తున్నట్టు చెప్పారు. 6 నుంచి 8 తర గతుల వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈనెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

29న లక్ష్మీనారాయణల దివ్య కల్యాణ మహోత్సవం

పాత్రశ్రీకాకుళం, జనవరి 5: శ్రీ రామానుజ సహస్రాబ్ది సందర్భంగా నగరంలోని వైఎస్సార్ మున్సిపల్ కల్యాణ మండపం మైదానంలో ఈ నెల 29న శ్రీరంగరామానుజ జీయర్‌స్వామి ఆధ్వ ర్యంలో లక్ష్మీనారాయణ దివ్యకల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు శ్రీరామానుజ పీఠం సభ్యులు కేవీ చక్ర వర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కా ర్యక్రమంలో భగవద్రామానుజుల వారికి పంచామృతాభిషేక పూజలు నిర్వహిస్తా మని తెలిపారు. స్వామివారి సంకల్పం చెప్పించుకున్నవారు సంప్రదాయ దుస్తు ల్లో హాజరుకావాలన్నారు. ప్రాంగణానికి వచ్చేవారు నుదుటున బొట్టు లేదా తిలకం ధరించాలన్నారు.

సంక్రాంతి శోభ వెల్లివిరియాలి

పాత్రశ్రీకాకుళం, జనవరి 5: సంక్రాంతి సంబరాలు మనంగా జరుపు కోవాలని టీటీడీ ధర్మప్రచారక్ , సమరత సేవా ఫౌండేషన్ శ్రీకాకుళం , విజయన గరం కన్వీనర్ ఎల్ఎస్ఎన్ మూర్తి సూ చించారు. టీటీడీ ధర్మప్రచారక్ ఆధ్వర్యం లో సంక్రాంతి సంబరాలు, గోపూజలు, ముగ్గుల పోటీలు ,సాంస్కృతిక ప్రదర్శన లు నిర్వహించనున్నట్టు చెప్పారు. నగ రంలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో సమరతాసేవా ఫౌండేషన్ జాగృత మహిళామండలి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మప్రచా రక్ ప్రతినిధి బరాటం కామేశ్వరరావు మాట్లాడుతూ మన సాంప్రదాయాలను మరిచిపోకుండా ప్రతి ఒక్కరూ పండుగ లను ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పీటీవీ జగన్నాధరావు, ఎన్.సన్యాసిరావు పాల్గొన్నారు.

కానరాని సేంద్రియ ఎరువుల తయారీ!

- తొట్టెలు నిర్మించి వదిలేశారు..
- భూసారం పెంచే అవకాశం శూన్యం
- అధికారుల నిర్లక్ష్యమేనంటున్న రైతులు
- ఇదీ వర్మీ కంపోస్టు యూనిట్ల తీరు

వర్మీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటు ద్వారా సేంద్రియ ఎరువులను తయా రు చేసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యం.. రసా యనాల వల్ల భూసారం తగ్గుతుం డడంతో దీని శాతాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతిలో పంటల సాగు చేసేందుకు ఉద్దేశించిన వర్మీ కంపోస్టు లక్ష్యా లకు అధికారులు తూట్లు పెడుతున్నారన్న వాదనలు వినిపి స్తున్నాయి.. క్షేత్రస్థాయిలో తొట్టెలను నిర్మించి ఆ తరు వాత వాటి సంగతే మరిచిపోయారు.. దీంతో ప్రభుత్వ ఆశయానికి గండి పడగా క్షేత్రస్థాయిలో వాటి ఫలాలు రైతులకు అందడం లేదు.. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

(పాలకొండ రూరల్)

మండలంలో సుమారు 50 వర్మీ కంపోస్టు యూనిట్లను గతంలోనే ప్రభుత్వం మంజూ రు చేసింది.. ఉపాధి హామీ-వెలుగు శాఖల ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేప ట్టారు.. గ్రామాల్లో వర్మీ కంపోస్టు తొట్ల నిర్మాణానికి రూ.21.50 వేల నిధులను కేటాయించింది.. వీటిని సక్రమంగా వినియోగిస్తే పంటలకు అవసరమైన సేంద్రి య ఎరువులను తయారు చేసే అవకాశం ఉంది.. అయితే క్షేత్రస్థాయిలో తొట్టెల నిర్మా ణం చేపట్టిన అధికారులు ఆ తరువాత వాటిలో గెత్తం, పేడ, ఇతర వ్యర్థాలతో పాటు వాన పాములను వేయాల్సి ఉంటుంది.. వాన పాములను వెలుగు శాఖ అందించాల్సి ఉం డగా ఆ దిశగా తదుపరి చర్యలు లేక పోవడంతో లక్ష్యం నీరుగారి పోతోం దని రైతులు వాపోతున్నారు.. అలాగే ఎటువంటి అవగాహన కలి గించలేదు.. దీంతో తొ ట్టెలు నిరుపయోగంగా త యార వుతున్నాయి.. నియో జకవర్గంలో పాలకొండ మం డలంలో 500 యూనిట్లు మంజూరు కాగా ఇప్పటికి 497 వర్మీకంపోస్టు యూనిట్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదా రులకు బిల్లులు చెల్లించారు. అ యితే వీటిలో 31 యూనిట్లు మాత్ర మే వినియోగిస్తున్నారు. సీతం పేటలో 371 మంజూరు కాగా 17 నిర్మాణాలు పూర్తి కాగా 28 వివిధ దశల్లో ఉన్నాయి. భామినిలో 699 మంజూరు చేయగా ఇప్పటి వరకు 28 పూర్తయ్యాయి. 132 వివిధ దశల్లో నిర్మాణం లో ఉన్నాయి.

వీరఘట్టంలో 682 మంజూరు కాగా 68 నిర్మాణాలు చేపట్టారు. 209 వివిధ దశల్లో ఉన్నాయి. అయితే వీటి పై అవగా హన ఉన్న రైతులు కొన్నింటిని సక్రమంగా వినియోగించుకుంటుండగా మిగిలినవి నిరు పయోగంగా ఉన్నాయి.. ఇప్పటి కైనా అధికా రులు స్పందించి తగు చర్యలు తీసుకోవా లని పలువురు రైతులు కోరుతున్నారు.



వినియోగంలో లేని వర్మీ కంపోస్టు తొట్టె

వానపాములు సరఫరా చేయాలి



యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నా వాన పాములు లేకపోవడంతో వినియోగం లో లేదు. దీనివల్ల ఎరువు సక్రమంగా తయార వడం లేదు. వానపాములను అధికారులు అందిం చి నట్టయితే సేంద్రియ ఎరువులను తయా రుచేసుకునే అవకాశం ఉంది.

-ఎ.తవిటినాయుడు, రైతు, కొండాపురం

అధిక ఆదాయం వస్తోంది..



గ్రామంలో సేంద్రియ ఎరువులను తయారీకి వీ లుగా వర్మీ కంపోస్టు యూ నిట్‌ను ఏర్పాటు చేశాను. తయారైన సేంద్రియ ఎరు వులను పంటలకు వినియోగిస్తున్నాను. భూ సారం పెరగడంతోపాటు ఆదాయం వస్తోం ది. వాన పాములను సరఫరా చేయాలి.

-టి.నాగరత్నం, గొట్టమంగళాపురం

అవగాహన కల్పిస్తున్నాం



మండలంలో వర్మీ కం పోస్టు యూనిట్ల ఏర్పాటు, ఎరువు తయారీపై రైతు లకు అవగాహన కల్పిస్తు న్నాం. ఇప్పటి వరకు 497 యూనిట్లను ఏర్పాటు చేశాం. ఈ యూని ట్ల ద్వారా సేంద్రియ ఎరువులను వినియోగిం చుకోవచ్చు. వానపాములు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

-ఆర్.సాగర్, ఏపీవో

విద్యార్థులకు పోటీలు

మునకలవలస(రేగిడి), జనవరి 5: మునకలవలస ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు హెచ్‌ఎం జి.త్రినాథ తెలిపారు. రాజాం జీఎంఆర్ ఐటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కేవీఎస్ ప్రసాద్, వీపీవో బి. ఆదినారాయణ పోటీలు పరిశీలించారు. జన్మభూమి-మాఊరు కార్యక్ర మంలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు 8న బహుమతి ప్రదానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, ఆర్.మురళి, డి.సత్యనారాయణ, సీహెచ్ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

వీరఘట్టం: 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం స్థానిక డిగ్రీ కళాశాల దత్తత గ్రామమైన జె.గోపాలపురంలో విద్యా ర్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు తొక్కుడు బిళ్ల, చెస్ పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అక్ష రాస్యత సర్వే చేపట్టి 59 శాతం అక్షరాస్యులైనట్టు గుర్తించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వారాడ జనార్దననాయుడు, జన్మభూమి కోఆర్డినేటర్ రామయ్య, అధ్యాపకులు స్వామినాయుడు, అశోక్‌కుమార్, మల్లేశ్వరరావు, శివ, రమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు తొక్కుడు బిళ్ల పోటీ ప్రదర్శన

పాలకొండ రూరల్: స్థానిక వివేకానంద స్కూల్‌లో విద్యార్థులకు శుక్ర వారం క్రీడా పోటీలు నిర్వహించారు. భారత్ స్వాభిమాన్ ట్రస్టు వార్షికోత్సవం సందర్భంగా ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు కె.జనార్దనరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సీహెచ్ రామారావు, ప్రసాదరావు, గౌరీనాథ్, ప్రదీప్, గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల వినూత్న నిరసన

- 27వ రోజుకు రిలే దీక్షలు



నోటికి రిబ్బన్ కట్టి మత్స్యకారుల నిరసన

కలెక్టరేట్, జనవరి 5: మత్స్యకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఉధృతం చేస్తామని మత్స్యకార సంఘ నాయకులు చింతపల్లి సూర్యానారాయణ, మైలపల్లి ఎర్రన్న అన్నారు. కలెక్టరేట్ వద్ద చేపట్టి రిలే నిరాహారదక్షలు శుక్రవారం నాటికి 26వ రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా ఉదయం నగరంలో పాతబస్టాండ్ నుంచి దీక్షా శిబిరం వరకూ నిరసన ర్యాలీ నిర్వ హించారు.

మత్స్యకారులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మత్స్యకా రుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం తగ దని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్టీ ల్లో చేర్చాని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాటి దీక్షల్లో పోలాకి మండలం గుల్లవానిపేటకు చెందిన మత్స్య కారులు కూర్చొ న్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం.వల్లుణరావు, కె. నర్సింగరావు, ఎం.గురుమూర్తి, ఎం. పోలీసు తదితరులు పాల్గొన్నారు.

బూరాడ దళిత వాడలో దాహం.. దాహం

బూరాడ(రేగిడి), జనవరి 5: బూరాడ దళిత వాడలో తాగునీరు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ 90 కుటుంబాలు నివాసం ఉండగా వీధుల్లో కొళా యిలున్నా నీటి సరఫరా కావడం లేదని, దీంతో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదని వార్డు సభ్యులు కేత అప్పమ్మ, బూరగాన ఆనందరావు, కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరా విషయంలో సర్పంచ్‌ను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వడం లేదని వారు తెలిపారు. పలు పర్యాయాలు జన్మ భూమి-మాఊరు కార్యక్రమంలో తాగునీటి సమ స్యపై ఫిర్యాదు చేసినా అధికారులు కూడా చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. దీంతో బొడ్డవలస వద్ద ఉన్న నాగావళి పైలెట్ ప్రాజెక్టు నుంచి విజయనగరం వెళ్లే తాగునీటి పథకం పైప్‌లైన్ లీకుల నుంచి వస్తున్న నీటినే తాగాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని తాగునీటి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.



కొళాయి వద్ద పెరిగిన తుప్పలు



తాగునీటి కోసం పాట్లు..

టెక్కలి

'సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి'

టెక్కలి, జనవరి 5: ఈనెల 24, 25 తేదీల్లో నరసన్నపేటలో జరిగే సీపీఐ 23వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ టెక్కలి నియోజకవర్గ కార్యదర్శి జయసింహ, సహాయ కార్యదర్శి సామ కృష్ణారావు కోరారు. శుక్రవారం వారు ఈ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యడ్ల గోపి, అనపాన షణ్ముఖరావు, ఇల్లా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

సంక్షిప్తం



మాట్లాడుతున్న బాలకృష్ణ

'పోటీతత్వం ముఖ్యం'

భీంపురం(టెక్కలి), జనవరి 5: విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలంటే పాఠ్యాంశాలపై పట్టు సంపాదించాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు సిహెచ్.బాలకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన భీంపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు నైపుణ్యాభివృద్ధి, పదో తరగతి పరీక్ష ల్లో ఉత్తీర్ణతపై అవగాహన కలిగించారు. పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, పరీక్ష పేపరు తీరుతెన్నులు వివరించి ప్రశ్నలను అవగాహన చేసుకొని ముందుగా ఏవైతే తెలుసుంటాయో వాటినే బాగా రాయాలని చెప్పారు. పోటీతత్వంతోనే విద్య అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పాడ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

'చేపల పెంపకంతో లాభాలు మెండు'

మరువాడ(సంతబొమ్మాళి), జనవరి 5: చేపల పెంపకంతో లాభాలు సాధించవచ్చునని జిల్లా మత్స్యశాఖ డీడీ వి.వి.కృష్ణమూర్తి చెప్పారు. ఎస్‌డీపీ నిధులతో మరువాడ, సంతబొమ్మాళిలో 20-25 సైజు చేపలను వేసి 60 రోజులు కావడంతో శుక్రవారం వాటిని మత్స్యశాఖ అధికారులు పరిశీలించారు. 60 రోజులకు ఫింగర్‌లింగ్ సైజ్ చేప పిల్లలు 90 నుంచి 100 ఎంఎం సైజుకు చేరుకున్నాయి. వీటిని ఉమిలాడ చెరువుల్లో కలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ భీమారావు, ఎంపీడీవో ఎం.ప్రభావతి పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

పట్టుపురం(కోటబొమ్మాళి), జనవరి 5: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ పలు ఉద్యోగ సంఘాలు శుక్రవారం పట్టుపురంలో జరిగిన జన్మభూమిలో మండల ప్రత్యేకాధికారి కె.శ్రీదేవి, ఎంపీడీవో ఎం.రేణుకకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ వలన సగటు ఉద్యోగికి భవిష్యత్‌లో కలిగే దుస్థితిని, కుటుంబ పరిస్థితులను వివరించి వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

'శౌచాలయాలు ఉన్న గ్రామాలకే నిధులు'



సంతబొమ్మాళి: ఉమిలాడ గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఉమిలాడ(సంతబొమ్మాళి), జనవరి 5: శౌచాలయాలు ఉన్న గ్రామాలకే అభివృద్ధి నిధులు ఎక్కువగా ఇస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఆయన మండల పరిధి ఉమిలాడలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ఆడవారి ఆత్మగౌరవం దెబ్బతినకూడదనే ప్రభుత్వం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. శౌచాలయాల నిర్మాణంలో జిల్లా వెనుకబడడంపై సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నారన్నారు. మార్చి నెలాఖరుకు శతశాతం నిర్మాణాలు పూర్తిచేసి ఉమిలాడ మండలానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఉన్నత చదువుకు విదేశాలకు వెళ్లే వారికి రూ.10 లక్షల చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు లమ్మత లక్ష్మి, ఏఎంసీ ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు, డీఈవో సాయిరాం, ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి, సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీడీవో ఎం.ప్రభావతి, తహసీల్దార్ బి.రామారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

లింగాలవలస(టెక్కలి): అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ పరిధిలో పలు సమస్యలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టెక్కలి మండలం లింగాలవలసలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పలువురు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మట్ట సుందరమ్మ మాట్లాడుతూ విద్యా వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. పోలవరంలో సర్పంచ్ గురువెల్లి చిన్నంనాయుడు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కర్ణిక సుప్రియ, ఎంపీడీవో సీపాన హరిహరరావు, తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితోనే సమస్యలు పరిష్కారం

గొల్లూరు(నందిగాం): జన్మభూమి ద్వారానే సమస్యలు పరిష్కరించుకోవచ్చునని మండల ప్రత్యేకాధికారి త్రినాథరావు, వంశధార ప్రాజెక్ట్ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ అన్నారు. పెద్దతామరాపల్లి, గొల్లూరు, పెద్దలవునిపల్లి, కొత్తగ్రహారం పంచాయతీల్లో తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరావు, ఎంపీడీవో పి.రాంబాబు బృందాలుగా సర్పంచ్‌లు తమిరె పుణ్యవతి, ముదిలి సింహాచలం, డిక్కల పార్వతమ్మ, బర్ల చంద్రకళ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి తిరగడమే తప్ప ఫలితం కనిపించడం లేదని పెద్దలవునిపల్లి సభలో పలువురు ఫిర్యాదు చేశారు. గొల్లూరులో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: పట్టుపురంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీదేవి

సమస్యల పరిష్కారానికే వచ్చాం

పట్టుపురం(కోటబొమ్మాళి): ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాలకు వచ్చామని మండల ప్రత్యేకాధికారి కె.శ్రీదేవి, ఎంపీడీవో ఎం.రేణుక చెప్పారు. పట్టుపురం, కస్తూరిపాడు, మాసాహెబ్‌పేట, కిష్టుపురం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. తాగునీరు, పించన్ల సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోతోందని పట్టుపురంలో పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'సమాజ దిశా నిర్దేశకులు మహిళలే'

నందిగాం, జనవరి 5: సమాజ దిశ నిర్దేశకులు మహిళలేనని డి.నట్రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో మాట్లాడారు. స్త్రీలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలన్నారు. విద్యతో పాటు సేవా కార్యక్రమాలు చేపడితే ప్రత్యేక గుర్తింపు పొందుతారని చెప్పారు. అనంతరం బాలికల గురుకులం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.లక్ష్మమ్మ, సీఈవో జి.విజయశాంతి, ఉపాధ్యాయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నట్రాజ్ →



అప్పన్న నిజాయతీ భేష్

కోటబొమ్మాళి, జనవరి 5: దొరికిన బంగారం వస్తువును పోగొట్టుకున్న వారికి అందించిన నేతింటి అప్పన్న నిజాయతీని అంతా ప్రశంసించారు. కోటబొమ్మాళికి చెందిన ఒక హోటల్ యజమాని జామి సాక్షి(తాత) కుమార్తె శుక్రవారం ఉదయం స్థానిక కొత్తమ్మ తల్లి ఆలయానికి వెళ్తుండగా ఆమె మెడలోని ఐదు తులాల లాకెట్ జారిపడింది. ఎంత వెతికినా కనిపించకపోవడంతో ఆమె విలపిస్తూ ఇంటికి వెళ్లిపోయింది. ఆ తర్వాత కొద్దిసేపటికి అటువైపుగా వస్తున్న అప్పన్న దృష్టిలో ఈ లాకెట్ పడింది. దానిని తీసిన ఆయన ఆ పరిసరాల్లో ఆరాతీయగా తాత కుమార్తెదని తెలియడంతో స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి అందజేశాడు. రూ.2 లక్షల విలువైన ఆభరణాన్ని బాధితురాలికి అందజేసిన అప్పన్నను అంతా అభినందించారు.



కోటబొమ్మాళిలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ పాఠశాల విద్యార్థులు

'స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయం'

కోటబొమ్మాళి, జనవరి 5: స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా అందరం కృషి చేద్దామని స్థానిక ఆదర్శ బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబు అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ సిక్కోలు, స్వచ్ఛ కోటబొమ్మాళి పేర్లతో నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సెల్‌ఫోన్ కంటే మరుగుదొడ్డి ముఖ్యం అని, ప్రతి ఇంటా వీటిని నిర్మించుకొని బహిరంగ మలవిసర్జనను నిర్మూలించాలని, ఇందుకోసం ప్రజలంతా చైతన్యం కావాలని నినాదాలు చేశారు.

'పాడి పరిశ్రమకు పెద్దపీట'

డీజీపురం(సంతబొమ్మాళి), జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు చెప్పారు. శుక్రవారం ఆయన డీజీపురంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పాడి పరిశ్రమ లాభసాటిగా నడిచేందుకు సబ్సిడీపై దాణా, పశుగ్రాసం పెంపకానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో 19 గేదెలు, 55 ఆవులకు డీవార్మింగ్, 27 పశువులకు గర్భకోశ చికిత్స చేశారు. మినరల్ మిక్చర్, క్యాల్షియం, లివర్ టానిక్ ఉచితంగా అందించారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు

రౌతుపురం(నందిగాం), జనవరి 5: మండలంలోని రౌతుపురంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, పాటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం కనిపించింది. పాటల పోటీల్లో పి.భవాని, ఎస్.వేదవతి ప్రథమ, ద్వితీయ స్థానాలు, ముగ్గుల పోటీల్లో వేణు, కీర్తన ప్రథమ, వసంత, వేదవతి ద్వితీయ స్థానాలు సాధించారు. కబడ్డీలో బి.అనీల్ జట్టు గెలుపొందింది. న్యాయనిర్ణేతలుగా రేజేటి బోసుబాబు, వజ్జ నర్సింహమూర్తి, ఆర్.శ్రీనివాసరావు వ్యవహరించారు. కార్యక్రమంలో మండల ధర్మప్రచారక్ మల్లారెడ్డి శ్రీనివాస భాగవతార్, కన్వీనర్ ఎ.వేణునాథం, సంఘ ప్రతినిధులు ఎన్.అప్పారావు, పి.యర్రయ్య పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు వేస్తున్న దృశ్యం

'గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకం'

కాకరాపల్లి(సంతబొమ్మాళి), జనవరి 5: గ్రామాల అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని నవయువ నిర్మాణ సంఘ అధ్యక్షుడు ఆర్.లీలా ప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కాకరాపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆదర్శ గ్రామ యోజన, స్కిల్ ఇండియా వంటి పథకాలను వివరించారు. గ్రామస్థాయిలో యువత అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే ప్రభుత్వ పథకాలు విజయవంతం అవుతాయన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లి జ్యోతి, మాజీ సర్పంచ్ పల్లి జోగారావు, పీస శ్రీలత, జి.వనిత, ఉంకిలి శ్రీరాములు, చిన్ని పాపారావు, దండాసి, రమేష్ పాల్గొన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: 2 కంట్రీస్
భవాని	: ఎంసీఏ

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: సారథి



తిమడాంలో స్వచ్ఛభారత్‌పై ర్యాలీ

జలుమూరు, జనవరి 5: తిమడాం గ్రామంలో ఏఎంసీ అధ్యక్షుడు వెలమల చంద్రభూషణరావు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు భారతి, పలువురు ఉపాధ్యాయులు, తిమడాం ఉన్నతపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పేదరిక నిర్మూలనే టీడీపీ ధ్యేయం

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి
- గ్రామాల్లో కొనసాగుతన్న జన్మభూమి సభలు
- సమస్యలపై ప్రజల నిలదీత

రసాభాసగా గ్రామ సభ



ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

సారవకోట, జనవరి 5: కూర్మనాథపురంలో సర్పంచ్ బొడ్డేపల్లి సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభ రసాభాసగా మారింది. గ్రామంలో మంచినీటి పథకం మంజూరు చేయాలని పలు సార్లు కోరినప్పటికీ ఎవరూ స్పందించలేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. వివిధ సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో ఎ.జగదీశ్వరరావు బృందం కూర్మనాథపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో, తహసీల్దారు జామి ఈశ్వరమ్మ బృందం కొమ్మసరియాపల్లి, గోవర్ధనపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గోవర్ధనపురంలో విద్యార్థులు, మహిళలు వేసిన ముగ్గులను జన్మభూమి నియోజకవర్గ పరిశీలకులు సూర బాలకృష్ణ పరిశీలించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఢిల్లీరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మొహిద్దీన్‌పురం భూములు సర్వే చేయిస్తా: జేసీ చక్రధరబాబు

సైరిగాం (జలుమూరు) జనవరి 5: మొహిద్దీన్‌పురం రెవెన్యూలోగల సైరిగాం భూములను పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చేయిస్తానని జేసీ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు హామీ ఇచ్చారు. సైరిగాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొహిద్దీన్‌పురం రెవెన్యూ గ్రూపులోగల భూములకు సరైన రెవెన్యూ రికార్డులు లేవని సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ శ్రీనివాసరావు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జేసీ సర్వే నిర్వహించి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బగ్గు మాట్లాడుతూ పేదరికంలేని సమాజాన్ని తీర్చిదిద్దడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ లక్ష్మి, ఏఎంసీ అధ్యక్షులు వెలమల చంద్రభూషణరావు, ఎంపీడీవో పి.వాసుదేవరావు, తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, ఎంఈవో బి.మాధవరావు, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, వీఆర్వో రామారావు, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





బీమా చెక్కు అందిస్తున్న జేసీ, ఎమ్మెల్యే, సుసరాంలో పారిశుధ్య ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

సమస్యలు లేని గ్రామంగా సుసరాం

సుసరాం (పోలాకి), జనవరి 05: సమస్యలు లేని గ్రామంగా సుసరాం పేరొందుతుందని మండల ప్రత్యేకాధికారి దామోదరరావు వెల్లడించారు. గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమిలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో సుసరాంను ఓడీఎఫ్‌గా మార్చు చేస్తామన్నారు. మండలానికి ఆదర్శ గ్రామంగా గుర్తిస్తున్నామని చెప్పారు. దీనికి ఎంపీపీ తమ్మినాన లక్ష్మీభూషణ్, సర్పంచ్ తమ్మినేని భూషణరావు, ఎంపీటీసీ లక్ష్మి, మండల పరిషత్ సలహాదారు భూషణ్ సహకారమే కారణమని సభలో స్పష్టం చేశారు. తొలుత ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పారిశుధ్య ర్యాలీని ప్రత్యేకాధికారి ప్రారంభించారు. ఎంపీడీవో అలివేలు మంగమ్మ, పంచాయతీ అధికారి రవికుమార్, వైద్యాధికారి మురళి, ఏపీవో సీతారాం, అటవీ శాఖాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'మోతుబారులకే సంక్షేమం'



అధికారులను నిలదీస్తున్న వృద్ధుడు

బాలసీమ/ కరగాం (నరసన్నపేట) జనవరి 5: కరగాం గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఓ వృద్ధుడు.. గ్రామంలో మోతుబారి రైతులు రేషన్ కార్డులతో పాటు పింఛన్లు పొందుతున్నారని, పేదలకు అన్యాయం జరుగుతుందని ఏకరువు పెట్టాడు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వ పోరంబోకు స్థలం కేటాయించాలని పలువురు కోరారు. బాలసీమలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఈకార్యక్రమాల్లో ఎంపీపీ శిమ్మ పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, ఎంపీడీవో విద్యాసాగర్, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఆయా గ్రామ సర్పంచ్‌లు పోగోటి శ్రీరాములు, రావాడ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు యాళ్ల జగన్నాథం, చమళ్ల నర్సింహమూర్తి పాల్గొన్నారు.

పంట నష్టం జాబితాలో అన్యాయం

తిమడాం (జలుమూరు), జనవరి 5: తిమడాంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పలువురు రైతులు పంటనష్టం జాబితాలో అన్యాయం జరిగిందని అధికారులను నిలదీశారు. సర్పంచ్ వెలమల భారతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పంటనష్టం జాబితా చదివి వినిపించాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు అసిరినాయుడు పట్టుబట్టారు. దీంతో వ్యవసాయాధికారులు జాబితాను చదివి వినిపించగా.. అందులో పెద్ద రైతుల పేర్లు మాత్రమే ఉండడంతో మిగతా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షులు వెలమల చంద్రభూషణరావు, గృహనిర్మాణశాఖ ఏఈ గౌరీశంకర్ పాల్గొన్నారు. సురవరంలో సర్పంచ్ ప్రతినిధి వానరాజు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ పరిశీలకులు చిన్నారావు, ఎంఈవో బి.మాధవరావు, ఏఎస్‌వో బి.సుధాకర్, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు, ఏపీవో ప్రేమలత, ఏఈవోలు కె.శారద, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.



అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

సంక్షిప్తం



సర్వే చేపడుతున్న వలంటీర్లు

దీర్ఘాశిలో సోషల్ ఆడిట్ సర్వే

పోలాకి: దీర్ఘాశి కొయ్యాన వీధిలో శుక్రవారం సామాజిక తనిఖీ బృందం సర్వే నిర్వహించింది. ఉపాధి హామీ పనులు, పింఛన్లు, రేషన్‌కార్డులు, గుంతల తవ్వకాలు తదితర విషయాలపై సర్వే నిర్వహించారు. తొలుత వారు జనావానిపేట, కింజరాపువానిపేట గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. సర్వే బృందంలో డీఆర్పీ హిమగిరి, సర్వే వలంటీర్లు ఉన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ శిమ్మ భాస్కరరావు, శ్రీశయన సంఘం నాయకుడు శ్రీరాములు పాల్గొన్నారు.



పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

అభాగ్యులకు అండగా స్వచ్ఛంద సంస్థలు

నరసన్నపేట, జనవరి 5: అభాగ్యులకు అండగా స్వచ్ఛంద సంస్థలు ఉండాలని ఎంపీటీసీ సభ్యులు కింజరాపు చిన్నవాడు అన్నారు. శుక్రవారం స్థానిక హాడ్కోకాలనీలో పేద కుటుంబాల పిల్లలకు ఉన్నత చదువులకు బర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగదు సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు పేదలకు ఆపద సమయంలో ఆదుకోవాలన్నారు. కాలనీలో మూడు కుటుంబాలకు రూ.6వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బలగ భారతి, దండి జయప్రకాష్, బర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సంతోష్‌కుమార్, ఉమామహేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం కైలాసరావు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూలులో ప్రవేశానికి దరఖాస్తులు

కరవంజ (జలుమూరు) జనవరి 5: ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశానికిగాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ బాలమురళీకృష్ణ తెలిపారు. ఈనెల 10 నుంచి 16 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, వివరాలను పాఠశాలకు అందించాలని చెప్పారు. పరీక్ష ఫీజు ఈనెల 16 లోగా చెల్లించాలన్నారు. ఏప్రిల్ నెల 8న పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

తాగునీటి వసతి కల్పించండి

గాతలవలస(పోలాకి), జనవరి 5: గాతలవలసలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ పట్నాన నాగేశ్వరరావు.. పంచాయతీ ప్రజలకు వనితమండలం నీటి పథకం ద్వారా తాగునీటి వసతి కల్పించాలని అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి దామోదరరావు, పంచాయతీ అధికారి రవికుమార్, ఎంపీటీసీ ప్రతినిధి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ రమేష్, ఏవో సీహెచ్ వెంకటరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పశు, ఆరోగ్య వైద్య శిబిరాలను నిర్వహించారు.



మాట్లాడుతున్న సర్పంచ్ నాగేశ్వరరావు

సాధికార మిత్రలతోనే గ్రామాభివృద్ధి

జడూరు(పోలాకి), జనవరి 5: సాధికార మిత్రలతో గామాభివృద్ధి జరుగుతుందని జడ్పీటీసీ సభ్యుడు గొండు రామన్న అభిప్రాయపడ్డారు. జడూరులో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ గొండు జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ జెన్ని రామారావు, ఏపీఎం శ్రీనివాసబాబా, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గొండు కేశవ, హౌసింగ్ ఏఈ రమేష్, ఏవో సీహెచ్ వెంకటరావు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.



మహిళా సాధికార మిత్రలకు పుస్తకాలను పంపిణీ చేసిన చిత్రం

పంచాయతీ ఆదాయం పెంచేందుకు చర్యలు

నరసన్నపేట, జనవరి 5: మేజర్ పంచాయతీ ఆదాయం పెరిగే విధంగా ప్రకటనలకు చెందిన హోర్డింగ్‌లు, సెల్‌టవర్లపై పన్ను వేయాలని పంచాయతీ పాలక సభ్యులు సాసుపల్లి కృష్ణబాబు సూచించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గొద్దు చిట్టిబాబు అధ్యక్షతన శుక్రవారం సాధారణ సమావేశం నిర్వహించారు. పాత జాతీయరహదారికి ఇరువైపుల పేరుకుపోయిన ఇసుకను తొలగించాలని ఎంపీటీసీ సభ్యులు జామి వెంకట్రావు కోరారు. సర్పంచ్ చిట్టిబాబు మాట్లాడుతూ పంచాయతీ ఆదాయం పెరిగే విధంగా ఆక్రమణలపై పన్ను విధిస్తామని చెప్పారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పి.కృష్ణప్రసాద్, ఈవో మధుసూధనరావు, సభ్యులు చీపురు మల్లేశ్వరరావు, యాగళ్ల నర్సునాయుడు, గనగళ్ల శ్రీనివాసరావు, ఆర్.శ్రీధర్, బండి దాలప్పన్న, బోయన మాదవి, సీతామహాలక్ష్మి, రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మేజర్ పంచాయతీ సాధారణ సమావేశంలో మాట్లాతున్న సర్పంచ్ చిట్టిబాబు

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు ఈనెల 3న, ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు ఈనెల 1న బుక్ చేసినవారికి శుక్రవారం పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి ఏసీ/డీటీఎస్ - 10
రాజేశ్వరి ఏసీ/డీటీఎస్ - ఎంసీఏ
శ్రీవెంకటేశ్వర ఏసీ/డీటీఎస్ - మెంటల్
శ్రీలక్ష్మి ఏసీ/డీటీఎస్ - 2కంట్రీస్

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

శ్రీకాకుళం రూరల్ జనవరి 5 : శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ అధికారి కె. కరుణ ఆధ్వర్యంలో వప్పంగిలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా శుక్రవారం గ్రామ ఉన్నతపాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలన ప్రచారంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కల్పించారు.

ఇంటింటా సర్వే చేస్తున్న విద్యార్థులు



గార - శ్రీకాకుళం రూరల్

సంక్షిప్తం



సీఎంతో రిషిత తల్లిదండ్రులు (ఫైల్)

రిషితకు అభినందనల వెల్లువ

శ్రీకాకుళం సిటీ, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అనర్గళంగా ప్రసంగించిన మూడో తరగతి విద్యార్థిని వి.రిషిత కు అభినందనలు వెల్లువెత్తాయి. శ్రీకాకుళం అమర్ కౌముది పాఠశాలలో చదువుతున్న ఈ బాలిక ఇచ్ఛాపురం జన్మభూమి సభలో సీఎంను మెప్పించి రూ. 50వేలు నగదుబహుమతి పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రిషిత చదువుతున్న అమర్ పాఠశాలలో శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల అధినేతలు ఎం.ప్రవీణ్, మధు, డీన్ ఆదిమూర్తి అభినందించారు. ప్రిన్సిపాల్ ఆర్.జగదీష్ మాట్లాడుతూ చదువుతోపాటు సృజనాత్మకత, మంచి వాక్పటిమ, ఆటలు, పాటలు, ఇతర అంశాల్లో ప్రతిభ చాటడం విద్యార్థులకు అవసరమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గోవిందరావు, ప్రైమరీ ఇన్‌చార్జ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూలులో ప్రవేశానికి దరఖాస్తులు

కరవంజ (జలుమూరు) జనవరి 5: ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశానికిగాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ బాలమురళీకృష్ణ తెలిపారు. ఈనెల 10 నుంచి 16 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, వివరాలను పాఠశాలకు అందించాలని చెప్పారు. పరీక్ష ఫీజు ఈనెల 16 లోగా చెల్లించాలన్నారు. ఏప్రిల్ నెల 8న పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

అభాగ్యులకు అండగా స్వచ్ఛంద సంస్థలు

నరసన్నపేట, జనవరి 5: అభాగ్యులకు అండగా స్వచ్ఛంద సంస్థలు ఉండాలని ఎంపీటీసీ సభ్యులు కింజరాపు చిన్నవాడు అన్నారు. శుక్రవారం స్థానిక హాడ్కోకాలనీలో పేద కుటుంబాల పిల్లలకు ఉన్నత చదువులకు బర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగదు సహాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు పేదలకు ఆపద సమయంలో ఆదుకోవాలన్నారు. కాలనీలో మూడు కుటుంబాలకు రూ.6వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బలగ భారతి, దండి జయ ప్రకాష్, బర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సంతోష్‌కుమార్, ఉమామహేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం కైలాసరావు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ధనుర్మాస పూజలు





కోదండ రామాలయంలో తిరుప్పావై ప్రవచనాలు..భజనమండలి ఆధ్వర్యంలో తిరువీధి

పాతశ్రీకాకుళం, జనవరి 5: నగరంలోని ప్రధాన ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కోదండరామాలయంలో అర్చకులు అరవెల్లి లక్ష్మీనారాయణచార్యులు, బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుప్పావై ప్రవచనాలు గావించారు. ఆధ్యాత్మికవేత్తలు టీపీ కూర్మాచార్యులు, రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో సేవాకాల తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు.

● కల్యాణ వేంకటేశ్వరాలయంలో...

నాగావళి నదీ తీరాన ఉన్న కల్యాణ వేంకటేశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామికి విశేషపూజలు నిర్వహించారు. కల్యాణ వెంకటేశ్వర భజనామండలి ఆధ్వర్యంలో తిరువీధి గావించారు.

● కొన్నావీధి భీమేశ్వరాలయంలో...

ధనుర్మాసం సందర్భంగా కొన్నావీధి భీమేశ్వరరాలయంలో పూజలు నిర్వహించారు. పుణ్యపువీధి, నానుబాలవీధి, రైతుబజార్ తదితర ప్రాంతాల్లో మేలుకొలుపు కార్యక్రమం వేడుకగా సాగింది.

గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

గార , జనవరి 5 : గ్రామీణాభివృద్ధికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. శుక్రవారం తూలుగు పంచాయతీలో నాలుగు అంగన్‌వాడీ భవనాలను, చిన్నతూలుగులో సీసీరోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధిలో అందరూ భాగస్థులవ్వాలన్నారు. ప్రాధాన్యతాక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు తెలుసుకునేందుకే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమంలా చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణంలో అందరూ భాగస్థులు కావాలన్నారు. సర్పంచ్ కొయ్యాన జగదీష్ మాట్లాడుతూ తూలుగు పంచాయతీ అభివృద్ధికి చేయూతనందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవికి కృతజ్ఞతలు తెలిపారు. తూలుగు యూపీ స్కూల్ చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పీస వెంకటరమణమూర్తి, ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, జెడ్పీటీసీ ప్రతినిధి జీవీ రమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి పీఎస్‌జే పట్నాయక్, తహసీల్దారు ఏ. సింహాచలం, ఎంపీటీసీ ప్రతినిధి కొయ్యాన నాగభూషణరావు, వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.





తూలుగు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి...అలరించిన విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు

అంబటవానిపేటలో సర్పంచ్ అంబటి అంబిక అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీడీవో పి.కాంతారావు, ఎంపీటీసీ ప్రతినిధి అంబటి చక్రధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్, జనవరి 5: సానివాడ, కుందివానిపేట, ఇప్పిలిలో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహహించారు. సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన సభల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జన్మభూమి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ఎంపీపీ గొండు జగపతి పేర్కొనారు. కార్యక్రమంలో కంచు దశరథ, గొండు అసిరప్పడు, ఎంపీడీవో బి. శైలజ, సర్పంచ్ రుప్ప లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 'విద్యావాహిని'

గార , జనవరి 5 : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యావాహిని కార్యక్రమం నిర్వహించారు. గార జడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సర్పంచ్ బడగల వెంకటప్పారావు ప్రారంభించారు. కళింగపట్నం రెగ్యులర్ పాఠశాలలో హెచ్ఎం పొట్నూరు ఆనందరావు ఆధ్వర్యంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెవీ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

లావేరు,జనవరి 5 : బాల్య వివాహాలతో అన్నీ అనర్థాలేనని ఏపీ మహిళా సమతా సొసైటీ జేఆర్‌పీ ఝాన్సీరాణి అన్నారు. శుక్రవారం లావేరులో కిశోర బాలికలతో వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. మేనరిక వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, లావేరు, లావేటిపాలెం అప్పాపురం వెంకటాపురం, గురుగుబిల్లి తదితర గ్రామాలకు చెందిన కిశోర బాలికలు పాల్గొన్నారు.

విపత్తులను దీటుగా ఎదుర్కొందాం

కలెక్టరేట్, జనవరి 5: సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని..ప్రాథమిక స్థాయి నుంచే సేవాభావాన్ని అలవరచుకోవాలని పీఎస్ఎన్ఎం పాఠశాల హెచ్ఎం శంకరరావు అన్నారు. శుక్రవారం రెడ్‌క్రాస్ అధ్వర్యంలో ఆరోగ్యభద్రత, ప్రాథమిక వైద్య చికిత్సలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జూనియర్ రెడ్‌క్రాస్‌లో 64 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం శంకరరావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలు మహోన్నతమైనవన్నారు. అందులో భాగస్థులైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ కె.సత్యనారాయణ, బి.శ్రీధర్, ఇ.గౌరి, పి. జీవరత్నం, సీహెచ్ రాధాక్రిష్ణ, వి.రమణకుమారి, పి.భాగ్యలక్ష్మి టి.శ్రీపూర్ణిమ, చంద్రభూషన్ శతపతి తదితరులు పాల్గొన్నారు.





ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బంది

పాలకొండ

పాలకొండ- సీతంపేట - వీరఘట్టం - భామిని

విద్యార్థులకు రగ్గులు పంపిణీ

పాలకొండ టౌన్, జనవరి 5: పట్టణంలోని పెదకాపు వీధి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీతంపేట మండలం పెద్దూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నెల్లి సత్యంనాయుడు, డ్రాయింగ్ టీచర్ లలితకుమారి రగ్గులను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం జామి రమేష్, ఉపాధ్యాయులు అచ్యుతరావు, ధర్మారావు, జగన్మోహనరావు, కృపారాణి, జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.



రగ్గులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్తం



పూర్వ విద్యార్థి సహకారంతో సుందరంగా తయారైన పాఠశాల

పాఠశాల అభివృద్ధికి కృషి

లుంబూరు (పాలకొండ రూరల్): జనవరి 5: లుంబూరు ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి గండుపల్లి సురేష్‌కుమార్ పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు వితరణగా అందజేశారు. ఇక్కడే చదువుకుని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా బెంగళూరులో ఉన్న ఆయన పాఠశాలను అభివృద్ధి చేయాలన్న తలంపుతో తండ్రి అప్పారావు పర్యవేక్షణలో ఎనిమిది తరగతి గదులకు మరమ్మతులు చేపట్టడంతో పాటు రంగులు వేయించారు. స్విచ్ బోర్డులను ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి సహకరిస్తుం డడంతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

డయాలసిస్ యూనిట్‌కు ఏడాది

పాలకొండ రూరల్, జనవరి 5: ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేసి ఏడాది అయిన సందర్భంగా శుక్రవారం సూపరింటెండెంట్ జె.భాస్కరావు ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెఫ్రాప్లస్ సంస్థ ద్వారా ఆసుపత్రిలో 41 మందికి డయాలసిస్ సేవలు అందజేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డయాలసిస్ యూనిట్ మేనేజర్ కె.శ్రీరామమూర్తి, వైద్యాధికారులు రఘురాం, బి.శ్రీనివాసరావు, తాజ్‌కుమార్, జ్ఞాన ప్రసూన తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్ తదితరులు

సినిమాలు

పాలకొండ
శ్రీరామ కళామందిర్ - ఒక్క క్షణం
శ్రీవెంకటగౌరి- ఎంసీఏ

వీరఘట్టం
బింఎంఆర్- ఒక్కక్షణం

అర్హులందరికీ పథకాలు అందించడమే ధ్యేయం

▸▸ జడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి

పాలకొండ టౌన్, జనవరి 5: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 13, 18 వార్డుల్లో శుక్రవారం 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ.. జన్మభూమి గ్రామ సభల్లో సమస్యలపై దరఖాస్తులు అంద జేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ పల్లా విజయనిర్మల, వైస్ చైర్‌పర్సన్ ఎస్.చూడామణి, అభివృద్ధి కమిటీ సమన్వయ కర్త పల్లా కొండలరావు, కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ చింత సంగం నాయుడు, కోటదుర్గమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దుప్పాడ పాపినాయుడు, నాయకులు వెన్నపు శ్రీనివాసరావు, వారాడ సుమంత్ నాయుడు, గంటా సంతోష్‌కుమార్, సుంకరి అనిల్‌దత్, టంకాల దుర్గారావు, కౌన్సిలర్లు బాసూరు సర స్వతమ్మ, పామోటి రాము, ఆనాపు జవరాజు, అంపోలు శ్రీనివాసరావు, కోలా మూర్తి తదితరులు పాల్గొన్నారు.



పాలకొండ టౌన్: జన్మభూమిలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి

సద్వినియోగం చేసుకోండి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ఆర్.గున్నయ్య అన్నారు. అన్నవరం, గోపాలపురం, తంపటాపల్లి, తుమరాడ గ్రామాల్లో శుక్రవారం 'జన్మభూమి- మా ఊరు' సభలు నిర్వహించారు. అనంతరం అర్హు లైన వారికి పలు సంక్షేమ పథకాలను పంపిణీ చేశారు. కార్య క్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వారాడ సుమంత్ నాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గవర గురునాథరావు, సర్పంచ్‌లు చందక జగదీష్‌కుమార్, గవర ప్రసాదరావు, వారాడ పార్వతమ్మ, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించని సభలెందుకు?'

భామిని: సమస్యలు పరి ష్కరించని సభలు ఎందుకని, మాకొద్దని మాజీ సర్పంచ్ కె.నాగభూషణ, కె.శేషగిరి, కె.తిరుమల రావు తదితరులు అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం నులకజోడు, ఘనసర గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలను నిర్వహించారు. నులకజోడులో గతంలో పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా వాటిని పరిష్కరించలేదని, దరఖాస్తులను చూపించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలిముద్రలు పడక రేషన్, సంక్రాంతి కానుకలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తహసీల్దార్ బి.సత్యం, ప్రత్యేక ఆహ్వానితుడు ఎం.జగదీశ్వరరావు స్పందించి మాట్లాడుతూ.. ఆందోళనకారులను బుజ్జగించినప్పటికీ వారు శాంతించలేదు. వీఆర్వో వేలి ముద్రతో సరుకులు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఘనసరలో ఎంపీడీవో సీహెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి ఉషారాణి, ప్రత్యేకాధికారి గార రమణమ్మ, సర్పంచ్‌లు కె.ఆఫీసు, ఎం.గాంధీ, హౌసింగ్ ఏఈ రామచంద్రరావు, రాజారావు, బి.భాస్కరరావు, తిరుమలరావు, ఆర్.బాబూరావు, వై.రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతు, మహిళా సంక్షేమమే లక్ష్యం

వీరఘట్టం: రాష్ట్రంలోని రైతులు, మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తోటపల్లి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. శుక్రవారం చిట్టపుడివలసలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమకు ఇంతవరకు ఇంకుడు గుంతలు, వర్మీకంపోస్టు యూనిట్లకు బిల్లులు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జన్మభూమి కమిటీ సభ్యుడు ఖండాపు వెంకటరమణ ఏపీవో హరినారాయణను వివరణ కోరారు. పనులు చేసిన మేరకు తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు. సమావేశంలో సర్పంచ్ రంభ శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎంవీరమణ, ఎంఈవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖాధికారి రమణా రెడ్డి, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు దామోదరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు పాల్గొన్నారు. నడుకూరులో సర్పంచ్ వై.జయశ్రీ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో మండల ప్రత్యేకాధికారి వైవీ శ్యామ్‌కుమార్, ఎంపీడీవో ఎం.చంటిబాబు పాల్గొన్నారు.



పాలకొండ టౌన్: మాట్లాడుతున్న ఆర్డీవో



భామిని: అధికారులను నిలదీస్తున్న ప్రజలు



వీరఘట్టం: మాట్లాడుతున్న వెంకటరమణ

బహిరంగ మలవిసర్జనతో అనారోగ్యం

పాలకొండ రూరల్, జనవరి 5: బహిరంగ మల విసర్జనతో అనారోగ్యం ఏర్పడుతుందని, అందువల్ల దీనిని విడనాడి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని నగరపంచాయతీ చైర్‌పర్సన్ పల్లా విజయనిర్మల అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులతో స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. స్వచ్ఛభారత్‌లో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పప్పల కృష్ణారావు, వైస్ చైర్‌పర్సన్ ఎస్.చూడామణి, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పెదకాపువీధి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

సీజ్ చేసిన వాహనాల వేలం

పాలకొండ టౌన్, జనవరి 5: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా తరలిస్తున్న కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను శుక్రవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.నాగేశ్వరరావు, సీఐ టీవీఆర్‌మూర్తి ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసిన 17 వాహనాల్లో 14 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలకు వేలం వేయగా రూ.78,400 ఆదాయం సమకూరిందని సీఐ చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ జనార్దన, కుమార్ పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

సమస్య పరిష్కరించండి సారూ..!



బడ్డుకొండ వారి వీధిలో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

సమస్య: పట్టణంలోని 12వ వార్డు పరిధి బడ్డుకొండ వారి వీధిలో పారిశుధ్య లోపంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజులుగా కాలువల్లోని పూడికలు తొలగించక పోవడంతో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలి.



-శిల్లా బ్రహ్మాజీ, కౌన్సిలర్

వివరణ: వీధిలో పారిశుధ్యం లోపం నివారణకు తక్షణం కాలువలు శుభ్రం చేయిస్తాం. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటాం. -బాలాజీ ప్రసాద్, కమిషనర్



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9849002949 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఆమదాలవలస

చెంబుకు శవయాత్ర

వావాం(బూర్జ), జనవరి 5: మండలంలోని వావాం గ్రామంలో ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు, జడ్పీటీసీ ఆనెపు రామకృష్ణలు శుక్రవారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఆరుబయట మలవిసర్జన నిర్మూలించాలని కోరారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు అంతా వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు.



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎంపీ రామ్మోహన్‌నాయుడు
- ప్రభుత్వ విప్ రవికుమార్
- గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు




మాట్లాడుతున్న విప్ రవికుమార్, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

కొత్తకోట, సరుబుజ్జిలి, జనవరి 5: అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు టీడీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. కొత్తకోట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభలో విప్, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు హాజరయ్యారు. తొలుత విప్ మాట్లాడుతూ వచ్చే ఏడాది రబీ సీజన్ నుంచి రెండు పంటలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. రూ.90 కోట్ల అంచనా వ్యయంతో వంశధార, నాగావళి నదుల అనుసంధానం చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.శ్రీహరి తహసీల్దార్ జేమ్స్ ప్రభాకర్ ఎంపీడీవో ఎం.పావని, ఈవోపీఆర్డీ ఎం.విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఆమదాలవలస, జనవరి 5: జన్మభూమి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. శుక్రవారం పురపాలక సంఘంలో 13, 14, 16 వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. పురపాలక సంఘాన్ని విప్ రవికుమార్, ఎంపీ రామ్మోహన్ నాయుడు సహకారంతో రూ.30 కోట్లు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేశామని చెప్పారు. 14వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో వార్డు కౌన్సిలర్ చిన్నమ్మడు మాట్లాడుతూ రేషన్ సరుకులు సక్రమంగా అందడం లేదని వేలి ముద్రలు పడక వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. కమిషనర్ బొడ్డేపల్లి రాము మాట్లాడుతూ ఓడీఎఫ్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, బీవీ రమణమూర్తి, పీవీకే రాజు, బబ్బి, ఐసీడీఎస్ పీవో నళినిదేవి, టీపీఎస్ ముత్యాలరావు, మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్.గోవిందరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో తాడాట, కబడ్డీ, స్కిప్పింగ్ ఆటలు ఆడించారు. అలాగే గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.



చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బూర్జ, జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు, జడ్పీటీసీ ఆనెపు రామకృష్ణలు తెలిపారు. శుక్రవారం వావాం, లంకాం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో రవీంద్రబాబు, అన్నిశాఖల అధికారులు, సర్పంచ్ గొల్వే జ్యోతి, గొల్వే సూరపునాయుడు, గొల్వే సూరిబాబు పాల్గొన్నారు.

సిందువాడ, సరుబుజ్జిలి, జనవరి5: రాజ్యాంగబద్దంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వవించిన నాడే పల్లే ప్రగతికి వేదికగా నిలుస్థాయని స.హ చట్టం ప్రసార ఐక్యవేదిక పీఆర్వో ఎం.రామకృష్ణారావు అన్నారు. సింధువాడ గ్రామంలో శుక్రవారం మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు, సింధువాడ సర్పంచ్ గోవిందు వేంకటశివానం దమూర్తి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. కార్య క్రమంలో ఆయన పౌరుల బాధ్యత అన్న అంశంపై ప్రత్యేక అవగాహన నిర్వహించారు.



మాట్లాడుతున్న విప్ రవికుమార్

ఆరోపణలు అర్థ రహితం

- ప్రభుత్వ విప్ రవికుమార్

పొందూరు జనవరి 5: ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సభలకు హాజరు కాకుండా తప్పుడు ఆరోపణలు చేసేవారిని ప్రజలే తగినబుద్ది చెబుతారని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. వీఆర్‌గూడేం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించిన రుణమాఫీలో ప్రయోజనం పొంది ప్రభుత్వంపైనే వైసీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, కోర్టులకు వెళ్లి అభివృద్ధిని అ డ్డుకుంటున్నారని విమర్శించారు.

జన్మభూమితో నిరుపేదలకు సంక్షేమం

ఆమదాలవలస రూరల్, జనవరి 5: నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేదుకు జన్మభూమి కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని కార్మిక కనీస వేతన అమలు సంఘ రాష్ట్ర డైరెక్టర్ కోట గోవిందరావు అన్నారు. శుక్రవారం కలివరం, కొరపాం, బొబ్బిలిపేట, జీకేవలస గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిరుపేదల ఇంటికి చేరేందుకు ఈ కార్యక్రమం సహకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు మెట్ట సుజాత, తమ్మినేని చంద్రశేఖర్, సర్పంచ్‌లు కోట వెంకట రామారావు, గొండు రమణమూర్తి, చేపేన జనార్ధనరావు, కె.వెంకటరమణతో పాటు ప్రత్యేకాధికారి పంచాది రాధ, ఎంపీడీవో ఎంఎ అబీబ్, తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు, ఏవో దుంపల ఉషారాణి, ఏపీఎం జి.నారాయణారావు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షిప్తం



వితరణ అందిస్తున్న దృశ్యం

అగ్ని బాధితులకు పరివర్తన్ సంస్థ వితరణ

పొందూరు, జనవరి 5: బురిడి కంచరాంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధితులకు పరివర్తన్ చారిటబుల్ ట్రస్టు వితరణ అందించింది. బియ్యం, నూతన వస్త్రాలను అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చింతాడ రవికుమార్, చింతాడ రాజశేఖర్, సర్పంచ్ వండాన సత్యం, మురళి, సూరయ్య తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ సేవలు అమూల్యం

పొందూరు, జనవరి 5: మారుమూల గ్రామాల్లో ప్రజలకు సేవ లందించే అవకాశం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు కలుగుతుందని కింతలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుంపల శ్యామ లరావు, కింతలి సర్పంచ్ దవళ గణపతి అన్నారు. కింతలి పంచాయతీ ఖాజీపేటలో ప్రభుత్వ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించనున్న సేవా శిబిరాన్ని ప్రారంభించారు. విద్యార్థి దశనుంచే సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవలు అందించడం విద్యార్థుల అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఎస్వీ రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

5కె రన్‌ను విజయవంతం చేయండి

పొందూరు, జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న 5కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం కోరారు.

సమాజసేవ గుర్తింపు నిస్తుంది

ఉవ్వపేట (బూర్జ), జనవరి 5: సమాజసేవ చేస్తే ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపునిస్తుందని ఎస్‌ఐ జనార్ధనరావు తెలిపారు. శుక్రవారం మండలం ఉవ్వపేట గ్రామంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ తిరుపతిరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో చిరంజీవిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే దేశానికి వెన్నెముక

ఆమదాలవలస రూరల్, జనవరి 5: విద్యార్థులే దేశానికి వెన్నుముక అని కళాశాల ప్రిన్సిపాల్ మెట్ట చక్రధరరావు అన్నారు. టీఎస్సార్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చీమలవలస గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బుడుమూరు సూర్యారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో జి.హరనాధరావు, ఎ.నారాయణావు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

బూర్జ, జనవరి 5: స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో ఏశాఖపైన ఎటువంటి చర్చలకు తావు లేకుండా అన్నిశాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. గతంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న సమయంలో ఇరుపార్టీలకు చెందిన వారు ఉండటంతో ప్రతి చిన్న విషయానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒకరిపై ఒకరు వాదనలకు దిగేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. సమావేశంలో జడ్పీ టీసీ ఆనెపు రామకృష్ణ, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రబాబు, జేఈలు దుర్గాప్రసాద్, అప్పలనాయుడు, ఎంఈవో ఐ.వెంకటరావు, ఏవో పైడి లతశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశం

విద్యార్థుల్లో సేవాభావం

ఆమదాలవలస రూరల్, జనవరి5: దాతృత్వంతో నిర్వహించిన కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సేవాభావం పెరుగుతుందని నీటి సంఘ అధ్యక్షుడు సనపల ఢిల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం విశ్రాంత ఉపాధ్యాయులు అన్నెపు అసిరినాయుడు మాష్టారు కొర్లకోట ప్రాథమిక పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు సంక్రాంతిని పురస్కరించుకుని నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో ఎంఈవో బి.చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ పార్వతీశ్వరరావు, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరాణి, పరివర్తన్ ట్రస్టు వ్యవస్థాపకడు చింతాడ రవికుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న సనపల ఢిల్లేశ్వరరావు

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం

ఆమదాలవలస, జనవరి 5: పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం అని మున్సిపల్ కమిషర్ బి.రాము, చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య సిబ్బందికి స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పుష్‌కాట్స్ పంపిణీ చేశారు. పురపాలక సంఘంలో మరుగుదొడ్ల శతశాతం నిర్మించి బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా పారిశుధ్య సిబ్బందికి గ్లౌజ్‌లు, కొబ్బరినూనె, సబ్బులు అందజేశారు. కార్యక్రమంలో ఏఈలు డీబీ శ్రీనివాసరావు, సృజన, మేనేజర్ కె.శ్రీనివాసరావు, కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య సిబ్బందికి పుష్‌కాట్స్ అందిస్తున్న కమిషనర్, చైర్‌పర్సన్

ఉపాధ్యాయుల ధర్నా విజయవంతం చేయండి

ఆమదాలవలస, జనవరి 5: ఈనెల 12న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్టు ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి చెప్పారు. ఆమదాలవలస లక్ష్మీనగర్ పాఠశాల వద్ద ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘ ఉపాధ్యాయులకు ప్రభుత్వ జీపీఎఫ్ ఖాతాలు తెరవలేదని, బకాయిలను జీతాల ఖాతాలకు జమచేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 9న తాలుకా కేంద్రాల వద్ద పెన్షన్ సాధన కమిటీ చేస్తున్న ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.లక్ష్మణరావు, టి.సూర్యనారాయణ, జిల్లా బాధ్యులు బి.రామకృష్ణ, బూర్జ, సరుబుజ్జిలి, ఎల్ఎన్‌పేట, ఆమదాలవలస మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గం

ఎచ్చెర్ల - రణస్థలం - లావేరు - జి.సిగడాం

పురందేశ్వరికి ఘన స్వాగతం

కుశాలపురం(ఎచ్చెర్ల), జనవరి 5: పలాసలో నిర్వహించే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరికు శ్రీకాకుళం సింహద్వారం వద్ద శుక్రవారం ఘనస్వాగతం లభించింది. బీజేపీ నేతలు పైడి వేణుగోపాలం, కోటగిరి నారాయణరావు, దుప్పల రవీంద్రబాబు, పూడి తిరుపతిరావు, పాతిన గడ్డెయ్య, సంపతిరావు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



స్వాగతం పలుకుతున్న బీజేపీ నేతలు

సంక్షిప్తం

సర్వీసు రోడ్డు లేక అవస్థలు

కుశాలపురం(ఎచ్చెర్ల), జనవరి 5: సర్వీసు రోడ్డు, డివైడర్ లేకపోవడంతో కుశాలపురం గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. వాహనంతో రోడెక్కితే.. పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. శ్రీకాకుళం స్వాగత ద్వారం నుంచి గ్రామం వరకు అండర్ బైపాస్, సింహద్వారం నుంచి గ్రామం వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు శుక్రవారం వారు స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఇక శనివారం గ్రామంలో నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు నిరసన వ్యక్తంచేయనున్నట్టు తెలిసింది. ఎస్‌ఐని కలిసిన వారిలో సర్పంచ్ బి.జనార్దనరావు, ఎచ్చెర్ల పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడి అన్నం నాయుడు, ఉప సర్పంచ్ మురళీధర్, లోక్ సత్తా నాయకుడు అమ్మినాయుడు ఉన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

కోష్ట (రణస్థలం), జనవరి 5 : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో త్రినాథరావు, సర్పంచ్ ప్రతినిధి పిషిని జగన్నాథంనాయుడు అన్నారు. శుక్రవారం కోష్ట శ్రీ నారాయణ స్కూల్‌లో మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమరం, జీవిత చరిత్ర పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వ్యాసరచనలో శ్రీ నారాయణ స్కూల్‌కు చెందిన జి.అశోక్ ప్రథమ బహుమతి, కోష్ట జడ్పీ హైస్కూల్‌కు చెందిన భద్రయ్య ద్వితీయ బహుమతి, ఇంగ్లీష్ మీడియంలో కేజీబీవీకి చెందిన ఎం.స్వాతి ప్రథమ బహుమతి సాధించారు. జయశ్రీ ద్వితీయ బహుమతి సాధించింది. వాసవిరెడ్డి, సాయికుమార్, ఉషారాణి, లక్ష్మి, స్నేహ, పవన్, సురిబాబు టీమ్, చంద్రసాయి వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచారు. . ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ జగన్నాథం, ఎంపీటీసీ అసిరినాయుడు, ° బస్వరాజు, సీఆర్‌పీలు పాపినాయుడు, మంజుభార్గవి, గోవింద, గౌరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వరినాట్ల దశలోనే శుద్ధి చేయండి

పొన్నాడ(ఎచ్చెర్ల), జనవరి 5: వరినాట్ల దశలో శుద్ధి చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందని సెంచూరియన్ యూనివర్సిటీ (పర్లాకిమిడి) బీఎస్‌సీ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం విద్యార్థులు రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. వరి కాండం తొలుచు పురుగు, సుడి దోమ నివారణకు నాట్లు దశలోనే వరిని శుద్ధి చేయాలని రైతులకు వివరించారు. వ్యవసాయ విద్యార్థులు ఎ.రోహిత్‌కుమార్, బి.దీక్షిత్, బి.రాజు, ఎస్.రామచంద్రమూర్తి, జి.హర్షదీప్ పాల్గొన్నారు.

కుప్పిలిలో ర్యాలీ

కుప్పిలి(ఎచ్చెర్ల),జనవరి5: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా కుప్పిలిలో శుక్రవారం ఆదర్శ పాఠశాల/కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. విద్య ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

‘జన్మభూమి’తో సమస్యల పరిష్కారం



చిలకపాలెంలో వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల, జనవరి 5: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతాయని టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి అన్నారు. చిలకపాలెంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. స్థానికంగా ఉన్న పరిశ్రమ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జన్మభూమి కమిటీ సభ్యుడు గాడు రామారావు తదితరులు నోడల్ బృందానికి ఫిర్యాదుచేశారు. చిలకపాలెంలో పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని ఎంపీపీ బీవీ రమణారెడ్డి చెప్పారు. ఎచ్చెర్లలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేయనున్నట్టు చెప్పారు. తహసీల్దార్ రామ్మోహనరావు, సర్పంచ్ మెండ రాజారావు, ఉప సర్పంచ్ మూకళ్ల భాస్కరరావు, మాజీ సర్పంచ్ జరుగుళ్ల శంకరరావు, నేతింటి రాజారావు, ఇనప రాజారావు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌వలస(జి.సిగడాం): డీఆర్‌వలస, మునినివలస, ఎస్పీఆర్‌పురం గ్రామాల్లో తహసీల్దార్ టి.నర్సయ్య, ఈవోపీఆర్డీ భాస్కరమూర్తి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.రవికుమార్, సర్పంచ్‌లు డోల అనురాధ, కె.లక్ష్మి, కె.గౌరమ్మ, ఏఎంసీ ఉపాధ్యక్షుడు భూపతి శ్రీరామ్మూర్తి, కుమరాపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వీఎన్‌పురం (రణస్థలం): వీఎన్‌పురం, ఎర్రవరం, తెప్పలవలస, కొచ్చెర్ల పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకొని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవాలని నోడల్ అధికారి కె.ధర్మారావు, ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కుమార్‌పట్నాయక్, కె.సహదేవుడు, కనకారావు, కన్నయ్యరెడ్డి, కె.సూర్యనారాయణ, జె.రమణ పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

పెదకొత్తపల్లి,(లావేరు) : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ, ఎచ్చెర్ల నియోజకవర్గం జన్మభూమి మాఊరు ప్రత్యేకాధికారి సూర బాలకృష్ణ అన్నారు. పెదకొత్తపల్లిలో నిర్వహించిన జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ ఎచ్చెర్ల నియోజకవర్గానికి 2వేల పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, స్కాలర్‌షిప్‌లు, డ్వాక్రా రుణాల చెక్కులు పంపిణీ చేశారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముప్పిడి సురేష్, పి.మధుబాబు, తహసీల్దార్ సుధాసాగర్, సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆరెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పెదకొత్తపల్లిలో మాట్లాడుతున్న ఏపీ సీడ్స్ ఎండీ బాలకృష్ణ



వీఎన్‌పురంలో సీమంతం చేస్తున్న దృశ్యం

మా సమస్యలు పరిష్కరించండి

తమ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని గుర్రాలపాలెం వాసులు అధికారులను కోరారు. గుర్రాలపాలెం, కొత్తకుంకాం, పాతకుంకాం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మడ్డువలస ప్రాజెక్టు ద్వారా సాగునీరు, గుర్రాపాలెం వాసులకు స్వచ్ఛనీటిని అందించాలని ఆయా ప్రాంతవాసులు విన్నవించారు. పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని రైతులు కోరారు. అనంతరం ఐసీడీఎస్ ద్వారా సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన్న చేపట్టారు. మండల ప్రత్యేకాధికారి రత్నకుమార్, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైస్ ఎంపీపీ సోంబాబు, సర్పంచ్ నేతల దేవి, భానోజీరావు కొత్తకుంకాం సర్పంచ్ జగ్గయ్య, దామోదరరావు, పాతకుంకాం సర్పంచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ తులసీరావు తదితరులు

చదువు ఆవశ్యకతను గుర్తించండి

ఎచ్చెర్ల, జనవరి 5: చదువు ఆవశ్యకతను గుర్తించి, బడిఈడు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీరావు అన్నారు. యూనివర్సిటీ ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్లలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు, సర్పంచ్ మెండ రాజారావు, ఉప సర్పంచ్ మూకళ్ల భాస్కరరావు, వర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొయ్యాం, బడివానిపేట గ్రామాల్లో వర్సిటీ సిబ్బంది ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వర్సిటీ చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

బొంతుపేట,(లావేరు),జనవరి 5 : బొంతుపేటకు చెందిన బొంతు గోవింద గురువారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం చంద్రన్న బీమా కింద రూ. 5వేల నగదును మృతుడి తల్లి తవుడమ్మకు ఎంపీటీసీ దన్నాన శ్రీనివాసరావు అందజేశారు. బీమా మిత్ర ఎస్.రాధ, వెంకటరమణ, సూర్యనారాయణ, జగన్, రామారావు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సీమంతాలు

కొంగరాం(ఎచ్చెర్ల), జనవరి 5: కొంగరాంలో శుక్రవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ రమణారెడ్డి, ప్రత్యేకాధికారి జమదగ్ని, సర్పంచ్ లక్ష్మణరావు, పొన్నాడ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు రాంబాబు, నాగేంద్రకుమార్‌బాబు, రావాడ రామారావు, గుండ రవి, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

లావేరులో స్వచ్ఛ ర్యాలీ

లావేరు, జనవరి 5: లావేరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం స్వచ్ఛర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం రాజారావు, ఉపాధ్యాయులు నళినీ సుధాకర్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చురుగ్గా పారిశుధ్య పనులు

మెట్టవలస(జి.సిగడాం), జనవరి 5: మెట్టవలసలో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. తాగునీటి వనరులు, మురికి కాలువల వద్ద శానిటేషన్, క్లోరినేషన్ చేయించారు. కాలువలలో పేరుకుపోయిన పూడికలను తీయించి ట్రాక్టర్ సహాయంతో గ్రామశివారుకు తరలించారు. సర్పంచ్ కామోజుల సీతారాం, టీడీపీ మండల విప్ బెవర జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

తోటపాలెంలో చెంబు శవయాత్ర

తోటపాలెం(ఎచ్చెర్ల), జనవరి 5: తోటపాలెం గ్రామంలో శుక్రవారం చెంబు శవయాత్ర నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన చేయరాదని, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని గ్రామంలో నినాదాలు చేస్తూ చెంబు శవయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌కుమార్, సర్పంచ్ కడుపు శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు గూరు జగపతిబాబు, రెవెన్యూ పరిశీలకులు కూన వైకుంఠరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణరావు, వీఆర్వో ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.



తోటపాలెంలో చెంబు శవయాత్ర దృశ్యం

ఇంటర్వ్యూలకు విశేష స్పందన

రణస్థలం, జనవరి5 : స్థానిక శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. విశాఖకు చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 200 మంది నిరుద్యోగ యువతి హాజరయ్యారు. వీరిలో 80 మంది ఎంపిక అయ్యారు. వారికి 35 రోజుల పాటు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తారని కళాశాల డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు, ప్రిన్సిపాల్ ఎస్.సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ ప్రతినిధి జి.జగదీష్, సందీప్ పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

బొంతుపేట,(లావేరు),జనవరి 5 : బొంతుపేటలో లబ్ధిదారులకు శుక్రవారం ఎంపీటీసీ సభ్యుడు దన్నాన శ్రీనివాసరావు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. గ్రామ పెద్దలు బొంతు వెంకటరమణ, సూర్యనారాయణ, జగదీష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

తోటపాలెం(ఎచ్చెర్ల): తోటపాలెం పంచాయతీ పెయ్యలవానిపేట గ్రామంలో చంద్రన్న కానుకలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గూరు జగపతిబాబు, చీపురు చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి పశువైద్య శిబిరాలు

ఎచ్చెర్ల, జనవరి 5: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్లలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ జి.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎచ్చెర్లలో 45 పశువులకు టీకాలు వేశారు. 12 గర్భకోశ చికిత్సలు చేసి 200 నత్త నివారణ మందులు అందజేశారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440115929కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో ‘ఆంధ్రజ్యోతి’లో ప్రచురిస్తాం.

పాతపట్నం

సామూహిక సీమంతాలు

ఎస్.ఎస్.మణుగు(పాతపట్నం), జనవరి 5: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్.ఎస్.మణుగలో గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.వేణుగోపాలరావు మాట్లాడుతూ వైద్య శాఖ అందిస్తున్న సేవలను ప్రస్తావించారు. అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు.



సామూహిక సీమంతం

సంక్షిప్తం



మాట్లాడుతున్న రెడ్డి శాంతి

'నిర్వాసితుల సమస్యలపై స్పందన శూన్యం'

పాతపట్నం జనవరి 5: నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంపై వైసీపీ ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె విలేఖర్లతో మాట్లాడారు. నిర్వాసిత గ్రామాలనుంచి బలవంతంగా వెళ్లగొట్టారని, గర్భిణులు, బాలింతలు చలిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు వీరి సమస్యలపై నోరుమెదపకపోవడం దారుణమన్నారు. ఆమె వెంట యెరుకోల వెంకటరమణ, రేగేటి షణ్ముఖరావు, కొండాల అర్జునుడు, జయ, ఆర్.బాలరాజు తదితరులు ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

గిరిజనుల కల నెరవేరింది

అడ్డివాడ(మెళియాపుట్టి), జనవరి 5: గిరిజనుల కల నెరవేరిందని ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన అడ్డివాడ కొండపై ఉన్న గ్రామానికి రూ.89 లక్షలతో రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకేదారికి రూ.49 లక్షలు, రామచంద్రాపురానికి రూ.18 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. రోడ్ల నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బి.దినకరరావు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, గూడ ఎండయ్య తదితరులు పాల్గొన్నారు.

'సమాచారం లేకుండా గ్రామసభకు వస్తే ఎలా?'



పాతపట్నం: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వెంకటాపురం(మెళియాపుట్టి), జనవరి 5: సమాచారం లేకుండా గ్రామసభలకు ఎందుకు వచ్చినట్లుని ఐకేపీ ఏపీఎం రఘుపై పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి మండిపడ్డారు. శుక్రవారం ఆయన వెంకటాపురంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామంలో ఎంతమందికి రుణాలు ఇచ్చారో చెప్పండని ఏపీఎంను కోరగా పూర్తి సమాచారం లేకపోవడంతో ఆగ్రహం చెందారు. సీఎఫ్‌లు, సీసీలు తమ వినడంలేదని ఏపీఎం చెప్పడంతో వారిని ఎందుకు విధుల్లో ఉంచుతున్నారని, వెంటనే తొలగించాలని సూచించారు. ఐకేపీని బలోపేతం చేసి మహిళలను ఆదుకోవడానికి ప్రభుత్వం పాటుపడుతుంటే మీరు ఇలా పనిచేస్తే ఎలాగని నిలదీశారు. విద్యా రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఏకలవ్య పాఠశాలను గిరిజనులు వినియోగించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజనుల అభ్యున్నతికి రపాధాన్యమిస్తున్నందునే గ్రామాలకు రోడ్లు మంజూరవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సీతారామయ్య, ఎంపీడీవో సలాన చిరంజీవులు, వైస్ ఎంపీపీ బైరిసింగి దినకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, గూడ ఎండయ్య, సర్పంచ్ చిన్నింటి గౌరమ్మ పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

హిరమండలం: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎం.టి.రాజు అన్నారు. మండల పరిధి కల్లట, అంబావల్లిల్లో సర్పంచ్‌లు ఇప్పిలి రాజ్యలక్ష్మి, చెట్టు శ్రీను అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. కల్లటలో రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి అవి అందుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి రేషన్ కార్డులు అందజేశారు. అలాగే అంబావల్లిలో గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మణరావు, ఎంపీడీవో రామస్వామి, తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యా ప్రగతి చైతన్యానికి నాంది

ఎస్.ఎస్.మణుగు(పాతపట్నం): విద్యా ప్రగతే చైతన్యానికి నాందని తహసీల్దార్ పి.చలపతిరావు చెప్పారు. పాతపట్నం మండల పరిధి ఎస్.ఎస్.మణుగు, దశరథపురం తహసీల్దార్, సీతారాపంపల్లి, కోదూరుల్లో ఎంపీడీవో బి.చిన్నమ్ముడు నాయకత్వంలో గ్రామసభలు నిర్వహించారు. ఎత్తిపోతల పథకం కావాలని దశరథపురంలోను, రోడ్డు కావాలని సీతారాంపల్లిలో వినతులు అందాయి. మెగా వాటర్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని కోదూరు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీతారాంపల్లిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ భారత్‌పై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కేలం కామేశ్వరరావు, పైల లక్ష్మయ్య, ధర్మాన కుమార్‌రెడ్డి, కోష్ఠ తేజేశ్వరి, శాసనపురి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి: ఏపీఎంను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కలమట

సమస్యల పరిష్కారానికే...

కుంటిభద్ర(కొత్తూరు): సమస్యల పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ ఆరిక రాజేశ్వరి చెప్పారు. కుంటిభద్రలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారమార్గాలను చూపించడానికే ప్రభుత్వం అధికారులను గ్రామాలకు పంపిస్తోందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎ.బైరాగినాయుడు, తహసీల్దార్ సావిత్రి, ఐసీడీఎస్ సీడీపీవో కె.వి.బాలామణి, వ్యవసాయాధికారి వాహిని, ఈవోపీఆర్‌డీ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. నీలకంఠాపురం, నేరడిల్లో ఎంపీడీవో పి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.

'శౌచాలయాలు నిర్మించుకోవాలి'

మెట్టూరు(కొత్తూరు), జనవరి 5: ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని బహిరంగ మలవిసర్జనకు స్వస్థిపలకాలని కోరుతూ కొత్తూరు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. సంపూర్ణ పారిశుధ్యంకు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండాలని నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కళాశాల డైరెక్టర్ కృష్ణారావు, సాయిరామ్, చిరంజీవి తదితరుల పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు →



ఆక్రమణలో ఆర్‌అండ్‌బీ స్థలాలు

కొత్తూరు, జనవరి 5: హిరమండలం నుంచి వైఆర్‌పేటకు కొత్తగా రోడ్డు నిర్మిస్తున్న ఆర్‌అండ్‌బీ స్థలాలను నిర్వాసితులు ఆక్రమించినట్టు అధికారులు గుర్తించారు. వైఆర్‌పేటకి చెందిన కొంతమంది ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ప్రత్యేక బృందం సర్వే చేసి ఆక్రమణలను గుర్తించింది. సంకిలి మీదుగా వెళ్లే రహదారిని త్వరలో మూసివేస్తుండడంతో కొత్తగా 120 మీటర్ల మేర రహదారి నిర్మాణానికి భూమి సేకరించి రైతులకు నష్టపరిహారం చెల్లించారు. ఈ రహదారిని ఆనుకొని మెట్టూరు బిట్-1 పునరావాసకాలనీ ఉండటంతో కొంతమంది నిర్వాసితులు ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో వాటిని తొలగించాలని నిర్వాసితులకు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డీటీ శంకరరావు, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి ఎ.ఎస్.ప్రకాష్, ఆర్‌అండ్‌బీ జేఈ రాజశేఖర్, సర్వేయర్లు శివయ్య, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆక్రమణ స్థలంలో నిర్మాణాలు

'పథకాలు సద్వినియోగం కావాలి'

ధనుకువాడ(ఎల్.ఎన్.పేట), జనవరి 5: పేద ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఒమ్మి కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు వెలమల సుగుణ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు మండలంలోని ధనుకువాడలో గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించి మాట్లాడారు. గర్భిణులతో పాటు పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉండాలనే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారం సక్రమంగా అందించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు

నేడు రావిచెంద్రికి మంత్రి అచ్చెన్నాయుడు రాక

ఎల్.ఎన్.పేట, జనవరి 5: మండలంలోని రావిచెంద్రిలో శనివారం నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వస్తునట్లు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు శివ్వాల కిశోర్‌బాబు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభం అవుతుందని, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

'పునరావాస కాలనీలలో దేవాలయాల నిర్మాణం'

హిరమండలం, జనవరి 5: వంశధార నిర్వాసితుల పునరావాస కాలనీలలో దేవాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.శ్యామలాదేవి చెప్పారు. శుక్రవారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. నిర్వాసిత గ్రామాలు ఖాళీ చేయించడంతో పడగొట్టిన 10 ఆలయాలను ఆయా పునరావాస కాలనీల్లో తిరిగి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గార్లపాడులోని దేవాలయం తాయమాంబ పునరావాస కలనీలో, పాడలి దేవాలయాలను గూనబద్ర, శ్యామలాపురంలోనూ, దుగ్గపురం దేవాలయాన్ని శ్యామలాపురం కాలనీలో, ఇరపాడు ఆలయాన్ని మెట్టూరు బిట్టు నెంబర్-2 పునరావాస కాలనీలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. భీమవరం గ్రామంలోని దేవాలయం ఎక్కడ నిర్మించాలో నిర్ణయించలేదన్నారు. మంచి ముహూర్తాలు చూసి పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక జగన్నాథస్వామి ఆలయ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల నుంచి తక్కువ అద్దె వసూలు విషయాన్ని ప్రస్తావించగా రాజకీయ నాయకుల నుంచి వత్తిళ్లు వస్తున్నాయని, అన్నీ పరిశీలించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440021960కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: ఒక్క క్షణం

హిరమండలంలో..

వరలక్ష్మి : గృహం

కొత్తూరులో..

గౌరీశంకర : హలో

ఉమాశంకర : ఎంసీఏ

డీసీసీబీ మాజీ చైర్మన్‌కు సోదర వియోగం


రామ్మోహనరావు(ఫైల్)

హొంజరాం(సంతకవిటి), జనవరి 5: వైసీపీ సీనియర్ నాయకుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ సిరిపురపు వెంకటరమణరావు సోదరుడు రామ్మోహనరావు (68) గురువారం మృతి చెందాడు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య జడ్పీటీసీ సభ్యురాలిగా వ్యవహరించారు. రామ్మోహన్ రావు మృతిపై టీడీపీ నాయకుడు కొల్ల అప్పల నాయుడు, మాజీ సర్పంచ్‌లు మంగరాజు కామినాయుడు, జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు సంతాపం తెలిపారు.

సంక్షిప్తం


విక్రయానికి సిద్ధంగా ఉంచిన పశుగ్రాసం

కిలో రూపాయికి పశుగ్రాసం విక్రయం

సోపేరు(రాజాంఅర్బన్), జనవరి 5: పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యశాఖాధికారి యు.సుమన్ కోరారు. శుక్రవారం సోపేరు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో సోపేరులో పండించిన పశుగ్రాసాన్ని కిలో రూపాయి చొప్పున విక్రయించారు. పశుగ్రాస కొరతను నియంత్రించేందుకు ప్రభుత్వం పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి పంచాయతీలో కనీసం ఐదెకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేయనున్నామన్నారు.

రూ.10 లక్షలతో ఇంటింటికి తాగునీరు

ఆర్‌ఆమదావలస(రేగిడి), జనవరి 5: ఆర్‌ఆమదాలవలసలో రూ.10 లక్షలతో ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని సర్పంచ్ బెవర వెంకటలక్ష్మీరాంబాబు తెలిపారు. గ్రామంలో 1500 ఇళ్లకు ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసేందుకు ఎంపీపీ కిమిడి వేణిసుందరం, వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కె.వినయ్‌కుమార్ చొరవతో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకటరావుకు కృషితో నిధులు మంజూరయ్యాయన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు నీటి పథకాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించ నున్నారని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే 'జన్మభూమి' లక్ష్యం


రాజాం రూరల్: నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

గురవాం (రాజాంరూరల్), జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారమే 'జన్మభూమి' లక్ష్యమని ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు అన్నారు. గురవాంలో శుక్రవారం 'జన్మభూమి-=మా ఊరు' గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని సమస్యలపై వినతులు ఇస్తే వాటిని ఆయా శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జానపద గీతాలకు నృత్యప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురవాన పార్వతమ్మ, టీడీపీ నాయకుడు గురవాన నారాయణరావు, కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి పి.శారద, ఏవో బి.రవికుమార్, ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి, హౌసింగ్, పీఆర్ ఏఈలు మహేశ్వరరావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చక్కని వేదిక 'జన్మ భూమి' కార్యక్రమమని టీడీపీ సీనియర్ నాయకుడు కొల్ల అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ గండ్రేటి కేసరి అన్నారు. శుక్రవారం కృష్ణంవలస, కేఆర్ పురం, కొండగూడేం, గోళ్లవలస గ్రామాల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే వినతి పత్రాలను అధికారులకు ఇస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. కేఆర్ పురం జన్మభూమిలో రాజాం నియోజకవర్గ జన్మభూమి ఇన్‌చార్జి కె.అశోక్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, తహసీల్దార్ గార సురేష్, జేఈలు రాజమోహన్, ప్రభాకరరావు, జగన్మోహనరావు, వైద్యాధికారి గట్టి భార్గవి, ఏవో రంగారావు, సర్పంచ్‌లు విశ్వనాథం, పండు వెంకటకృష్ణ పాల్గొన్నారు.

రేగిడి: అర్హులైన వారందరికి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సంక్షే మ పథకాలు అందించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్‌రహీం అన్నారు. శుక్రవారం వెంకంపేట, ఆర్ ఆమదాలవలస, వావిలవలస, లింగాలవలసల్లో ఎంపీడీవో బాసూరి శంకరరావు, తహసీల్దార్ నక్క సరళ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఆర్ ఆమదాలవలసంలో విద్యార్థినులు, మహిళలు వేసిన రంగవల్లికలను ప్రత్యేకాధికారి పరిశీలిం చారు. అనంతరం చంద్రన్నబీమా, ఉపకారవేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రేషన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కర్నేన మహేశ్వరరావు, బొత్స సుశీలరమేష్‌నాయుడు, బెవర వెంకటలక్ష్మీరాంబాబు, పాలూరి రామినాయుడు, టంకాల గోవిందరావు, పొట్నూరు మన్మథరావు, ఏపీఎం బాసిన గోవిందరావు, ఏవో మధుసూదనరావు, ఏపీవో జి.అరుణకుమారి, ఈసీ కార్తీక్, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వంగర: గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు 'జన్మభూమి' గ్రామ సభలను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, ఎంపీపీ వై.అమ్మడమ్మ, ప్రత్యేకాధికారి సీహెచ్ వెంకటరావు అన్నారు. శుక్రవారం వంగర, మరువాడ, దేవకివాడ, మగ్గూరుల్లో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్నకానుకలు, ఉపకార వేతనాలు అందజేశారు. విద్యార్థినులు చేసిన పలు నృత్యాలు ఆకట్టుకున్నాయి.

పలు వార్డుల్లో...

లచ్చయ్యపేట (రాజాంఅర్బన్): పట్టణ పరిధిలోని సారధి, లచ్చయ్యపేట కాలనీల్లో శుక్రవారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ జి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ వార్డుల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీపీవో కె.ఝాన్సీ, టీపీఆర్వో పి.కామేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, నాయకులు టంకాల కన్నంనాయుడు, టంకాల వెంకటేశం, ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మగ్గూరులో రసాభాస

మగ్గూరులో జన్మభూమి గ్రామసభ నిర్వహిస్తున్న సమయంలో గ్రామస్థులు ఒక్కసారి లేచి తాము పొందుతున్న పింఛన్లను పార్టీల పేరుతో తొలగించారని, అయితే తాము కోర్టుకు వెళ్లగా పింఛన్లు పునరుద్ధరించాలని ఆదే శించినా ఎంపీడీవో కోర్టు ఆదేశాలను ధిక్కరించారని గ్రామానికి చెందిన పోలిరెడ్డి చంద్రినాయుడు, రామకృష్ణ, గంటా రామ్మోహన్, సత్యవతి తదితరులు విరుచుకు పడ్డారు. సర్పంచ్ గంటా ఖగేంద్ర వారిపై ఆగ్రహించడంతో తోపులాటకు దారి తీసింది.

పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపుచేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మూర్తి, డీటీ గోవిందరావు, ఏవో బాబ్జి, టీడీపీ నాయకులు వై.రమేష్, బి.త్రినాథ, బి.రవి పాల్గొన్నారు.


సంతకవిటి: వినతులు పరిశీలిస్తూ...


రేగిడి: రంగవల్లికలు చూస్తున్న ప్రత్యేకాధికారి


వంగరలో చంద్రన్న కానుకలు పంపిణీ


రాజాంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9441467894 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

▸▸ **కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదేశం**

రాజాంరూరల్, జనవరి 5: పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.ధనంజయ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో పాలకొండ రోడ్డు కూడలి నుంచి బొబ్బిలి రోడ్డు కూడలి వరకు పనులు పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి 167 మంది భవనాలు, దుకాణాలకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం రూ. 3.89 కోట్లు మంజూరుచేసిందని, పరిహారం అం దుకున్న బాధితులు స్వచ్ఛందంగా భవనాలు తొలగించుకునేలా చర్యలు తీసుకో వాలని ఇన్‌చార్జి కమిషనర్ సురేష్‌కు ఆదేశించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు జీఎంఆర్ ఐటీని సందర్శించారు. అక్కడ పలు శాఖల అధికారులతో రాజాం అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కార్యక్రమంలో టీపీవో కె.ఝాన్సీ, టీపీఆర్వో పి.కామేశ్వరరావు, ఆర్‌అండ్ బీ ఏఈ నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 5 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నవారికి శనివారం గ్యాస్ సరఫరా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 08941-251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఏసీ)- ఎంసీఏ
సీతారామ (ఏసీ) - హలో
సీతారామ మిని- 2 కంట్రీస్



పురందేశ్వరిని కలిసిన బీజేపీ నేతలు

టెక్కలి, జనవరి 5: బీజేపీ మహిళా మోర్చా ఇన్‌చార్జ్ దగ్గుపాటి పురందేశ్వరిని టెక్కలి నాయకులు శుక్రవారం జగతిమెట్ట జంక్షన్ వద్ద కలిశారు. పార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. పురందేశ్వరిని కలిసిన వారిలో వంజంగి వేణుగోపాల్, నడుపూరి లక్ష్మీనారాయణ, గాంధీ, మణిబాబు, మీనాకుమార్, కామేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

మళ్లీ నగదుకు కష్టాలు

- ఏటీఎంలు మూసివేత
- ప్రజలకు తప్పని అవస్థలు

టెక్కలి, జనవరి 5: బ్యాంకుల్లో చూస్తే నగదు కొరత. ఏటీఎంల్లో డబ్బులు లేవు. సంక్రాంతి ముందు రోజుల్లో ఈ పరిస్థితి ఏర్పడడంతో ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ, ఇన్నీ కావు. ప్రధాన బ్యాంకులకు సంబంధించిన ఏటీఎంల్లో నగదు నిల్వ జాడ లేకుండా పోయింది. కొన్ని ఏటీఎంల్లో అరకొరాగా నగదు పెడుతున్నా క్షణాల్లో ఖాళీ అయిపోతోంది. అత్యవసరమై నగదు కోసం ఏటీఎం కార్డులు పట్టుకొని పట్టణంలో ఉన్న అన్ని ఏటీఎంలను గాలిస్తున్నా పైసా కూడా దొరకని పరిస్థితి ఏర్పడడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రాబ్యాంక్‌లో మూడు రోజులుగా నగదు నిల్వ అంతంత మాత్రం కావడంతో ఖాతాదారులు ఉసూరుమంటూ తిరిగి వస్తున్నారు. పట్టణంలోని అన్ని ఏటీఎంల పరిస్థితి అత్యంత దారుణంగా తయారయ్యింది. పండగ ముందు రోజుల్లో బ్యాంకులు, ఏటీఎంల్లో ఇటువంటి పరిస్థితి ఏనాడూ చవిచూడలేదని పలువురు ఖాతాదారులు వ్యాఖ్యానిస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్, ఎస్‌బీఐ, విజయబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎంల్లో ప్రజలకు సరిపడే నగదు నిల్వ ఉంచేందుకు బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



నగదు లేక మూతపడిన ఎస్‌బీఐ ఏటీఎం

వీఆర్‌ఏలకు డీఏ పెంపు

టెక్కలి, జనవరి 5: గ్రామ రెవెన్యూ సహాయకులకు డీఏ రూ.100 నుంచి రూ.300 పెంచుతున్నట్లు సీసీఎల్‌ఏ నుంచి ఆదేశాలు అందాయి. నేరుగా నియమితులైన వీఆర్‌ఏలు 2015 నవంబర్ 2 నుంచి 2016 జనవరి 18 వరకు సమ్మెచేసిన 78 రోజులకు జీతభత్యాలు అందించాలని సీసీఎల్‌ఏ ఆదేశాలు జారీచేయడంతో వీఆర్‌ఏల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు

నందిగాం, జనవరి 5: మండలంలోని రాంపురం పంచాయతీ పరిధి జయపురం గిరిజన ఆశ్రమ ఉన్నతపాఠశాలలో శనివారం ఉదయం 10 గంటలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు తెలిపారు. టెక్కలి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీనివాస్ నేతృత్వంలో జరుగుతుందని పేర్కొన్నారు.

సంక్షిప్తం



లోకేశంను సన్మానిస్తున్న దృశ్యం

విశ్రాంత టీచర్ వితరణ

టెక్కలిటౌన్, జనవరి 5: స్థానిక సర్వమంగళ వీధిలో నివాసముంటున్న విశ్రాంత ఉపాధ్యాయుడు దుంపా లోకేశం పలు పాఠశాలలకు వితరణ చేశారు. 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన తాను పనిచేసిన బొప్పాయిపురం, విక్రంపురం, సన్యాసినీలాపురం, అయోధ్యపురం, వీఆర్‌కేపురం పాఠశాలలకు శుక్రవారం గోడగడియారం, దేశ నాయకుల, దేవుని చిత్రపటాలు పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా బొప్పాయిపురం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు లోకేశంను సన్మానించారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో హెచ్‌ఎం సత్యవాణి

కొల్లిపాడు విద్యార్థుల ప్రతిభ

కొల్లిపాడు(సంతబొమ్మాళి), జనవరి 5: కొల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచారు. శుక్రవారం సంతబొమ్మాళి హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. వ్యాసరచనలో తొమ్మిదో తరగతి విద్యార్థి కె.కళ్యాణి ప్రథమ, వక్తృత్వ పోటీల్లో ఎనిమిదో తరగతి విద్యార్థి జి.రాధిక ప్రథమ, చిత్రలేఖనంలో తొమ్మిదో తరగతి విద్యార్థి ఎన్.రామలక్ష్మి ద్వితీయ బహుమతి సాధించారు. వీరిని ప్రధానోపాధ్యాయిని ఎం.సత్యవాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

'జన్మభూమి రుణం తీర్చుకోవడానికి కదలిరండి'

టెక్కలి, జనవరి 5: జన్మభూమి రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యా వికాసంపై మాట్లాడారు. వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది, విద్యా వికాసంతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని జ్ఞానభూమిగా తీర్చిదిద్దేందుకు అంతా సహకరించాలని, ఇప్పటికే ప్రభుత్వం అత్యుత్తమ విద్యను అందించే దిశగా అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. స్వచ్ఛ భారత్‌లో ప్రతి విద్యార్థి భాగస్వాములవ్వాలని కోరారు. ఈ ర్యాలీలో ఉపవిద్యాశాఖాధికారి పి.జోగారావు, సర్పంచ్ కృష్ణవేణి బెహరా, కార్యదర్శి వాణీ బెహరా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.రాజేశ్వరరావు ఆచారి, బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం నేమాని అరుణకుమారి, ఉపాధ్యాయులు చింతాడ పార్వతీశం, సత్తారు రాంబాబు, సాయిశ్రీనివాసశర్మ, శంకరరావు, కొల్లి లక్ష్మీనారాయణ, మోదుగువలస అప్పారావు, మహేంద్రాడ సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

'శౌచాలయం ఉంటేనే మహిళలకు గౌరవం'

టెక్కలిటౌన్, జనవరి 5: ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకొని స్వచ్ఛభారత్‌కు సహకరించాలని ఎస్‌వీఆర్‌కే జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం.మోహనరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన స్థానిక ఇందిరాగాంధీ జంక్షన్ నుంచి పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. పారిశుధ్య లోపాన్ని నివారించి బహిరంగ మలవిసర్జనను అరికట్టాలన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మరుగుదొడ్లు నిర్మింపజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, మధు తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి: ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్‌వీఆర్‌కే కళాశాల విద్యార్థులు

'బహిరంగం' వద్దంటూ విద్యార్థుల ర్యాలీ

డీజీపురం(సంతబొమ్మాళి): బహిరంగల మల విసర్జనకు స్వస్థిపలికి ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలంటూ డీజీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఆరుబయట మలవిసర్జన వలన ఎన్నో వ్యాధులు వస్తున్నాయని, మరుగుదొడ్లు నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రతి మహిళకు పౌష్టికాహారం అందాలి'

ఉమిలాడ(సంతబొమ్మాళి), జనవరి 5: ప్రతి మహిళకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా చేరాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన రూ.15 లక్షలతో ఉమిలాడలో నిర్మించిన రెండు అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. అనంతరం గర్భిణులకు జరిపిన సామూహిక సీమంతంలో పాల్గొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం ప్రభుత్వ ధ్యేయమని, అందుకే గర్భిణులకు అమృతహస్తం పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. బాలింతలు, పిల్లలకు కూడా అంగన్‌వాడీ కేంద్రాల్లో రోజూ ఆకుకూరపప్పుతో భోజనం, కోడిగుడ్డు, పాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు లమ్మత లక్ష్మి, ఎంపీడీవో ఎం.ప్రభావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జలజాక్షి, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతంలో మంత్రి అచ్చెన్నాయుడు →



'ఓబీసీ జాబితాలో సొండిలను చేర్చి ఆదుకోవాలి'

టెక్కలి, జనవరి 5: సొండి కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేసినట్లు వారి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కాశీ విశ్వనాథ్ చౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన టెక్కలిలో నిర్వహించిన సంఘ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. బతుకుతెరువు కోసం సొండి కులస్తులు ఒడిశా నుంచి వచ్చి ఉత్తరాంధ్ర జిల్లాల్లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారని, గతంలో సారా విక్రయించే వారని, ఇప్పుడు ఆ వ్యాపారం పెద్దలు చేతికి వెళ్లిపోవడంతో వీధిన పడ్డారన్నారు. కులవృత్తులు సరిగ్గా సాగని వారికి రాయితీలు అందిస్తున్న ప్రభుత్వం సొండి కులస్తులను కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మద్యం దుకాణాలు కేటాయించాలని కోరారు. దీనివల్ల ఆర్థికంగా కొద్దిగా నిలదొక్కుకోగలుతారని చెప్పారు. సమావేశంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి కె.ఢిల్లేశ్వరరావు, టెక్కలి శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లారావు, నాగభూషణరావుతో పాటు దివాకరరావు, రాంప్రసాద్, కొర్లాం శ్రీను, ఎస్.గణపతిరావు, యు.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కాశీవిశ్వనాథ్ చౌదరి

'గ్రామాలకు దూరంగా సంపద తయారీ కేంద్రాలు'

కస్తూరిపాడు(కోటబొమ్మాళి), జనవరి 5: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు అన్ని పంచాయతీల్లోనూ గ్రామాలకు దూరంగా ఉండాలని ఎంపీడీవో ఎం.రేణుక చెప్పారు. శుక్రవారం ఆమె కస్తూరిపాడు గ్రామ పరిధిలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి స్థల పరిశీలన చేసి మాట్లాడారు. హేమ్లెట్ గ్రామాలకు అందుబాటులో ఉండేవిధంగా ఈ కేంద్రాలను నిర్మించాలని, అన్ని గ్రామాల నుంచి చెత్త సేకరించి వీటిలో వేసి వాటి ద్వారా సంపదను తయారుచేసి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని, ఇందుకు అనుగుణంగా స్థలాలను ఎంపిక చేసి వాటి నిర్మాణాలకు త్వరపడాలని కోరారు. ఆమె వెంట సర్పంచ్ వినోద్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో జి.హరిప్రసాద్ ఉన్నారు.

సెల్‌పోన్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ

బలగ, జనవరి 5 : ఆంధ్రా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు సెల్‌ఫోన్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు డైరెక్టర్ బగాన శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 22 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. అభ్యర్థులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. పదో తరగతి పాసై 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సుగల వారు అర్హులన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 08942-222234, 2222369 నంబర్లుకు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం...సులభతరం...ఇదో మంచి నినాదం...వాస్తవం కూడా...కానీ అదే సమయంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రజలకు అనుకోని ఆపద వస్తే...తీవ్ర అస్వస్థతకు గురైతే పరిస్థితి ఏమిటి...ప్రమాదాలు జరిగి ఏ ఆస్పత్రి అందుబాటులో లేని ప్రాంతంలో క్షతగాత్రులైతే బాధ్యత ఎవరిది...ఈ విషయంలో మాత్రం ఆర్టీసీ సంపూర్ణంగా విఫలమౌతుందనే చెప్పాలి.



తెలుగువెలుగు సర్వీసుల్లో ఖాళీగా పెట్టె

ఆరోగ్య..

భద్రత కరవు..!

- ఆర్టీసీ బస్సుల్లో కానరాని ప్రథమచికిత్స కిట్లు
- పెట్టెల్లో అందుబాటులో ఉండని మందులు
- శ్రీకాకుళం రెండు డిపోల్లోనూ అదే పరిస్థితి
- ప్రయాణంలో ప్రమాదమొస్తే ఆస్పత్రికే..

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం ఆర్టీసీ కాంపెక్స్ నుంచి రెం డు డిపోల ద్వారా నిత్యం వందలాది బ స్సులు...వేలాది ప్రయాణికులు...వేలాది కిలోమీటర్లు ప్రయాణిస్తున్న బస్సుల్లో అనుకోకుండా ప్రమాదం జరిగితే మాత్రం అక్కడ నుంచి ఎక్కడో ఉన్న ఆసుపత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది. నష్టాల నుంచి బయటపడడానికి, ఆదాయ మార్గాలు పెంచుకోవడానికి సంస్థ చూపెడుతున్న శ్రద్ధ ప్రయాణికుల భద్రతపై మాత్రం చూపడం లేదు. నిత్యం ఏదో ఒక చోట చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతునే ఉంటాయి. ప్రయాణికులు చిన్నగానో, పెద్దగానో గాయపడుతునే ఉంటారు. కానీ ఆ సమయంలో కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందదు. ఇంత జరుగుతున్నా బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెలు ఏర్పాటుచేసేందుకు ఆర్టీసీ సంస్థ కనీస చర్యలు చేపట్టడం లేదు.

మందుల్లేని ఖాళీ పెట్టెలు....

ప్రతి బస్సులోనూ దాదాపు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కనిపిస్తుంది. కానీ, అందులో మందులు ఉంటాయనుకుంటే పొరపాటే. చిన్న ప్రమాదం జరిగినా బస్సులో ప్రయాణించే వారికి అందించేందుకు ఎటువంటి సౌకర్యమూ లేదు. కానీ అన్ని బస్సుల్లో ఇవి మాత్రం అలంకార ప్రాయంగా కనిపిస్తాయి. వాస్తవానికి ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన కనీస మందులు బస్సుల్లో ఉండాలి. అయోడిన్, ప్లాస్టర్లు,కాటన్, ఆయింట్‌మెంట్, టీటీ ఇంజక్షన్లు, డి స్పోజబుల్ సిరంజీలు, నొప్పి నివారణ మందులు, బ్యాండేజీ వంటివి ప్రథమ చికిత్స పెట్టెల్లో ఉండాలి. కాని ఉండవు శ్రీకాకుళంలోని రెండు డిపోల నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ వంటి దూర ప్రాంతాలకు లగ్జరీ బస్సులతో పాటు శ్రీకాకుళం పరిసర మండ లాలైన లావేరు, ఎచ్చెర్ల, రణస్థలం, పొందూరు, గార, నరసన్నపేట తదితర ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులు వెళ్తుంటాయి. ఎక్స్‌ప్రెస్‌లు, డీలక్స్‌లు, సూపర్‌లగ్జరీ, లగ్జరీ బస్సులు ఉంటాయి. కానీ ఆర్టీసీ గరుడ బస్సులు మినహా మిగతా బస్సుల్లో ఇవి మచ్చుకైనా కానరావు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరముంది.

●గ్రామీణ ప్రాంతాలకే అత్యవసరం....

శ్రీకాకుళంలోని రెండు డిపోల నుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసులు అత్యధికం. ఆర్టీసీకి ఈ సర్వీసుల వల్ల నష్టం వాటిల్లుతున్నా బస్సులు నడుస్తున్నాయి. అది మంచి పరిణామమే. అయితే వైద్య వనరులు పరిమితంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా ఆపద జరిగితే ఆసుపత్రికి వెళ్లేందుకు బాధితులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక ఇటువంటి సందర్భాల్లో డ్రైవర్లకు, కండక్టర్లకు ఎటువంటి శిక్షణ ఇవ్వలేదు. ప్రమాదం జరిగితే ఏం చేయాలో సిబ్బందికి కూడా తెలియదు. అంతేకాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగకపోవచ్చు. కానీ ప్రమాదం జరిగిన అవతల ద్విచక్ర వాహన చోదకులకు గాని, ఇతర వాహ న దారులకు గాని గాయపడవచ్చు. వారికి వైద్యం అందించడానికైనా కనీస మందులు ఆర్టీసీ బస్సుల్లో ఉండడం లేదు. వాస్తవానికి ప్రతి బస్సుకు ప్రాథమిక చికిత్స కిట్లకు,మందులకు ఏడాదికి ఒక బస్సుకు రూ.లక్ష వరకూ బడ్జెట్ ఉంటుంది. కానీ వెచ్చించడం లేదు. ఒక్క రూపాయి కూడా ఇందుకు వెచ్చించలేదు.



ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో కానరాని కిట్లు

● కిట్లు ఏర్పాటుచేస్తాం

బస్సుల్లో ప్రథమ చికిత్స పెట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. డిపో మేనేజర్లతో చర్చించి అవసరమైన మందులు కొనుగోలు చేస్తాం. ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

కె.శ్రీనివాసరావు, డిప్యూటీ సీటీఎం



ఓడీఎఫ్ నగరంగా ఆవిష్కరణకు కృషిచేద్దాం

- జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు

శ్రీకాకుళం సిటీ, జనవరి 5: శ్రీకాకుళం నగరంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధర బాబు సూచించారు. నగర పాలక సంస్థలో 8,17,21,24 డివిజన్లలో జన్మభూమి- మావూరు గ్రామసభలు నిర్వహించారు. వివిధ సభలకు హాజరైన జేసీ మాట్లాడుతూ ఈ నెల 31 నాటికి శ్రీకాకుళం నగరం బహిరంగ మలమూత్ర విసర్జన నగరం(ఓడీఎఫ్)గా ఆవిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందిస్తున్నారని, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు అధికారులే ప్రజల వద్దకు తీసుకెళ్లే కార్యక్రమం జన్మభూమి అన్నారు. జేసీ చక్రధరబాబు గతంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ఉత్తమ ఐఏఎస్‌గా రాష్ట్రపతి అవార్డు పొందిన వ్యక్తి అని, అటువంటి అధికారి శ్రీకాకుళం జేసీగా సేవలందించడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. నగరజన్మభూమి కమిటీ ప్రతినిధి మాదారపు వెంకటేష్, ఇప్పిలి తిరుమలరావు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

21వ డివిజన్‌లో...

బలగ , జనవరి 5 : నగరంలోని 21వ డివిజన్‌లో ఇన్‌చార్జ్, పట్టణ స్వర్ణకార అధ్యక్షుడు పట్నాల పార్వతీశం ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ ప్రతినిధి మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలవారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తోందన్నారు. చంద్రన్నభీమా పథకం పేదల వరమన్నారు. పేదలకు ఇళ్లు, అర్హులకు రేషన్‌కార్డులు జన్మభూమి కార్యక్రమం ద్వారా పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఎటువంటి సమస్యలున్నా అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇప్పిలి తిరుమలరావు, కరగాన రాము, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామసభకు హాజరైన జేసీ చక్రధరబాబు, ఎమ్మెల్యే లక్ష్మీదేవి

పాల్గొన్న మహిళాకళాశాల సిబ్బంది

నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్, అధ్యాపకులు జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. మహాలక్ష్మీనగర్ కాలనీలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం విద్యావికాస్ కార్యక్రమంలో భాగంగా కళాశాల సెమినార్ హాల్‌లో వక్తృత్వ, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీరాములు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతిఫెడరిక్, బీ.సీతాలక్ష్మి, వి.శశికళ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు పోటీ పరీక్షలు

శ్రీకాకుళం రూరల్, జనవరి 5 : ఖాజీపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాలురుకు చిత్రలేఖనం, బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.జ్ఞానేశ్వరరావు, కావ్య, లతితకళలు విజేతలుగా నిలిచారు. జూనియర్స్ విభాగంలో యూ.శ్రావణి, సాధు జ్యోతిప్రకాషిణి, రామకృష్ణలు వరుసస్థానాల్లో నిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ సుమతి, ఎంపీటీసీ సభ్యులు జి. బాబూరావు, గ్రామపెద్ద ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె మహేశ్వరరావు, ఉపాధ్యాయుడు పి.కనకరాజు, కార్యదర్శి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

జూనియర్ రెడ్‌క్రాస్‌లో విద్యార్థుల నమోదు

శ్రీకాకుళం రూరల్ , జనవరి 5 : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖా ఆధ్వర్యంలో అంపోలు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 44 మంది, శ్రీకూర్మం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 76 మంది, ప్రాథమిక పాఠశాల నుంచి 83 మంది.... మొత్తం 203 మంది విద్యార్థులు జూనియర్ రెడ్‌క్రాస్‌లో నమోదయ్యారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి. జగన్మోహన్‌రావు , సెక్రటరీ డీకె దాసుబాబు వారిని అభినందించారు.కార్యక్రమంలో హెచ్‌ఎం జి. నందకుమార్, వైవీ రమణమ్మ , పి. ఉమాకుమారి, కె. శాంతారావు , జగన్నాథరావు, జి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పర్యటన

శ్రీకాకుళం, జనవరి 5: అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ మల్లిఖార్జునరావు శనివారం నగ రానికి రానున్నారు. డేఅండ్‌నైట్ జంక్షన్‌లోని అటవీ శాఖ కార్యాలయంలో ఉత్తరాంధ్ర అటవీశాఖ అధికారులతో ఆయన సమీక్షిం చనున్నారు. ఇటీవల సామాజిక అటవీ విభాగంలో నిధుల దుర్వినియోగంపై పెద్దఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. దీనిపై కూడా ఆయన దర్యాప్తు చేయనున్నట్టు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.